



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 189 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 15 మార్చి 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 189 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 15 MARCH 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తాం



- ఆల్ఫా హెూటల్ వద్ద పారిశుద్ధ్య కార్మికులతో కలిసి టీ తాగిన నారా లోకేశ్
- మంగళగిరిలో పారిశుద్ధ్య కార్మికులను కలిసిన లోకేశ్
- కార్మికులతో ఆప్యాయంగా ముచ్చటించిన వైనం
- వారిని సత్కరించి, కానుకల బహూకరణ

వివరాలు 2లో..



# ఎక్కడా చెత్త కనిపించొద్దు - ఎప్పుడైనా వచ్చి తనిఖీ చేస్తా

- 45 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను జగన్ వారసత్వంగా ఇచ్చి వెళ్లారు: సీఎం చంద్రబాబు
- పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం
- స్థానికులతో ముఖాముఖి నిర్వహించిన సీఎం చంద్రబాబు
- జగన్ కనీసం మురికి కాలువల్లో పూడిక కూడా తీయించలేదని విమర్శలు





**పెన్ పవర్ డెస్క్:**పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో ఇవాళ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు స్థానికులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగన్ ఐదేళ్ల పాలనలో కనీసం మురికి కాలువల్లో పూడిక కూడా తీయించలేదని విమర్శించారు. 45 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను జగన్ వారసత్వంగా ఇచ్చి వెళ్లారని ఎద్దేవా చేశారు. స్వచ్ఛ ఆంధ్ర కోసం ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర తన జీవితాశయం అని స్పష్టం చేశారు. ప్రజల ఆహార అలవాట్లు మారడంతో వ్యాధులు పెరిగాయని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కొన్ని రకాల జబ్బులకు ఖరీదైన చికిత్స అవసరమవుతోందని తెలిపారు. ఇలాంటివన్నీ దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రజలకు ఉచితంగా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. స్వర్ణాంధ్ర-2047 పేరుతో స్పష్టమైన విధానం తీసుకువచ్చామని... అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం పెంచేందుకు కృషి చేస్తున్నామని చంద్రబాబు వివరించారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ఏపీ అన్ని విధాలా విధ్వంసానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం విపరీతంగా అప్పులు చేసి వెళ్లిందని, ఇప్పుడా అప్పులు తీర్చడంతో పాటు వడ్డీ కూడా కట్టాల్సి వస్తోందని తెలిపారు.

## కేంద్రంపై ఉమ్మేస్తే... ఆకాశంపై ఉమ్మేసినట్టే

- రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయన్న బండి సంజయ్
- దమ్ముంటే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సవాల్
- కాంగ్రెస్, బీజేపీలు నాటకాలు ఆడుతున్నాయని మండిపాటు



**పెన్ పవర్ డెస్క్:**తెలంగాణలో 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపో యినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి బాధ లేదని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. రైతు భరోసా ఇవ్వరని, రుణమాఫీ చేయరని, పంటనష్టం ఇవ్వరని విమర్శించారు. దమ్ముంటే ఆరు గ్యారెంటీలను

వివరాలు 2లో..

## గుంటూరు మేయర్ మనోహర్ నాయుడు రాజీనామా

- ఏడాది పదవీకాలం ఉండగానే రాజీనామా
- 2021లో వైసీపీ నుంచి మేయర్‌గా ఎన్నికైన మనోహర్ నాయుడు
- గత కొంతకాలంగా నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, మేయర్ మధ్య వివాదం



వివరాలు 2లో..

## పాకిస్థాన్ లో ఆర్మీ కాన్వాయ్ పై మరో దాడి

- చైనా-పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ మార్గంలో ఆర్మీ కాన్వాయ్ లక్ష్యంగా దాడి
- పెద్ద సంఖ్యలో మరణాలు సంభవించినట్లు సమాచారం
- గత 24 గంటల్లో ఇది రెండో దాడి



**పెన్ పవర్ డెస్క్:**పాకిస్థాన్ లోని బలూచిస్థాన్ ప్రావిన్స్ లో పాక్ ఆర్మీపై మరోసారి దాడి జరిగింది. చైనా-పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ మార్గంలో పాక్ బలగాలకు చెందిన కాన్వాయ్ లక్ష్యంగా శక్తివంతమైన బాంబు పేలుడు సంభవించింది. ఈ దాడిలో పెద్ద ఎత్తున మరణాలు సంభవించినట్టు సమాచారం. పాకిస్థాన్ బలగాలపై

వివరాలు 2లో..

## ఏపీ సర్కార్ ఆసక్తికర నిర్ణయం... ఎంపీలు, ఎమ్మెల్యేలకు అవార్డులు!

- ఎంపీలు, ఎమ్మెల్యేలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు వినూత్న కార్యక్రమం
- ప్రజా సమస్యలపై అసెంబ్లీలో, పార్లమెంట్‌లో పోరాటం చేసే వారికి అవార్డులు
- పార్టీలకు అతీతంగా అవార్డుల ప్రదానం ఉంటుందన్న కూటమి ప్రభుత్వం

వివరాలు 2లో..

## దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలి



- కులగణనపై బీఎస్పీ అధినేత్రి మాయావతి కీలక సూచన
- దేశంలో కులగణన చేయాలని ఎన్డీయే ప్రభుత్వానికి డిమాండ్
- కేంద్ర ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలన్న మాయావతి
- సమగ్ర అభివృద్ధి కోసం జనగణన అవసరమని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:** దేశంలో కులగణన చేపట్టాలని ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బీఎస్పీ అధినేత్రి మాయా వతి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం

వివరాలు 2లో..

## నాయకులు ప్రజల్లోంచి పుట్టాలన్నాడు.... ఎమ్మెల్సీని మాత్రం అన్నకు ఇచ్చుకున్నాడు

- జయకేతనం సభలో పవన్ చేసిన వ్యాఖ్యలపై అంబటి ప్రెస్ మీట్
- పవన్ ను ఊసరవెల్లితో పోల్చిన అంబటి
- పవన్ అవకాశవాద రాజకీయాలు చేస్తున్నాడని విమర్శలు

**పెన్ పవర్ డెస్క్:**పిఠాపురం మండలం చిత్రాడలో నిన్న జరిగిన జనసేన ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యల పట్ల వైసీపీ నేత అంబటి రాంబాబు ప్రెస్ మీట్ నిర్వహిం చారు. ఈ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పవన్ కల్యాణ్ ఊసరవెల్లి లాంటి వాడని, అవకాశవాద రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు.

వివరాలు 2లో..



## శ్రీశైలం భక్తులను ముంచేస్తున్న నకిలీ వెబ్ సైట్



- శ్రీశైలం దేవస్థానం పేరుతో నకిలీ వెబ్ సైట్ క్రియేట్ చేసిన కేటుగాళ్లు
- నకిలీ వెబ్ సైట్ కు డబ్బులు కూడా చెల్లించిన కొందరు భక్తులు
- శ్రీశైలం వచ్చిన తర్వాత తాము మోసపోయామని గుర్తించిన బాధిత భక్తులు

**పెన్ పవర్ డెస్క్:**శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జునస్వామి వారిని దర్శించుకోవడానికి ప్రతి రోజు వేలాది మంది భక్తులు వస్తుంటారు. శ్రీశైలంకు వచ్చే భక్తులు వసతి కోసం శ్రీశైలం దేవస్థానం అధికారిక

వివరాలు 2లో..

## జైల్లో నా పట్ల కఠినంగా వ్యవహరించారు

- ఇందిరాగాంధీ హయాంలో తనను జైల్లో పెట్టారన్న అమిత్ షా
- వారం రోజులు జైల్లో ఉంటే భౌతికంగా దాడి చేశారన్న అమిత్ షా
- కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు నిర్బంధాలను ఎదుర్కొన్నామన్న కేంద్ర మంత్రి
- బీజేపీ అధికారంలోకి వచ్చాక అసోంలో శాంతిభద్రతలు మెరుగయ్యాయన్న అమిత్ షా



**పెన్ పవర్ డెస్క్:**ఇందిరాగాంధీ హయాంలో ఆమెకు వ్యతిరేకంగా విద్యార్థుల మంతా కలిసి ఆందోళన నిర్వహించామని, ఆ సమయంలో తాను వారం రోజులు జైల్లో ఉన్నానని కేంద్ర మంత్రి అమిత్ షా అన్నారు.

వివరాలు 2లో..

## చంద్రబాబు, పవన్ కల్యాణ్ కు హరిరామజోగయ్య బహిరంగ లేఖ



- రాజధాని పేరిట ఇప్పటికే రూ. 50 వేల కోట్లు ఖర్చు చేశారన్న జోగయ్య
- మరో రూ. 50 వేల కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడి
- మిగిలిన జిల్లాల పరిస్థితి ఏమిటని ప్రశ్న

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లకు మాజీ మంత్రి, కాపు సంక్షేమ సేన అధ్యక్షుడు హరిరామజోగయ్య బహిరంగ లేఖ రాశారు. గుంటూరు, కృష్ణ జిల్లాల్లో రాజధాని పేరిట ఇప్పటికే సుమారు రూ. 50 వేల కోట్లు ఖర్చు చేశారని... మరో రూ. 50 వేల కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నారని లేఖలో ఆయన తెలిపారు. పరిపాలన సౌలభ్యం కోసం శాసనసభ, శాసనమండలి, హైకోర్టు, ప్రభుత్వ కార్యాలయాల కోసం ఖర్చు చేయడం మంచిదేనని...

వివరాలు 2లో..

## హిందీ తప్పనిసరి అని అందులో ఎక్కడా చెప్పలేదు



- జయకేతనం సభలో పవన్ చేసిన వ్యాఖ్యలపై దుమారం
- సోషల్ మీడియాలో స్పందించిన జనసేనాని
- ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శలు

**పెన్ పవర్ డెస్క్:**జాతీయ, సాంస్కృతిక సమైక్యతను సాధించడంలో భాషను బలవంతంగా రుద్దడం లేదా గుడ్డిగా వ్యతిరేకించడం రెండూ సహాయపడవని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తాను హిందీ భాషకు వ్యతిరేకం కాదని, దానిని తప్పనిసరి చేయడాన్నే వ్యతిరేకించానన్నారు. జాతీయ విద్యా విధానం-2020లో హిందీని తప్పనిసరి చేయనప్పుడు, బలవంతంగా రుద్దుతున్నారంటూ అసత్య కథనాలు వ్యాప్తి చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని ఆయన విమర్శించారు. "జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం,

వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డి 'మార్చురీ' అన్న పదం ఒక వ్యక్తిని ఉద్దేశించి అన్నది కాదు

- ఏదైనా ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలన్న సీతక్క
- సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేయవద్దని హితవు
- సోషల్ మీడియాకు హద్దు ఉండాలన్న సీతక్క



**పెన్ పవర్ డెస్క్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'మార్చురీ' అన్న పదం ఒక వ్యక్తిని ఉద్దేశించి అన్నది కాదని మంత్రి సీతక్క అన్నారు. ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడుతూ, ఏదైనా ఉంటే

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఆర్థిక మాంద్యం దిశగా ప్రపంచం...

### 2022 తర్వాత అతిపెద్ద ఇంట్రాడే నష్టాలు రికార్డు

అమెరికాలో అసలేం జరుగుతోంది..? డొనాల్డ్ ట్రంప్ ప్రెసిడెంట్‌గా రెండోసారి పదవి చేపట్టిన తర్వాత ప్రపంచంలో పరిస్థితులన్నీ అల్లకల్లోలంగా మారాయి. ఇప్పుడు ఏకంగా అమెరికా ఆర్థిక వ్యవస్థే అతలాకుతలం అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ట్రంప్ దెబ్బకు ఇది వరకు ఎన్నడూ లేని విధంగా తాజాగా అమెరికన్ స్టాక్ మార్కెట్ భారీ పతనాన్ని చవిచూసింది. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే, అమెరికాలో మళ్లీ మాంద్యం రాబోతోందా అనే డౌట్లు వస్తున్నాయి. అమెరికా స్టాక్ మార్కెట్ క్రాష్ అయ్యింది. ఇటీవల ఎప్పుడూ లేనంతగా భారీ పతనాన్ని చవి చూసింది. అధిక అమ్మకాల ఒత్తిడితో అమెరికన్ మార్కెట్ టెన్షన్ పెంచింది. నాస్‌డాక్, ఎస్ అండ్ పీ దారుణంగా పడిపోగా? ఏకంగా నాలుగు ట్రిలియన్ డాలర్లు? అంటే, రూ.349 లక్షల కోట్ల మేరకు తుడిచిపెట్టుకుపోయింది. ఫ్రాన్స్, యూకే వంటి కొన్ని దేశాల జీడిపి కంటే ఇది ఎక్కువ మొత్తం. ఈ పరిణామంతో అగ్రరాజ్యంలో ఆర్థికమాంద్యం నెలకొందనే వాదనలు మళ్లీ ఊపందుకున్నాయి. అయితే, దీనింతటికీ కారణం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తోన్న వాణిజ్య విధానాలే అని అభిప్రాయం ఉంది. మెక్సికో, కెనడా, చైనాలపై భారీగా సుంకాలు విధించడం వంటి చర్యలు స్టాక్ మార్కెట్ కుప్పకూలిపోవడానికి దారి తీశాయని అంటున్నారు. భారత్ సహా వివిధ దేశాలపై ట్రంప్ టారిఫ్ యుద్ధం తర్వాత ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో ట్రేడ్ వార్ మొదలవ్వగా? ఆర్థిక మాంద్యం ఏర్పడిందనే ఆందోళనలు ఇన్వెస్టర్లను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ఫలితంగా భారీగా అమ్మకాలు కొనసాగాయి. ప్రధానంగా టెక్నాలజీ సెగ్మెంట్‌కు చెందిన షేర్లను ఇన్వెస్టర్లు అమ్ముకున్నారు. 2022 తర్వాత ఈ సెగ్మెంట్‌లో అతిపెద్ద ఇంట్రాడే నష్టాలు రికార్డు ఇదే. ఈక్విటీలు మాత్రమే కాకుండా? కార్పొరేట్ బాండ్స్, క్రిప్టోకరెన్సీ సహా ఇతర రంగాల్లో కూడా భారీ అమ్మకాల రోజంతా కొనసాగాయి.ఇక, భారత్ సహా కెనడా, మెక్సికో, చైనా వంటి అనేక దేశాలపై డొనాల్డ్ ట్రంప్ కొత్తగా టారిఫ్‌ను ప్రకటించడం మార్కెట్‌లో అనిశ్చితికి దారి తీసినట్టయింది. ఎస్ అండ్ పీ 2.7, నాస్‌డాక్ నాలుగు శాతం మేర క్షీణించింది. గత ఏడాది డిసెంబర్‌లో గరిష్ట స్థాయిలో అమెరికా షేర్ మార్కెట్ పతనం కాగా.. ఈ నాలుగు నెలల్లో దాన్ని మించిన స్థాయిలో పడిపోవడం చర్చనీయాంశమైంది. డౌ జోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ 890 పాయింట్లు పతనమైంది 41,911.71 వద్ద దాని ట్రేడింగ్ ముగిసింది. ఎస్ అండ్ పీ 155.64 పాయింట్లను నష్టపోయి.. 5,614.56 వద్ద ముగిసింది. ఈ ఏడాదిలో ఇదే అతిపెద్ద పతనం. ఈ క్రమంలో? నాస్‌డాక్ 727.90 పాయింట్ల మేర నష్టపోయింది. 17,468.32 వద్ద ట్రేడింగ్ ముగిసింది. ఇక, ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా షేర్లు కూడా 15 శాతానికి పైగా పడిపోయాయి. డిసెంబర్ 17 నుండి ఈ సంస్థ షేర్ వాల్యూ 50 శాతం ఆవిరయ్యింది. 2020 సెప్టెంబర్ తర్వాత అతిపెద్ద ఇంట్రాడే పతనం ఇదే. దీనితో, ఆర్థిక మాంద్యం భయంతో అమెరికా ట్రెజరీ దిగుమతులు భారీగా పడిపోయాయి. టాప్ టెక్ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, ఎన్విడియా, టెస్లా, మెటా, ఆల్ఫాబెట్ తీవ్రమైన అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కోగా వాటి షేర్ల ధరలు 4% నుండి 11% మధ్య పడిపోయాయి. మైక్రోసాఫ్ట్, అమెజాన్ షేర్లు కూడా కుదేలయ్యాయి.అమెరికా మార్కెట్ల పతనం ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపించింది. ట్రంప్ ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యల తర్వాత పెట్టుబడిదారుల విశ్వాసం తగ్గింది. దీనితో అమెరికా ప్రభుత్వ బాండ్లకు డిమాండ్ తగ్గింది. సాధారణంగా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు అంచనాలతో పాటు కదిలే 2 సంవత్సరాల నోట్ దిగుబడి 10.4 బేసిస్ పాయింట్లు తగ్గి 3.898 శాతానికి చేరుకుంది. ఇది మార్చి 7న ఆలస్యంగా 4.002 శాతం నుండి, సెప్టెంబర్ తర్వాత అతిపెద్ద రోజువారీ తగ్గుదలకు దారి తీసింది. బెంచ్‌మార్క్ యూఎస్ 10-సంవత్సరాల నోట్ల దిగుబడి 9.3 బేసిస్ పాయింట్లు తగ్గి 4.225 శాతానికి చేరుకోగా? 30-సంవత్సరాల బాండ్ దిగుబడి 6.9 బేసిస్ పాయింట్లు తగ్గి 4.548 శాతానికి చేరుకుంది. ఇక, ట్రంప్ ప్రకటించిన టారీఫ్‌లలో అనిశ్చితి ఒపెక్ + ఉత్పత్తిదారుల నుండి పెరుగుతున్న ఉత్పత్తితో పాటు పెట్టుబడిదారులను టెన్షన్ పెట్టగా? చమురు ధరలు కూడా పడిపోయాయి. అయితే, ఇరానియన్ చమురు ఎగుమతులపై ఆంక్షలు నష్టాలను పరిమితం చేశాయి. అలాగే, గత వారం చివర్లో అమెరికా ద్రవ్యోల్బణ డేటాపై ఆధారపడి? భౌగోళిక రాజకీయ అనిశ్చితి కారణంగా బంగారం ధరలు కూడా పడిపోయాయి. చివరికి, క్రిప్టోకరెన్సీ కూడా నవంబర్ తర్వాత కనిష్ట స్థాయిని తాకింది.అమెరికా ఫెడరల్ రిజర్వ్? మాంద్యాన్ని ఎదుర్కోవడం కోసం చాలా ప్రయత్నాలు చేస్తూ వస్తోంది. నాలుగు దశాబ్దాలలో అత్యంత తీవ్రమైన ద్రవ్యోల్బణాన్ని తగ్గించి, అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి మునిగిపోకుండా కాపాడారు. అయితే, ఇటీవలి ఆర్థిక నివేదికల ప్రకారం? దేశం ఇంకా మాంద్యం ప్రమాదం నుండి బయటపడలేదని హెచ్చరించాయి. నిజానికి, 2006లో హౌసింగ్ మార్కెట్ పతనం వంటి ఆర్థిక అసమతుల్యతల నుండి? 2020లో ప్రపంచ వ్యాపారాన్ని తీవ్రంగా దెబ్బతీసిన కరోనా మహమ్మారి వంటి ఆర్థిక షాక్ వరకు మాంద్యాలు అనేక విధాలుగా మొదలౌతాయి. అయితే, ఇప్పుడు అమెరికా ఎదుర్కుంటున్న మాంద్యం ఇంతకు మించింది. అనేక వ్యాపారాలు, వినియోగదారులు ఎదుర్కొంటున్న కఠినమైన ఆర్థిక పరిస్థితుల నుండి ఈ మాంద్యం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. గతేడాది ఫెడ్ వడ్డీ రేట్లను 23 సంవత్సరాల్లో అత్యధిక స్థాయికి పెంచడం ద్వారా? ఆస్తిని కొనుగోలు చేయడానికి రుణాలు కోరుకునే వాళ్లకి, లేదంటే, క్రెడిట్ కార్డ్ రుణాన్ని ఉన్న అమెరికన్లను మరింతగా ఇబ్బందులకు గురిచేస్తోంది. ఇక, ఇటీవలి మార్కెట్ పతనం ఆర్థిక వ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బతీసింది. దీనితో కంపెనీలు ఉద్యోగాలను తగ్గించడం, కొత్త నియామకాలను నిలిపివేయడం వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉంది. అదే సమయంలో వినియోగదారులు డబ్బు ఖర్చు చేయడానికి వెనుకాడే పరిస్థితి వస్తోంది. ఇదే మాంద్యాన్ని మరింత పెంచే అవకాశం ఉంది. ట్రంప్ మాత్రం దాని దిశగా ఎలాంటి కామెంట్లు చేయట్లేదు. పైగా, 2025లో ఆర్థిక మాంద్యం వస్తుందా అని ట్రంప్‌ను అడిగితే మండిపడుతున్నారు. 'ఇలాంటి విషయాలను అంచనా వేయడం అసహ్యం అనీ? ఇది పరివర్తన కాలం గనుక? యునైటెడ్ స్టేట్స్‌కు డబ్బును తిరిగి తీసుకొచ్చే క్రమంలో? కాస్త సమయం పడుతుందంటూ వ్యాఖ్యానిస్తున్నారు. అయితే, అమెరికా ఆర్థిక వ్యవస్థ పటిష్టమైన స్థితిలో ఉందని, కానీ రుణ వ్యయాలను తగ్గించుకునేందుకు అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ అన్నారు. మరోవైపు, మార్కెట్లు పతనం అవుతున్నా ఆర్థిక వ్యవస్థ మాత్రం బలంగానే ఉందని వైట్ హౌస్ అధికార వర్గాలు చెబుతున్నాయి. మాంద్యం భయాలు అవసరం లేదనీ? ట్రంప్ వేస్తున్న సుంకాల విషయంలో కూడా అస్పష్టత త్వరలో తొలగిపోతుందని అంటున్నారు. ఈ పన్ను కోతలు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయని ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.పరిస్థితుల్లో ఇన్వెస్టర్లకు ఉన్న ఒకే ఒక్క హోప్? ఫెడరల్ రిజర్వ్, వడ్డీ రేట్లపై తీసుకునే నిర్ణయం మాత్రమే. అందుకే, దాని కోసం పెట్టుబడీదారులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరీ, రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో చూడాలి.

# నాయకులు ప్రజల్లోంచి పుట్టాలన్నాడు.... ఎమ్మెల్సీని మాత్రం అన్నకు ఇచ్చుకున్నాడు

- మొదటి పేజీ తరువాయి

గతంలో నాయకులు ప్రజల్లోంచి పుట్టాలన్న పవన్... ఇప్పుడు ఎమ్మెల్సీని తన అన్నకు ఇచ్చుకున్నాడని ఆరోపించారు. కుటుంబ, వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకమన్న పవన్... ఇప్పుడు అన్నకు ఎలా లబ్ధి చేకూర్చాడని ప్రశ్నించారు. గతంలో ఉత్తరాది వారి అహంకారం ఏమిటి? ఉత్తరాది వారు పెత్తనం చలాయించడం ఏంటి? అని చించుకున్న పవన్ కల్యాణ్... ఇప్పుడు ఉత్తరాది వారిని కాపాడడం కోసం ఓ సైనికుడిలా తయారయ్యాడని విమర్శించారు. షణ్ముఖ వ్యూహం అంట... అదేంటో తనకు అర్థం కావడంలేదని అంబటి అన్నారు. ఒక్కో వ్యూహం మార్చుకుంటూ వెళుతుండడమేనా షణ్ముఖ వ్యూహం అని వ్యాఖ్యానించారు. "మొదటేమో ఎర్ర కండువా వేసున్నాడు... మళ్లీ కాషాయ రంగు కండువా వేసుకున్నాడు. ఎందుకు అలా వ్యూహం మార్చాడనేది, ఎందుకు అలా సిద్ధాంతం మార్పు చెందుతూ వచ్చిందనేది చెప్పాలి కదా. ఎక్కడో చోట సెటిల్ అవ్వాలి కదా... సెటిల్ అవ్వడంలేదు... గాలికి కొట్టుకుపోతున్నాడు. అప్పట్లో తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం రావాలి అన్నాడు... మీకు గుర్తుందోలేదో కానీ.... మా వాడు అడవుల్లోకి వెళ్లిపోతాడేమోనని భయపడ్డామండీ అన్నాడు" అని అంబటి వివరించారు. ఇక, బాలినేని వంటి నేతలను నమ్ముకుని పవన్ కల్యాణ్ రాజకీయాలు చేస్తే గోవిందా గోవింద అంటూ వ్యంగ్యం ప్రదర్శించారు.

# జైల్లో నా పట్ల కఠినంగా వ్యవహరించారు

- మొదటి పేజీ తరువాయి

తన పట్ల కఠినంగా వ్యవహరించారని, తనపై భౌతికంగా దాడి చేశారని ఆరోపించారు. అసోంలోని డెర్గావ్‌లో గల లచిత్ బర్ఫుకాన్ పోలీస్ అకాడమీ ప్రారంభోత్సవం సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ, అసోంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు నిర్బంధాలను ఎదుర్కొన్నానని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అసోంలో శాంతికి ఏమాత్రం కృషి చేయలేదని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన పదేళ్లలో రాష్ట్రంలో శాంతిభద్రతలు మెరుగయ్యాయని అన్నారు. పది వేల మంది యువత ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిశారని

పేర్కొన్నారు. మొఘలుల దాష్టీకాలను, సామ్రాజ్యవాదాన్ని ఎదుర్కొన్న లచిత్ బర్ఫుకాన్ పేరును పోలీస్ అకాడమీకి పెట్టడం హర్షణీయమన్నారు. చరిత్రను కేవలం అసోంకు మాత్రమే పరిమితం చేయకుండా దేశవ్యాప్తంగా తెలియజేయాల్సి ఉందని అన్నారు.

# శ్రీశైలం భక్తులను ముంచేస్తున్న నకిలీ వెబ్ సైట్

- మొదటి పేజీ తరువాయి

వెబ్ సైట్ ను సందర్శిస్తూ ఉంటారు. ఈ క్రమంలో ఒక మోసం తెరపైకి వచ్చింది. వసతి కోసం దేవస్థానం అధికారిక వెబ్ సైట్ ను సందర్శించే భక్తులను మోసం చేస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. కొందరు కేటుగాళ్లు శ్రీశైలం దేవస్థానం పేరుతో నకిలీ వెబ్ సైట్ క్రియేట్ చేశారు. ఈ క్రమంలో కొందరు భక్తులు తెలియక ఆ వెబ్ సైట్ లోకి వెళ్లి, డబ్బులు కూడా చెల్లించారు. శ్రీశైలంకు వచ్చిన తర్వాత తాము మోసపోయామనే విషయాన్ని సదరు భక్తులు గుర్తించారు.

వెంటనే ఆలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో, నకిలీ వెబ్ సైట్ గుట్టు రట్టయింది. మరోవైపు, ఇలాంటి మోసాలు జరగకుండా ఆలయ అధికారులు దృష్టి పెట్టాలని భక్తులు కోరుతున్నారు.

# ఏపీ సర్కార్ ఆసక్తికర నిర్ణయం... ఎంపీలు, ఎమ్మెల్యేలకు అవార్డులు!

**పెన్ పవర్ డెస్క్:**ఏపీలోని కూటమి ప్రభుత్వం ఆసక్తికర నిర్ణయం తీసుకుంది. ప్రజలకు ఎంపీలు, ఎమ్మెల్యేలను మరింత చేరువ చేసేందుకు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఎవరైతే ప్రజా సమస్యలు తెలుసుకుని వారి కోసం అసెంబ్లీలో, పార్లమెంట్‌లో పోరాటం చేస్తారో వారికి అవార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. పార్టీలకు అతీతంగా ఈ అవార్డుల ప్రదానం ఉంటుందని తెలిపింది. ఏ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు అయినా సరే ప్రజల వద్దకు వెళ్లాలని కోరింది. ఇలా ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజలకు మరింత దగ్గరవుతారని, ప్రజల సమస్యలను అసెంబ్లీ, పార్లమెంట్‌కు వినిపిస్తారని భావిస్తోంది. ఇక ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పితే 'ఉత్తమ లెజిస్లేచర్', అదే పార్లమెంట్లో అయితే 'ఉత్తమ పార్లమెంటేరియన్' తరహాలో అవార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఇందులో భాగంగా సభలో సభ్యుల పనితీరు, వారి ప్రవర్తనను పరిగణలోకి తీసుకుని అవార్డు అందజేయనుందని తెలుస్తోంది. కాగా, విజేతల ఎంపిక కోసం ఓ ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి, ఆ కమిటీ ఎంపిక చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలకు అవార్డులు అందిస్తారని సమాచారం.

# గుంటూరు మేయర్ మనోహర్ నాయుడు రాజీనామా

**పెన్ పవర్ డెస్క్:**గుంటూరు మేయర్, వైసీపీ నేత కావటి మనోహర్ నాయుడు తన పదవికి రాజీనామా చేశారు. 2021లో మేయర్‌గా ఎన్నికైన మనోహర్, ఏడాది పదవీకాలం ఉండగానే రాజీనామా చేశారు. కాగా, గత నెలలో జరిగిన గుంటూరు నగరపాలక స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో ఆరు స్థానాలను టీడీపీ, జనసేన కార్పొరేటర్లు కైవసం చేసుకున్నారు. అటు, వైసీపీ నుంచి కార్పొరేటర్లు కూటమిలో చేరడంతో వైసీపీకి పరాభవం తప్పలేదు. ఈ నెల 17న స్టాండింగ్ కమిటీ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో మనోహర్ నాయుడిపై అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశం ఉంది. మరోవైపు గత కొంతకాలంగా నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, మేయర్ మనోహర్ మధ్య వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో మరో ఏడాది పదవీకాలం ఉండగానే ఆయన రాజీనామా చేశారు.

# పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తాం

**పెన్ పవర్ డెస్క్:**పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తాపింపారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు మంగళగిరి నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి ఎయిమ్స్ సమీపంలోని ఎకో పార్క్ లో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పార్క్ లో చెత్తను శుభ్రంచేసి స్వయంగా చెత్తకుండీలో వేశారు. పారిశుద్ధ్య కార్మికుడు ఎమ్.నాగార్జున యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికుడు నాగార్జునను మంత్రి శాలువాతో సత్కరించారు. అంతకుముందు ఎకో పార్క్ లో వాకింగ్ చేసే మంగళగిరివాసులకు సొంత నిధులు రూ.5 లక్షలు వెచ్చించి ఉచిత ప్రవేశం కల్పించిన మంత్రి నారా లోకేష్ ను నేచర్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఏపీ మంత్రి నారా లోకేశ్ ఇవాళ మంగళగిరిలోని ఆల్ఫా అరేబియన్ రెస్టారెంట్ వద్ద పారిశుద్ధ్య కార్మికులతో కలిసి టీ తాగారు. వారితో ఉల్లాసంగా ముచ్చటించారు. వారిని సత్కరించి, కానుకలు అందజేశారు. ఈ విషయాన్ని లోకేశ్ తన సోషల్ మీడియా అకౌంట్ల ద్వారా వెల్లడించారు. "మంగళగిరి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ, తెర వెనుక యోధులు అనదగ్గ పారిశుద్ధ్య కార్మికులను కలవడం గౌరవంగా భావిస్తున్నాను. పని పట్ల వారి అంకితభావం నిజంగా స్ఫూర్తిదాయకం. మన వీధులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి వారు అవిశ్రాంతంగా శ్రమిస్తుండడం పట్ల ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను" అని లోకేశ్ వివరించారు. ఈ మేరకు పారిశుద్ధ్య కార్మికులతో ఫొటోలను పంచుకున్నారు.

# పాకిస్థాన్ లో ఆర్మీ కాన్వాయ్ పై మరో దాడి

- మొదటి పేజీ తరువాయి

దాడి జరగడం గత 24 గంటల్లో ఇది రెండోసారి. హర్నైలో బాంబ్ డీఫ్యూజ్ స్క్వాడ్ రైల్వే ట్రాక్ ని క్లియర్ చేస్తున్న సమయంలో బాంబు పేలుడు జరిగింది. ఈ వారం ప్రారంభంలో బోలాన్ ప్రాంతంలో క్వెట్టా నుంచి పెషావర్ వెళుతున్న రైలును బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) హైజాక్ చేసింది. 200కు పైగా పాకిస్థాన్ సైనికులు, ఐఎస్ఐ సిబ్బందిని బీఎల్ఏ బందీలుగా పట్టుకుంది. తమకు చెందిన ఖైదీలను పాక్ ప్రభుత్వం విడుదల చేయాలని, లేకపోతే అందరినీ చంపేస్తామని పాక్ ప్రభుత్వానికి అల్టిమేటం విధించింది. అయితే, తాము విధించిన గడువు ముగియడంతో... 214 మందిని చంపేశామని బీఎల్ఏ ప్రకటించింది.

# రేవంత్ రెడ్డి 'మార్చురీ' అన్న పదం ఒక వ్యక్తిని ఉద్దేశించి అన్నది కాదు

- మొదటి పేజీ తరువాయి

రాజకీయంగా ఎదుర్కోవాలని ఆమె అన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేయడం, బాడీ షేమింగ్ చేయడం సరికాదని ఆమె హితవు పలికారు. సామాజిక మాధ్యమాల్లో కొందరు చేసిన పోస్టులతో తానూ ఇబ్బందిపడ్డానని అన్నారు. తనపై పెట్టిన పోస్టులకు మానసికంగా ధైర్యాన్ని కోల్పోయానని అన్నారు. నిజాయతీగా పని చేసే మహిళల ధైర్యాన్ని సోషల్ మీడియా దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాకు హద్దు ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారిందని విమర్శించారు. ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందని బీఆర్ఎస్ నమ్ముతున్నట్లుగా ఉందని ఆమె అన్నారు. సోషల్ మీడియాలో బీజేపీ, బీఆర్ఎస్ అన్నదమ్ములని ఎద్దేవా చేశారు.

# చంద్రబాబు, పవన్ కల్యాణ్ కు హరిరామజోగయ్య బహిరంగ లేఖ

- మొదటి పేజీ తరువాయి

కానీ మిగిలిన జిల్లాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.ఉభయగోదావరి జిల్లాలను దత్తత తీసుకుంటానని వారాహి సభలో పవన్ కల్యాణ్ చెప్పారని... ఆ జిల్లాల అభివృద్ధి కోసం ఏం చేశారో పవన్ చెప్పాల్సిన అవసరం ఉందని జోగయ్య పేర్కొన్నారు. సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, రోడ్లు, రవాణా, పరిశ్రమలు, వ్యవసారం, వ్యాపారం, ఓడరేవులు తదితర అంశాలపై కూడా దృష్టి సారించాలని సూచించారు. ఏళ్ల తరబడి సమగ్ర అభివృద్ధికి నోచుకోని ఉభయ గోదావరి జిల్లాలకు కూటమి ప్రభుత్వం ఏయే పథకాలకు ఎంతెంత ఖర్చు చేసిందో శ్వేతపత్రం విడుదల చేయాలని జోగయ్య డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాకు ప్రతి ఏడాది ఎంత ఖర్చు చేశారనే దానిపై శ్వేతపత్రం విడుదల చేస్తే ప్రజలు సంతోషిస్తారని సూచించారు.

# హిందీ తప్పనిసరి అని అందులో ఎక్కడా చెప్పలేదు

- మొదటి పేజీ తరువాయి

విద్యార్థులకు ఒక విదేశీ భాషతో పాటు తమ మాతృభాషతో సహా రెండు భారతీయ భాషలను నేర్చుకునే అవకాశం ఉంది. హిందీ నేర్చుకోవడానికి ఇష్టం లేనివారు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, మరాఠీ, సంస్కృతం, గుజరాతీ, అస్సామీ, కాశ్మీరీ, ఒడియా, బెంగాలీ, పంజాబీ, సింధీ, బోడో, డోగ్రీ, కొంకణి, మైథిలి, మెయిటీ, నేపాలీ, సంతాలీ, ఉర్దూ లేదా ఇతర భారతీయ భాషలను ఎంచుకోవచ్చు. బహుళ భాషా విధానం విద్యార్థులకు ఎంపిక చేసుకునే స్వేచ్ఛను ఇవ్వడానికి, జాతీయ ఐక్యతను ప్రోత్సహించడానికి, భారతదేశ గొప్ప భాషా వైవిధ్యాన్ని పరిరక్షించడానికి రూపొందించారు. రాజకీయ ఎజెండాల కోసం ఈ విధానాన్ని తప్పుగా అర్థం చేసుకోవడం, నేను వైఖరిని మార్చుకున్నానని చెప్పడం కేవలం అవగాహన లేమిని ప్రతిబింబిస్తుంది. భాషా స్వేచ్ఛ, ప్రతి భారతీయుడికి విద్యా స్వేచ్ఛ అనే సూత్రానికి జనసేన పార్టీ కట్టుబడి ఉంటుంది" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# కేంద్రంపై ఉమ్మేస్తే... ఆకాశంపై ఉమ్మేసినట్టే

- మొదటి పేజీ తరువాయి

అమలు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మీద ఉమ్మేస్తే ఆకాశం మీద ఉమ్మేసినట్టేనని చెప్పారు. కేంద్రంపై, బీజేపీ నేతలపై విమర్శలు చేయడాన్ని మానుకోవాలని హితవు పలికారు. అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు. రాజకీయ నాయకుల స్టేచర్ గురించి కాకుండా రైతుల ఫ్యూచర్ గురించి ఆలోచించాలని అన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని చెప్పారు. రైతు సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని సూచించారు.

# దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలి

- మొదటి పేజీ తరువాయి

ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. కాన్షీరామ్ జయంతి సందర్భంగా 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేసిన ఆమె కులగణన చేయాలని పునరుద్ఘాటించారు.సమగ్ర అభివృద్ధి కోసం జనగణన అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం దీనిని విస్మరించకూడదని పేర్కొన్నారు. కులగణన చేయకుంటే అది సుపరిపాలన కాబోదని ఆమె రాసుకొచ్చారు. కులగణన చేయకపోవడంపై ఒక పార్లమెంటరీ కమిటీ కూడా అసంతృప్తిని వ్యక్తం చేసిందని గుర్తు చేశారు.ఉత్తరప్రదేశ్‌లో 80 శాతం మంది బహుజనులు ఉన్నారని, ఇలాంటి చోట్ల కులగణన చాలా ముఖ్యమని పేర్కొన్నారు. మరో ట్వీట్‌లో మాయావతి తనను తాను ఉక్కు మహిళగా పేర్కొన్నారు. ఉక్కు మహిళ నాయకత్వంలోని బీఎస్పీ మాటల కంటే చేతలకు ఎంతటి విలువను ఇస్తుందో ఉత్తరప్రదేశ్ ప్రజలకు తెలుసని అన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

# భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి



జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్ ,పెన్ పవర్, విశాఖపట్టణం, మార్చి 15** :జిల్లాలో చేపట్టబోయే వివిధ అభివృద్ధి ప్రాజెక్టు ల కొరకు నిర్దేశించిన భూసేకరణ ప్రక్రియను వేగ వంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశిం చారు. జిల్లాలో చేపట్టనున్న రైల్వే, హెచ్.పి.సి. ఎల్, ఇరిగేషన్, విద్యుత్, ఐవోసీఎల్, జాతీయ రహదారులు, అంతర్గత రోడ్లు తదితర ప్రాజెక్టులపై జేసీ, డీఆర్వోలతో కలిసి కలెక్టర్ శనివా రం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో సమీక్ష నిర్వహించారు. నిర్ణీత కాలంలో అవసర మైన భూములను సేకరించి నివేదించాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్ తదిత రులు పాల్గొన్నారు.

# చిన్నారుల మృతి పట్ల పత్రిక కథనాలపై స్పందించిన వైద్య శాఖ





**48 మంది చిన్నారులకు వైద్య పరీక్షలు.**
**ఏడుగురి చిన్నారులకు పాడేరు ఏరియా ఆసుపత్రికి తరలింపు.**
**జిల్లా వైద్యశాఖ అధికారి సి జమల్ భాషా.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 15.**చిన్నారుల మృత్తిపట్ల వార్త కథనాలపై జిల్లా ఆరోగ్య శాఖ స్పందించింది. అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలంలో గల బాబుసాల పంచాయితీ, బల్లుగూడ గ్రామంలో రూడకోట వైద్య అధికారి సత్యారావు ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంలో 48 మంది చిన్నారులకు వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిబిరానికి జిల్లా వైద్యశాఖ అధికారి సి జమల్ భాషా పాల్గొని చిన్నారుల మృతికి గల కారణాలపై ఆరా తీశారు. గ్రామస్తులు, చిన్నారుల తల్లిదండ్రులు చిన్న చిన్న జ్వరము వచ్చి అమ్మవారు సోకి దగ్గు జలుబుతో పిల్లలు బాధపడుతున్నారని డిఎం అండ్ హెచ్ ఓ దృష్టికి తీసుకు వెళ్లారు. ప్రత్యేక వైద్య శిబిరంలో 48 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 25 మంది జ్వరాలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. చిన్నారుల నుండి రక్తనమూనాలు సేకరించగా ఏడుగురిని ప్రత్యేక వైద్యసేవల నిమిత్తం పాడేరు ఏరియా ఆసుపత్రికి రిఫరల్ చేసినట్టు జమల్ బాషా తెలిపారు. గ్రామస్తులు ఎటువంటి మూఢనమ్మకాలకు వెళ్లకుండా వైద్యాధికారుల సూచనలు సలహాలు ప్రకారం వైద్య సేవలు పొందితే ఎటువంటి మరణాలు సంభవించవని అన్నారు. చిన్న చిన్న జ్వరాలు, జలుబు, దగ్గు వంటివి గ్రామాల్లో సంభవిస్తే తక్షణమే సంబంధించిన వైద్య అధికారులను సంప్రదించి వైద్య సదుపాయం పొందాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు కాచి చల్లార్చిన నీటిని త్రాగునీరుగా వినియోగించాలని అలాగే వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో వైద్య అధికారులు కిరణ్, కిషోర్, బాలాజీ సత్యారావు లతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సింగల్ యూస్ ప్లాస్టిక్ ను నిషేధించండి




నగరప్రజలకు స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛంద్ర మేరకు మేయర్ సూచన

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చ్ 15:** సింగల్ యూస్ ప్లాస్టిక్ ను విశాఖ నగరం నుండి తరిమేయాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి నగర ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం ఆమె రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర- స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా విశాఖ లోని సుబ్బలక్ష్మి కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ హరేంద్రి ప్రసాద్, విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు, డిప్యూటీ మేయర్లు, జియాని శ్రీధర్ కట్టమూరి సతీష్, కార్పొరేటర్లు, జీవీఎంసీ ఉన్నతాధికారులు అధికారుల తో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం-పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించాలన్నారు. స్వర్ణాంధ్ర -స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్ చేసి ప్రజాప్రతినిధులతో కలిపి విశాఖ నగర పరిశుభ్రతకు సింగల్ యూస్ ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డివి రమణమూర్తి ఎస్ఎస్ వర్మ ఆర్ సోమనారాయణ , జోనల్ కమిషనర్ మరియు సీఎం ఓహెచ్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థి మృతికి కారకులైన ముగ్గురు ఉపాధ్యాయులు సస్పెండ్.

పాడేరు విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ రజిని.

**చింతపల్లి పెన్ పవర్ మార్చి 15:-** మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల-2 విద్యార్థి పాంగి యోసేపు నీటి కుంటలో పడి మృతి చెందిన ఘటనకు సంబంధించి పాఠశాలలోని ముగ్గురు ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం జరిగిందని పాడేరు విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ రజిని తెలిపారు. శనివారం ఆమె స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల-2 విద్యార్థి పాంగి యోసేపు నీటి కుంటలో పడి మృతి చెందడం దురదృష్టకరమని అన్నారు. విద్యార్థి మృతిపై అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక ఏటిడబ్ల్యూఓ జయ నాగలక్ష్మి తో కలిసి విచారణ చేపట్టడం జరిగిందని అన్నారు. సమగ్ర విచారణ అనంతరం వసతి గృహ వార్డెన్ ఉగ్రంగి గణేష్, వ్యాయామ ఉపాధ్యాయుడు (పిడి) అప్పన్న, ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు సతీష్ కుమార్ ల అలసత్వం వలనే విద్యార్థి మృతి చెందినట్లుగా నిర్ధారించి వారిని అల్లూరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పండన్న పై సుదీర్ఘంగా విచారణ జరిపి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.



# విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దుదాం




- నగర పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వండి:మేయర్ గొలగాని హరి వెంకట కుమారి
- ఆర్కే బీచ్ వద్ద స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం
- పాల్గొన్న జిల్లాస్పెషలిస్ట్ ఆఫీసర్ కాటమనేని భాస్కర్
- జిల్లా కలెక్టర్ జివిఎంసి ఇంచార్జ్ కమిషనర్ హరేంద్రి ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, మార్చి 15:** కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వల ఆదేశాల మేరకు స్వచ్ఛ సర్వేక్షన్ ,స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు.

శనివారం ఆమె ఆర్కే బీచ్ రోడ్ లో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో విశాఖ జిల్లా స్పెషల్ ఆఫీసర్ కాటమనేని భాస్కర్, జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ హరేంద్రి ప్రశాద్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రతకు అందరూ సహకరించి విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అలాగే స్వచ్ఛ సర్వేక్షన్ లో మొదటి స్థానం మే లక్ష్యంగా పనిచేయాలన్నారు.

జోనల్ ,వార్డు స్థాయి స్పెషల్ ఆఫీసర్లు ప్రత్యేక దృష్టి సారించి వార్డు సచివాలయాల పరిధిలో నిత్యం పర్యవేక్షించాలని తెలిపారు. ముఖ్యంగా విశాఖ నగరంలో స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే బృందం సర్వే కొద్ది రోజుల్లో నిర్వహిస్తుందని అందుకు తగిన అన్ని పారామీటర్లలో లోపాలను గుర్తించి సవరించే విధంగా సచివాలయ పరిధిలో వార్డు కార్యదర్శులు చేపడుతున్న విధులను , అలాగే సిటిజన్ ఫీడ్ బ్యాక్ పై ప్రజలకు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాలు, ఇంటింటి నుండి చెత్త సేకరణ ,తరలింపు ,హెూం కంపోస్టింగ్ తదితర కార్యక్రమాలపై నివాసిత సంక్షేమ సంఘాలు, ఎన్జీవోలతో వార్డు కార్యదర్శులు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాలపై వార్డు స్థాయి స్పెషల్ ఆఫీసర్లు నిత్య పర్యవేక్షణ జరుపుతూ నేరుగా ప్రజలను కలిసి సంబంధిత విషయాలపై అడిగి తెలుసుకోవాలన్నారు

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్.ఎస్. వర్మ ,ఆర్ .సోమన్నారాయణ ప్రధాన ఇంజనీరు పి.శివ ప్రసాద్ రాజు ,ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ ,చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకర్ రావు, పిడి- యుసిడి పీఎం సత్యవేణి, డి సి ఆర్ ఎస్, శ్రీనివాస్, అందరు జోన్ కమిషనర్లు, డి డి హెచ్ ఎం .దామోదర్ రావు, పర్యవేక్షక, కార్యనిర్వాహక ఇంజనీర్లు, అందరు జోనల్ స్థాయి, వార్డు స్థాయి స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.




# స్వచ్ఛ సుందర జిల్లా అందరి లక్ష్యం కావాలి...





**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 15 :** స్వచ్ఛ సుందర జిల్లాగా రూపుదిద్దుకునే విధంగా అందరి లక్ష్యం కావాలని జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ నారాయణ భరత్ గుప్తా పిలుపునిచ్చారు. స్థానిక మున్సిపల్ మార్కెట్ వద్ద స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, శాసన సభ్యులు బోనెల విజయ చంద్ర, మున్సిపల్ ఛైర్ పర్సన్ బోను గౌరీశ్వరి తో కలసి ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ నిషేధం అనే నినాదంతో అవగాహనా కార్యక్రమంలో శనివారం పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ కాలుష్యానికి, ఆరోగ్యానికి ప్లాస్టిక్ సంచుల వినియోగం ఎంత హానికరమో ప్రతీ ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. తమ వంతు భాద్యతగా ఇంటి పరిశుభ్రత పాటించాలన్నారు. గ్రామ, వార్డు ల పరిశుభ్రతకు భాగస్వామ్యం కావాలని కోరారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడంతో ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించవచ్చునని, తద్వారా రాష్ట్రం అభివృద్ధి దిశగా పయణించడంలో కీలకంగా నిలవవచ్చన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి స్వచ్ఛ సుందర జిల్లాగా రూపొందించేలా అందరూ కృషి చేయాలని సూచించారు. ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా బట్ట సంచులు, స్టీల్ బాక్స్ లు వంటివి వాడకాన్ని అలవరుచుకోవాలని అన్నారు. తడి పొడి చెత్త సేకరణ చేసి వ్యర్థాల నుండి సంపద సృష్టించే విధంగా పారిశుధ్య కార్మికులు పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని అన్నారు. అందరి సహకారంతో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ భూతాన్ని తరిమివేద్దామని అన్నారు. 70 మైక్రాన్ కంటే తక్కువ గల ప్లాస్టిక్ వినియోగం చాలా ప్రమాదకరమని అన్నారు. మార్కెట్లో వస్తువుల కొనుగోలు చేసేటప్పుడు సులువుగా ఉంటుందని వాడకంతో ప్రాణాంతక జబ్బులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి హానికరమని స్పష్టం చేశారు. ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ మరలా వాడకుండా ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

శాసనసభ్యులు బోనెల విజయచంద్ర మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూపొందించిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సాధనకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి ఆయన ఆశయాన్ని సహకారం చేద్దామన్నారు. ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే నిర్దేశిత లక్ష్యాన్ని సులభంగా సాధించవచ్చన్నారు.

అనంతరం ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ నిషేధం, పునర్వినియోగం వస్తువుల వాడకం పై ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గొట్టాపు వెంకట నాయుడు, జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమ లత, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు, తదితరులు, పాల్గొన్నారు.



# సిపిఎం తలపెట్టిన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా హైడ్రో పవర్ ప్రాజెక్టు రద్దు చేయాలంటూ పలు పంచాయతీ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు.



**అనంతగిరి పెన్ పవర్ మార్చి15.** హైడ్రో పవర్ ప్రాజెక్టు ఒప్పందం రద్దు చేయాలంటూ సీపీఎం మండల కార్యదర్శి కిల్లో మోస్య డిమాండ్ చేయడం జరిగింది. సిపిఎం పార్టీ తలపెట్టిన ప్రజాచైతన్య యాత్రలో భాగంగా శనివారం పెద బిడ్డ, టోకూరు, పెద్ద కోట, గుమ్మ కోట గ్రామాల్లో సీపీఎం పార్టీ ప్రజా చైతన్య యాత్ర నిర్వ హించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన సీపీఎం నాయకులు సోమెల నాగులు విలేకర్ల సమక్షంలో లో మాట్లాడారు. నవయుగ కంపెనీ తో చేసుకున్న హైడ్రో పవర్ ప్రాజెక్టు ఒప్పందం తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ వీరు చేశారు. సిపిఎం తలపెట్టిన చైతన్య యాత్రలో పైన పేర్కొన్న పంచాయతీ గ్రామాల్లో గల గ్రామస్తులకు అవగాహన పరచడం జరిగిందని, గిరిజన చట్టాలను తుంగలో తొక్కి చట్ట విరుద్ధంగా గత ప్రభుత్వం ఆధాని కంపెనీ తో ఒప్పందం కుదుర్చుకుంటే ఈ కూటమి ప్రభుత్వంతో నవయుగ కంపెనీ పూర్తి స్థాయిలో ఒప్పందాలు చేసుకుందని, హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే పైన పేర్కొన్న పలు గ్రామాల్లో త్రాగు,సాగు నీరు కి పూర్తిగా ఇబ్బందులు ఎదుర్కొంటారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నవయుగ కంపెనీ తో చేసుకున్న ఒప్పందం రద్దు చేయాలని వీరు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయం వెనుకకు తక్షణ తీసుకోవాలని, లేని పక్షంలో ఆయా గ్రామాల ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆయా పంచాయతీ పరిది గ్రామస్తులతో ఆందోళనకు దిగుతామని, వీరు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు వంతల బుద్రయ్య వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## 16న అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 15 :** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని ఆదివారం నిర్వహిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎస్ కృష్ణ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రశ్న విడుదల చేశారు. ఆదివారం ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో జయంతిని నిర్వహించడం జరుగుతుందని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మూడు అంబులెన్స్ లు అందించిన ఎన్ పి సి ఐ





**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 15 :**
న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ పి సి ఐ) పార్వతీపురం మన్యం జిల్లాకు మూడు అంబులెన్స్ లు అందించింది. ఈ అంబులన్స్ లను సాలూరు లో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రారంభించగా, పార్వతీపురం లో
జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ స్థానిక శాసన సభ్యులు బోనెల విజయ చంద్రతో కలసి శనివారం ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి, న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా – కొవ్వాడ అణువిద్యుత్ కేంద్రం ప్రాజెక్టు డైరెక్టర్ రవి కామత్, అసోసియేట్ డైరెక్టర్ కెవిఎస్ బివి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కిశోరీ బాలికలకు అవగా హన కార్యక్రమం...

● బాల్యవివాహాలు నిర్మూలను జిల్లా బాలల సంరక్షణ విభాగం...





**కురుపాం, పెన్ పవర్, మార్చి - 15,** కే.జి.బి.వి కురుపాం లో కిశోరి వికాసం కార్యక్రమం లో భాగంగా కిశోరి బాలికలకు అవగాహణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్ర్యమంలో ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్. ప్రసాద రావు ఈ వయస్సు లో తీసుకోవలసిన పౌష్టికాహారం గూర్చి, శారీరక ఎదుగుదల గూర్చి, బాల్యవివహాలు గూర్చి, విద్య యొక్క ప్రాముఖ్యత గూర్చి అవగాహణ కల్పించడం జరిగింది. జిల్లా బాధల సంరక్షణ విభాగం ు లీగల్ ప్రొబిషన్ ఆఫీసర్ పి.శ్రీధర్ పోక్సో చట్టం (2012 ) లైంగిక దాడుల నివారణ మరియు టోల్ ఫ్రీ నెంబర్ 1098 చైల్డ్ లైన్ కి ఆపదలో ఉన్నటువంటి ఆడపిల్లలు వెంటనే పై నెంబర్ ని కాంటాక్ట్ చేయవలసిందిగా కోరడమైనది. యుక్త వయసులో ఉన్నటువంటి ఆడపిల్లలు ఈ కాలంలో ఎట్రాక్షన్ కి గురి కావద్దని అదే విధంగా మంచి స్పర్శ , చెడు స్పర్శ గూర్చి, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006 గూర్చి మరియు ఫోక్షో చట్టం గూర్చి అవగాహణ కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ అధికారి ఎం. రోజా రాణి , ఇన్చార్జి ప్రిన్సిపాల్ యు. ఉమా గారు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి ఇలాకాలో మున్సిపల్ కార్మికుల ఆకలి కేకలా...?



**ఆరు రోజులుగా జరుగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె పై దృష్టి సారించారా...?**

**:కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి**

**సాలూరు శానిటేషన్ కార్మికుల సమ్మెకు మద్దతు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..**

**కురుపాం / సాలూరు, పెన్ పవర్, మార్చి -15,** సాక్షాత్తు గిరిజన శాఖ మంత్రి నివసిస్తున్న సాలూరు మున్సిపాలిటీలో మున్సిపల్ కార్మికులు ఆకలి కేకలు వేయటమా...? అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. సకాలంలో జీతాలు ఇవ్వాలని, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత ఆరు రోజులుగా మున్సిపల్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమ్మెకు జాతీయ భారత కాంగ్రెస్ పార్టీ సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గేదెల రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ ఓ బి సి పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు శనివారం తమ మద్దతు ప్రకటించారు. కార్మికుల సమ్మె శిబిరం వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న సాలూరు మున్సిపాలిటీలో గత ఆరు నెలలుగా కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించకపోవడం, రెండు నెలలు బకాయి ఉండటం అన్యాయం అన్నారు. మున్సిపాలిటీ శుభ్రంగా ఉండాలన్న... ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండాలన్న అది పారిశుద్ధ్య కార్మికుల పైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఎన్ని శాఖల ఉద్యోగులు ఉన్నప్పటికీ మొదటి ప్రాధాన్యత పారిశుద్ధ్య కార్మికులకే ఇవ్వాలన్నారు. ఇచ్చే కొద్దిపాటి జీతాలు కూడా సకాలంలో అందక కాంట్రాక్ట్ పారిశుధ్య సిబ్బంది సుమారు 92 మంది, ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులు సుమారు 26 మంది ఇబ్బందులు పడటం బాధాకరమన్నారు. సకాలంలో జీతాలు అందక వడ్డీలకు అప్పులు చేసి బతకడం శోచనీయమన్నారు. అంతేకాకుండా 2024 సంవత్సరంలో కార్మికులకు ఇవ్వాల్సిన పనిముట్లు, నూనెలు, సబ్బులు, చెప్పులు, బట్టలు తదితరవి పూర్తిగా ఇవ్వకపోతే వారు ఏ విధంగా పని చేస్తారో పాలకులు అధికారులకే తెలియాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే... మున్సిపల్ ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్న విషయం గుర్తెరగాలన్నారు. తక్షణమే మున్సిపల్ కార్మికులకు బకాయి జీతాలు చెల్లించి వారికి ఇవ్వాల్సిన పనిముట్లు, చెప్పులు, నూనెలు, సబ్బులు తదితరవి ఇవ్వాలన్నారు. అలాగే సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. చనిపోయిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం ఇచ్చి కొత్త వారిని నియమించాలన్నారు. తద్వారా కార్మికుల పని భారం తగ్గించాలన్నారు. మున్సిపాలిటీ కి అవసరమైన వాహనాలను సమకూర్చాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి పెర్మనెంట్ చేయాలన్నారు. సాలూరు మున్సిపాలిటీకి కమిషనర్ ను నియమించాలన్నారు. సాలూరు మున్సిపాలిటీలో 24/7 పారిశుధ్య నిర్వహణ పనులు చేపట్టాలన్నారు. దానికి అవసరమైన అదనపు కార్మికులను నియమించి, యంత్రాలను సమకూర్చాలన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్వి నాయుడు, మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు రాముడు, శంకర్ తదితరులతో మాట్లాడి సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు కాంగ్రెస్ పార్టీ సమ్మెకు మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఓవైపు స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహిస్తున్న జిల్లా యంత్రాంగం ఆరు రోజులుగా మున్సిపల్ కార్మికులు సమ్మెచేస్తున్నప్పటికీ దృష్టి సారించకపోవడం బాధాకరమన్నారు. తక్షణమే పాలకులు, అధికారులు స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు.

## శ్రీ స్వర్ణనూకాంబిక ఆలయం ప్రాంగణం లో భారీ అన్న సమారాధన



**గాజువాక :పెన్ పవర్ ,మార్చి 15 :**జి వి యం సి 74 వార్డ్ కోరిరోడ్డు లో ఉన్న శ్రీ స్వర్ణ నూకాంబిక ఆలయం ప్రగణం లో అన్నసమారాధన కార్యక్రమం జరిగినది దీనికి ముఖ్యఅతిథిగా 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశి రెడ్డి పాల్గొని ఉదయం 6 గంటల నుంచి హెూమాలు. కుంకుమ అభిషేకంలు. పాలభిషేకంలు జరిపించి మధ్యాహ్నం 12 గంటలకు వంశి రెడ్డి చేతుల మీదుగా అన్న సమారాధన ప్రారంభించడం జరిగినది వంశి రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కొత్త అమావాస్య పండుగ సందర్భంగా రోజుకో పూజా కార్యక్రమాలు జరిపించడం రోజుకో స్టేజి ప్రోగ్రాములు జరిపించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది సుమారు 5000 మందికి అన్నసమా ఆరాధన నా చేతులు మీదగా వడ్డించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది ఈ కోరి రోడ్లో కోలు వై ఉన్న శ్రీ స్వర్ణ నూకాంబిక అమ్మవారి దీవెనలు భక్తులు అందరి పైన ఈ కోరి రోడ్డు గ్రామస్తులు అందరి పైన ఆ తల్లి ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండి ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో గాజువాక మాజీ శాసనసభ్యుడు తిప్పల నాగిరెడ్డి. ఆలయం కమిటీ. మహిళ కమిటీ. గ్రామ పెద్దలు. యువకులు పాల్గొన్నారు

# తుంగ్లాం లో స్వచ్ఛతా దివాస్



**గాజువాక :పెన్ పవర్ ,మార్చి 15** స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర లో భాగంగా నెలలో ప్రతీ మూడవ శనివారం జరిపే స్వచ్ఛతా దివాస్ దినోత్సవం తుంగ్లాం గ్రామం లో కార్పొరేటర్ సమక్షంలో విజయవంతంగా నిర్వహించారు .

కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి స్వచ్ఛంధ్రప్రదేశ్ నినాదం అనుసరించి ప్రతీ నెలలో మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛతా దివాస్ నువ్వు పురస్కరించుకొని మార్చి నెలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన కర్యక్రమం నిర్వహించారు . ప్రజలకు అవగాహనా కల్పించారు.

జీవీఎంసీ వారు నిర్వహించే ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాలకు ప్రజల తోడ్పాటు అందించి, సహకరించాలని తెలియచేసారు..అనంతరం ప్లాస్టిక్ ప్రత్యామ్నాయం గా వినియోగించే గుడ్డ, నార సంచులను ప్రజలకు పంపిణిచేశారు..

ఈ కార్యక్రమం లో 69వార్డు సానిటరీ ఇన్స్పెక్టర్ అమరనాథ్ , సచివాలయం సిబ్బంది,ఆర్ పి లు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## భూగర్భ విద్యుత్తు లైన్ పనులకు శంకుస్థాపన చేసిన పల్లా



**గాజువాక , పెన్ పవర్ ,మార్చి 15** పారిశ్రామిక ప్రాంతం గాజువాకలో స్థానిక ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా భూగర్భ విద్యుత్తు లైన్ పనులకు శంకుస్థాపన చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ. సుమారు 80 కోట్ల రూపాయలతో 11 కెవి 33 కెవి లైన్లతో అండర్ గ్రౌండ్ పనుల కోసం శ్రీకారం చుట్టినట్టు తెలిపారు.. గాజువాక నియోజకవర్గం లో ముందుగా తుంగలం, వంటిల్లు జంక్షన్ వద్ద ఈ పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.. కూటమి ప్రభుత్వం లో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు.. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ఏపీ ఈపీడీసీఎల్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ డిపార్ట్మెంట్లో భద్రత కే మొదటి ప్రాధాన్యత..



**గాజువాక : పెన్ పవర్ ,మార్చి 15 :**
ట్రాఫిక్ డిపార్ట్మెంట్ లో భద్రత కే మొదటి ప్రాధాన్యత అని విభాగం అధిపతి విజయ్ కుమార్ అన్నారు. శనివారం ట్రాఫిక్ డిపార్ట్మెంట్ విభాగం లో జాతీయ భద్రత దినోత్సవం లో భాగంగా ట్రాఫిక్ డిపార్ట్మెంట్ కి పలు కీలక విభాగల్లో పోటీ చేసి గెలిపొందారు. దీనితో ఉక్కు సీఎండి మరియు ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్ అధికారులు ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేసారు. దీనిలో భాగంగా దీనికి సహకరించిన పలువురుని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒకరు విధుల్లో భద్రత కి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, చిన్న అలసత్వం భారీ ప్రమాదాలు కి కారణాలు అవ్వుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమం లో డీజీఎం ఎస్. వి. ఎన్ రాజు, పవన్ కుమార్, రవి కుమార్, కే. పి నాయుడు, శ్రీనివాస్, డి. రమేష్, రాజా,కృష్ణ మూర్తి, రామలింగేశ్వర్రావు, యూనియన్ ప్రతినిధులు మాటూరి రాము, ఈశ్వర్రావు, తారక్, శ్రీనివాస్, రాజు, రమణ,తదితరులు పాల్గొన్నారు

# సవాల్ కు శవాలై ఆకాశ రామన్న ఉత్తరాలు:మొట్టడం రాజబాబు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 15 :**సవాల్ కు శవాలై ఆకాశ రామన్న ఉత్తరాలు రాయిస్తున్న కమ్యూనిస్టుల పని మైదానంలో అయిపోయిందని,మన్యంలో చివరి దశకు చేరుకున్నదని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు కమ్యూనిస్టులను ఉద్దేశించి వ్యంగ్యంగా వాఖ్యానించారు.రాజబాబును ఉద్దేశించి సోషల్ మీడియాలో వచ్చిన పోస్ట్ ను ఉద్దేశించి ఆయన స్పందిస్తూ కమ్యూనిస్టుపార్టీ 1964లో ఒకసారి,1967లో రెండోసారి ఆ తర్వాత మరెన్నోసార్లు ముక్కలు ముక్కలుగా విడిపోయింది నిజంకాదా అంటే నా మీద కనీస అవగాహనలేని వారితో వ్యక్తిగతంగా అవినీతి ఆరోపణలు చేసారు.నేనొక ఇంజనీర్ నని, అవినీతి చేసి సంపాదించుకోవడానికైతే ఆదివాసీ ఉద్యమ రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం లేదని,ఉద్యోగమే చేసుకొందునని లేదంటే లెఫ్ట్, రైట్,భూర్జవ వంటి ఆదివాసేతర పార్టీలలో పని చేసేవాడినని,దమ్ముంటే పాడేరు గిరిజన భవన్ వేదికగా బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ చేస్తే,సవాల్ ని స్వీకరించలేక ఒక గొత్తి మనిషితో ఆకాశ రామన్న ఉత్తరాలు సోషల్ మీడియాలో వ్రాయించారు.ఆ మనిషి ఎవరో అందరికీ తెలుసునని,ఆ మనిషికి ఇది కొత్తమే కాదని,గతంలో ఐటీడీఏ పీఓ,డిడి,వార్డెన్ ల మీద పాంప్లెట్స్ వేసి డబ్బులు డిమాండ్ చేసేవాడని,ఆ తర్వాత గంజాయి స్మగ్లర్ గా మారాడని అలాంటి వ్యక్తితో నా మీద సోషల్ మీడియాలో ఎర్ర ఎర్రి రాతలు వ్రాయించారని,నన్ను వ్యక్తిగతంగా విమర్శించినప్పుడే వారికి నాయకుల లక్షణాలు లేవని తెలిపోయిందని,నేను విధాన పరమైన విషయాలను ప్రస్తావిస్తే,వారు వ్యక్తిగత విమర్శలు చేసారు.అరకు ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసిన కొత్తపల్లి గీత ఒక్కరే బోగస్ గిరిజనరాలు కాదు,అరకు ఎంపీ ఎన్నికల్లో నలుగురు బోగస్ గిరిజనులు పోటీలో ఉండేరని,కమ్యూనిస్ట్ పార్టీయే బోగస్ గిరిజనులను పెంచి పోషిస్తున్నదని,కాలమే సమాధానం చెబుతుందని,ఎవరో నాకు రాజకీయ భిక్ష పెట్ట వలసినవసరం లేదని, మా ముత్తాత మొట్టడం సోబిలన్ దొర 1912 నుండే గూడెం



ముఠదారు అని,తర్వాత ఆయన కుమారుడు మొట్టడం వీయ్యదొర కూడా గూడెం ముఠదారు అని,బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 1916–17 లో లాగరాయి పితూరులో కీలకపాత్ర పోషించారు.మన్యం పితూరి (అల్లూరి సీతారామరాజు పితూరి)లో మా ముత్తాతలు ప్రత్యక్షంగా పాల్గొన్నారు.1937లో మద్రాసు ప్రెసిడెన్షియల్ కు జరిగిన తొలి ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గం నుండి మా అమ్మ తాతయ్య పనసల పెద్దుపడాల్ శాసన సభ్యులుగా ఎన్నికయ్యారు.మా చిన్నాన్న మొట్టడం వీరవెంకట సత్యనారాయణ చింతపల్లి నియోజకవర్గానికి రెండు సార్లు శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు.మా చిన్న తాతయ్య పనసల బోడయ్యపడాల్ కొయ్యూరు సమితి అధ్యక్షులుగా,మా నాన్నమ్మ మొట్టడం చిన్నయమ్మ కొయ్యూరు సమితి ఉపాధ్యక్షురాలుగా పనిచేశారు.స్థానికసంస్థల ఎన్నికల్లో ప్రతిసారి మా కుటుంబ సభ్యులు సర్పంచ్ గానో,ఎంపీటీసీగానో ఎన్నికవుతూనే ఉన్నారు.చాలా గ్రామాలలో గ్రామ మునసబులుగా ఉన్నారు.మొన్న జరిగిన పీసా కమిటీ ఎన్నికల్లో కూడా మా కుటుంబానికి చెందిన వారు ఉన్నారని,రాజకీయ నేపథ్యం గల కుటుంబం నుండి వచ్చిన నేనేంటో సమకాలీన రాజకీయ నాయకులకు తెలుసు.నేనొక విద్యావంతుడునని,మాతృభాష తెలుగుతో పాటు ఇంగ్లీష్,హిందీ భాషలు మాట్లాడగలనని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడ్ని చేసి,ఎంపీ గా పోటి చేయించింది.పార్టీ బలోపేతం కొరకు పోటిలో ఉన్నాం. అదిగో అదిగదిగో సమసమాజం,నవ సమాజం,సోషలిజం అని చెప్తుంటే భూతద్దం పెట్టి చూసిన కనిపించకపోవడంతో వారిని ప్రజలు నమ్మడం లేదు, ఇక వారు వ్రాయించిన ఎర్రెర్రని ఎర్రి వ్రాతలను ఎవరు నమ్ముతారు. పాడేరు గిరిజన భవన్ వేదికగా బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరితే శవాలైన వారిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేదు.విద్యార్థి సంఘం,యువజన సంఘం,కార్మికసంఘం,కర్షక సంఘం,కులం సంఘం అంటూ రకరకాల సంఘాల పేరుతో చందాలు వసూలు చేస్తారని,ప్రజలందరూ ముఖ్యంగా ఆదివాసీ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని,వారికి చందాలు, విరాళాలు ఇవ్వవలసిన అవసరం లేదని,ప్రపంచానకి పోరాటం నేర్పింది ఆదివాసీలని,ఆదివాసీల సమస్యల మీద ఆదివాసీలే పోరాటం చేస్తారని,ఆదివాసీలకు సొంతంగా సంఘాలు,పార్టీలు కూడా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

# ప్రతి సోమవారం.ఎంపీడీవో కార్యాలయంలో స్పందన.

**హుకుంపేట పెన్ పవర్ మార్చి14.** హుకుంపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు. మండలంకు సంబంధించిన. ఆయా శాఖల ద్వారా ప్రతి సోమవారం. మండల స్థాయిలో ఎంపీడీవో కార్యాలయం. ముందు స్పందన నిర్వహించబడును. ఈ స్పందన కార్యక్రమంలో. ప్రజలు వారి సమస్యలు నిమిత్తం.అర్జీలు హుకుంపేట ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న స్పందనలో అందించవచ్చును. పెట్టిన అర్జీలకు సంబంధించిన పరిష్కారము. మండల స్థాయి అధికారులు సత్వరంగా స్పందించి పరిష్కారం చేస్తారు.

అలాగే గ్రామాలకు సంబంధించినటువంటి సీసీ రోడ్లు. డ్రైనేజీ.కాలువలు మంచినీటి సదుపాయాల కొరకు. కూడా అర్జీ పెట్టుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ స్పందన కార్యక్రమాన్ని మండల స్థాయి ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

# ప్లాస్టిక్ కవర్ల వినియోగం పర్యావరణానికి పెను ముప్పు

- పాడేరు డిప్యూటీ డైరెక్టర్ ఎల్ రజిని.






**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి15.**ప్లాస్టిక్ కవర్లు వినియోగం వలన పర్యావరణానికి పెను ప్రమాదం పొంచి ఉందని పాడేరు డిప్యూటీ డైరెక్టర్, ట్రైబల్ వెల్ఫేర్ ముంచంగిపుట్టు మండల ప్రత్యేక అధికారిణి ఎల్ రజని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులతో మండల అభివృద్ధి అధికారి కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు భారీ ర్యాలీగా వచ్చి మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్ కవర్లు వద్దు – ప్లాస్టిక్ యేతర సంచులు ముద్దు అంటూ పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డిడి రజని మాట్లాడుతూ.. స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుందని, ప్లాస్టిక్ కవర్లు వినియోగం వల్ల పర్యావరణానికి, మానవుల ఆరోగ్యానికి పెను ప్రమాదం పొంచి ఉందని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత కలిగి ఉండాలన్నారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలో శనివారము జరిగే సంతలో ప్లాస్టిక్ కవర్లు వాడరాదని, ప్లాస్టిక్ యేతర సంచులు మాత్రమే వాడాలని, ప్లాస్టిక్ కవర్లు నివారించండి – పర్యావరణాన్ని కాపాడండి అంటు విద్యార్థినీ విద్యార్థులతో నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలి వద్ద స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ అందరు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వి సూర్యనారాయణ, విస్తరణాధికారి, ఈవోపీఆర్డీ చిన్నాన్న, పంచాయితీ కార్యదర్శులు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది తో పాటు పాఠశాల విద్యార్థినిలు పాల్గోన్నారు.

# జనసేనాని సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో నిబద్ధత,నిజాయితీ, కార్యదక్షత గలవారు

**నాయకత్వ నిర్మాణమే అతని ప్రధాన లక్ష్యం**

**డాక్టర్ వంపూరు గంగులయ్య**



**స్టాఫ్ రిపోర్టర్ పాడేరు/ గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 15 :** జనసేన పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణంలో నిబద్ధత, నిజాయితీ, కార్య దక్షత కలిగిన నాయకత్వ నిర్మాణమే అతని ప్రధాన లక్ష్యం అని అరుకు పార్లమెంట్, పాడేరు అసెంబ్లీ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ గ్రామంలో జరిగిన జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవం ప్లీనరీ కి రాష్ట్ర నలుమూలల నుంచి తరలి వచ్చిన జనసేన కుటుంబ సభ్యులు కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. అలాగే అరకు పార్లమెంట్ పరిధిలో నుంచి హాజరైన గిరిజన ఏడు నియోజక వర్గాలకు జనసేన పార్టీ ప్రాతినిధ్యం వహించే నాయకులు, జనసైనికులు,వీర మహిళలు కి అభినందనలు తెలుపుతున్నాం.రాష్ట్ర రాజకీయాలలో ఎన్నో విమర్శలకు, అవహేళనలకు గురై మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతూ నవతరం రాజకీయాల్లోకి ఒక దార్శనికత కలిగిన రాజకీయ మార్పుకి అధ్యుదయ్యారు మన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉదాహరణకు మన ప్రాంతాలని పరిశీలిస్తే అతనిచ్చినా ధైర్యంతో నేటి యువ నాయకులు రాజకీయాలలో ఇప్పుడిప్పుడే ఓనమాలు నేర్చుకుంటున్నారు.నవతరం రాజకీయాల్లోకి యువతే ప్రధాన కార్యదక్షత కలిగి వుండాలనేది అతని ఆకాంక్ష. ఒక తరం నాయకత్వాన్ని అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆదేశాలు ఆచరిస్తూ భవిష్యత్ తరాలకు నిజాయితీ కలిగిన నాయకత్వం అందించడం తద్వారా దేశ హితం కోసం ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్ఠ పరస్తూ అత్యుత్తమ నాయకులు గా నేటి యువతను తీర్చిదిద్దడమే అతని లక్ష్యం.పాడేరు నియోజకవర్గం నుంచి నాయకులుగా మీరందరూ భవిష్యత్ తరాలకు గిరిజన ప్రజలకు హితమైన రాజకీయాలకు ఆధ్యులు కావాలి.. రాష్ట్ర రాజకీయాలే ప్రధాన ఆలోచన విధానం తో పాటుగా దేశ స్థానిక గిరిజన శ్రేయస్సు కూడా ముఖ్యమం అనే విధానం మరిచిపోరాదనేది మా ఆకాంక్ష అన్నారు.ఈ రోజు మా నాయకత్వంలో ఏమి పదవులు స్వీకరించమనేది ప్రదానం కాదు ఎటువంటి ఆలోచన విధానంతో కూడిన నాయకత్వం గిరిజన ప్రజలకు అందించమనేదే మా ప్రధాన లక్ష్యంగా మేము భావిస్తాము. మీకు ఇప్పటికే మన అధినేత దేశానికి కావలిసిన నాయకుడనే ఆలోచన కలిగివుంటుంది. సగటు జనసేన పార్టీ నాయకుడు పరిపక్వత సమాజహితం కోసం అచంచల విశ్వాసంతో, శక్తితో, ఆత్మస్థైర్యంతో, నిండివుంటుందనే యాదర్థాన్ని మరిచి పోరాదని ఈ సందర్భంగా యువత నుంచి ఆశిస్తున్నాము అన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ర్యాలీ..







**హుకుంపేట పెన్ పవర్ మార్చి 15** స్వచ్ఛ ఆంధ్ర. స్వచ్ఛ దివస్ ర్యాలీని హుకుంపేటలో నిర్వహించారు. ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని. ప్రజలకు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్. కార్యక్రమంలో అవగాహన కల్పించారు.

పాఠశాల విద్యార్థులు ప్లాస్టిక్ నిర్మూలన పై ప్లక్ కార్డులు.పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ సంచులు వద్దు గుడ్డ సంచలే పర్యావరణానికి ముద్దు అంటూ. నినాదాలు చేస్తూ. ప్రతిజ్ఞ చేశారు. ఒక్కసారి ఉపయోగించే ప్లాస్టిక్ మానేయాలని దానికి బదులుగా గుడ్డతో చేసిన సంచులను వినియోగించాలని ప్రజలకు తెలియజేశారు. ఒకసారి ఉపయోగించే ప్లాస్టిక్ సంచులు అమ్మరాదని. ప్రజలకు ఇవ్వరాదని వర్తకలను సూచించారు. ఈ కార్యక్రమంలో. సర్పంచ్ సమ్మెడ పూర్ణిమ. ఎం ఆర్ ఓ కే జయప్రకాష్. ఎండిఓ రమాదేవి. పంచాయతీ సెక్రెటరీ సత్యనారాయణ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సువర్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ విషయాలు బహిర్గతం చేయడం కరెక్ట్ కాదు

- వైఎస్ఆర్సిపి ఎస్టి విభాగం ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్

**చింతపల్లి పెన్ పవర్ మార్చి 15:**–చింతపల్లి మండల పార్టీ అధ్యక్షులు సీనియర్ కార్యకర్త ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ఈరోజు పార్టీ నడిపిస్తున్న వ్యక్తి బహిరంగ విమర్శలు చేయడం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ సీనియర్ నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ టి విభాగం జల్లి సుధాకర్ అన్నారు. మన అధికారం పోయి మన ఏజెన్సీ ప్రాంతంలో జిల్లా అధ్యక్షులు విశ్వేశ్వర రాజు ఎమ్మెల్యేగా ఎన్నికై తొమ్మిది నెలలే కావస్తుందని ప్రస్తుతం మనం ప్రతిపక్షంలో ఉన్నాము కనుక అందరితో సమన్వయం చేసుకొని పార్టీలో అందరినీ గాడిలో పెట్టడానికి కొంత సమయం ఎలాగైనా పడుతుందని అంతలోనే ఈ విధంగా స్పందించడం సరికాదని సుధాకర్ వివరించారు గతంలో కూడా మన ప్రభుత్వం ఉన్నప్పటికీ తాను ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నానని ఏది బహిర్గతం చేయకుండా పార్టీ పెద్దలకి తెలియజేయడం జరిగిందని దాని మీద పూర్తి పూర్వపురాలు పరిశీలించి వారే మనకు న్యాయం చేస్తారు కానీ మండలఅధ్యక్షులు రవి ఈ విధంగా తీవ్రస్థాయిలో స్పందించడం మిగతా పార్టీల వారికి అలుసుగా మారుతుందని ఇది సరికాదని ఆయన హితువు పలికారు ఏదైనా ఉంటే పార్టీలో అందరితో చర్చించి ముందుకెళ్లాలని ఆయన కోరారు



# ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ

- ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, బోండా జగన్నాధం






**గాజువాక :పెన్ పవర్ ,మార్చి 15** జి వి యం సి 87వ వార్డు పరిధిలో వడ్లపూడి సచివాలయం నుండి హైవే వరకు ప్లాస్టిక్ వొద్దు,నారా సంచే వాడుదాం అనే నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం పాలుగొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం చట్టరీత్యా నేరమని వాడినవారికి జరిమాణం విదిస్తారని, ప్లాస్టిక్ వాడటం వల్ల పర్యావరణానికి హాని కలిగిస్తుందని, ప్లాస్టిక్ భూములో కలగక సాంద్రతను తగ్గిస్తుందని ,దానివల్ల పర్యావరణానికి మరియు జన జీవనానికి హాని కలిగిస్తుంది అని అన్నారు.వార్డులో ఉన్న వర్తక సంఘాలకు ప్లాస్టిక్ సంచులు బదులు నారసంచులు వాడాలని సూచించారు. వీటిని అతిక్రమిస్తే జరిమానాకు గురవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎలక్ట్రికల్ ఏఈ, సానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు వార్డ్ అధ్యక్షులు రాజన్ రాజు, సీనియర్ నాయకులు వర్రే రాంబాబు, ఏటీయన్ మూర్తి, దాలయ్య, సైకిల్ షాప్ రాజు, ముత్యాల నాయుడు, సానిటరీ సిబ్బంది మూర్తి, శ్రీను, సచివాలయం సిబ్బంది,ఆర్పీలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముగిసిన ఇంటర్మీడియట్ పరీక్షలు.



**హుకుంపేట పెన్ పవర్ మార్చి15** ఇంటర్మీడియట్. ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ. పరీక్షలకు సహకరించినటువంటి వైద్య సిబ్బందిని పోలీస్ శాఖ వారికి మరియు కాలేజీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు పరీక్షలు చక్కగా జరిగాయని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని. మాస్ కాఫీ జరగకుండా విద్యార్థులు కూడా చక్కగా పరీక్షలు రాశారని ఆయన తెలిపారు.

## బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రేసులో వడ్డాది ఉదయకుమార్. !



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం,,మార్చి 15** :ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ రేసులో విశాఖపట్నంకి చెందిన వడ్డాది ఉదయ కుమార్ కూడా ఉన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బ్రాహ్మణ సంక్షేమానికి పెద్దపీట వేయడం పట్ల ఉదయకుమార్ హర్షం వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలుగా బ్రా హ్మణ అభ్యున్నతికి, బ్రాహ్మణ సంక్షేమానికి ఉదయకుమార్ వివిధ రకాలుగా సహాయ సహ కారాలు అందిస్తున్నారు.దేశంలో కరోనా మహ మ్మారి పీడించిన సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నబ్రాహ్మణులకుటుంబాలకు నిత్యవ సర సరుకులు అందజేయడంలో ముఖ్యపాత్ర వహించారు.ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య విశాఖ జిల్లా అధ్యక్షులుగా ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు అర్చక, పురోహి త సంఘాలు అలాగే వివిధ ప్రైవేట్ ఉద్యోగాలు చేసే వ్యక్తులకు సంబంధించి బ్రాహ్మణ సంఘా లతో కూడా సత్సంబంధాలు తనకు ఉన్నాయని ఉదయకుమార్ పేర్కొన్నారు. బ్రాహ్మణులకు పూర్తిస్థాయిలో ఆర్థికంగా, సామాజికంగా అభి వృద్ధి చెందేందుకు బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ పదవికి పోటీ పడుతున్నారు.ఇప్పటికే కూటమి ప్రభుత్వంలో గల పార్టీ పెద్దలను కలిసి తన బయోడేటాను అందజేసినట్టు ఉదయకు మార్ తెలియజేశారు. తనకు బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇస్తే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని పథకాలు బ్రాహ్మ ణులకు అందేటట్లు చేస్తానని ఉదయకుమార్ తెలియజేశారు. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ మరింత బలోపేతం చేయడానికి,బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీలో సభ్యత్వ నమోదు అంతే కాకుండా అర్హులైన బ్రాహ్మణ యువతీ యువకులకు వివిధ రకాల వ్యాపారాలు, వృత్తు లు చేసుకునేందుకు రుణాలు మంజూరు చేయ డానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని ఉదయకు మార్ తెలియజేశారు. అదేవిధంగా ప్రైవేట్ అర్చక, పురోహితులకు బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా వారుకోరుతున్నట్లుగా గుర్తింపు కార్డులు కూడా మంజూరు చేయడానికి కృషి చేయనున్నట్లు ఉదయకుమార్ పేర్కొన్నారు. గతంలో మాది రిగా బ్రాహ్మణ అగ్రహారాలు ఏర్పాటుచేసి బ్రా హ్మణులందరికీ ప్రభుత్వం మంజూరు చేసే హౌ సింగ్ మంజూరు చేయడానికి కృషి చేయడం జ రుగుతుందని ఉదయకుమార్ తెలియజేశారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర అవగాహన కార్యక్రమం లో. సర్పంచ్. నిమ్మక నీలావతి.





**గుమ్మలక్ష్మీపురం. మార్చి 15 పెన్ పవర్ :** దుడ్డుఖల్లు సచివాలయం హెడ్ క్వార్టర్ లో కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం నాడు స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం, పంచాయతీ సెక్రటరీ :- రామకృష్ణ, మరియు గ్రామ సర్పంచ్ :- నిమ్మక.నీలావతి ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. ఈ మేరకు ముందుగా సంబంధిత ఆశా వర్కర్లు, అంగన్ వాడి, సచివాలయ సిబ్బంది తో కలిసి వీధి వీధికి నినాదాలతో ప్లే కార్డ్ ర్యాలీ ని నిర్వహించి, ప్రతిజ్ఞ చెయ్యటం జరిగింది. ఈ సందర్భంగా సెక్రటరీ రామకృష్ణ మాట్లాడుతూ, గ్రామ పరిసర ప్రాంతాల్లో మరియు ఇంటిముందు ఉండే తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి హరిత రాయబారులకు చెత్తను అప్పగించేటట్లు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించామని అన్నారు. అంతే కాకుండా ప్లాస్టిక్ వాడకాలను తగ్గించి ఆరోగ్యకరమైన జీవన విధానం అలవాటు చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమానికి సెక్రటరీ గ్రామ సర్పంచ్ తో పాటు, వెటర్నరీ అసిస్టెంట్:- జి. లోకేష్, మహిళా పోలీస్:- పి. శ్రీలక్ష్మి, డిజిటల్ అసిస్టెంట్:- కె సంతోష్ కుమార్, జాతీయ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ :- పి. తిరుపతిరావు, అంగన్వాడి టీచర్, దుడ్డుఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆశా వర్కర్లు, మరియు సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సేవలను మరింత వేగవంతంగా అందజేసేం దుకు సచివాలయాలకు 4,631 బయోమెట్రిక్ యంత్రాలు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మార్చి 15 :**వివిధ రకాల సర్వేలు, సేవలు అందించేందుకు వీలుగా జిల్లాలోని గ్రామ, వార్డు సచివాలయాల కు కొత్తగా 4,631 బయోమెట్రిక్ యంత్రాలు వ చ్చినట్లు జిల్లా కో-ఆర్డినేటర్ ఉషారాణి తెలిపా రు. జిల్లాకు వచ్చిన సంబంధిత యంత్రాలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ చేతుల మీదుగా శనివారం అందజేసినట్లు చెప్పారు. దీని ద్వారా సేవలను మరింత వేగవంతంగా అందజేసేందుకు, సాంకేతిక కార్యకలాపాలను త్వరగా నిర్వహించేందుకు వీలుపడుతుందని ఆమె పేర్కొన్నారు.

## విమ్స్ పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- ప్రజా ఆరోగ్యం పరిసరాల పరిశుభ్రతతో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రకు విమ్స్ కట్టుబడి ఉంది :
- విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె రాంబాబు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం16:** విశాఖపట్నం విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నందు శనివారం పరిసరాలను వైద్యులు, సిబ్బంది శుభ్రత చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల 3వ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాన్ని విమ్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు ప్రారంభించారు..విమ్స్ పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్తను ప్లాస్టిక్ ను సిబ్బందితో కలిసి శుభ్రత చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రం చేసుకోవాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు మేరకు ఆస్పత్రి మొత్తం పరిశుభ్రం చేయడం జరిగిందన్నారు.. ఈనెల ప్లాస్టిక్ వినియోగం నిషేధించటం అనే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. ప్లాస్టిక్ వినియోగం వలన మానవజాతి తో పాటు జీవరాశులకు కూడా ప్రమాదం పొంచి ఉందన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి కాగితం కవర్లు.. గోని సంచులు... క్లాత్ తో తయారు చేసిన సంచులు వినియోగించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉండవచ్చు అన్నారు. ముఖ్యంగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చే వైద్యులకు ఆసుపత్రి పరిసరాలు ఆహ్లాదకరంగా.. పరిశుభ్రంగా ఉంటే రోగం వేగంగా తగ్గటానికి అవకాశం ఉంటుందన్నారు.. ఈ కార్యక్రమంలో విమ్స్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, ఏ ఓ భాజిత్,వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు..

# ప్లాస్టిక్ వాడొద్దు... క్యాన్సర్ బారిన పడొద్దు..








**వస్త్రంతో లేదా నార బ్యాగులను వినియో గించాలి**

**స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రము ఖుల హితవు**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, మార్చి 15 :**ప్లాస్టిక్ వస్తువులను వాడొద్దు.క్యాన్సర్ బారిన పడొద్దని రాజకీయ, అధికార ప్రముఖులు పిలు పునిచ్చారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర అజెండాలో భాగంగా శనివారం ఉదయం రైల్వే న్యూకాలనీ దరిలోని సుబ్బలక్ష్మి కల్యాణ మండపంలో ప్రత్యే క కార్యక్రమం నిర్వహించారు. ఉత్తర నియోజ కవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, మేయర్ గొలగాని హరివెంటక కుమారి, జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్, డిప్యూటీ మేయర్ కె. సతీష్, కార్పొరేటర్లు ఉష శ్రీ, రాజశేఖర్, ఇతర అధికారులు భాగస్వామ్యమై సామూహికంగా స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. స్వచ్ఛాంధ్ర సాధన లో ప్రతి ఒక్కరం భాగస్వామ్యం అవుతామని హామీ ఇచ్చారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తు వుల వల్ల కలిగే నష్టాలను ప్రజలకు తెలియప రచాలని, వాటి వినియోగాన్ని తగ్గించేందుకు గాను డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వస్త్రంతో లేదా నారతో తయారు చేసిన బ్యాగులను వినియోగించాలని సూచించారు. తను కూడా నార బ్యాగు వెంట తీసుకెళ్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. క్యాన్సర్ బారిన పడకుండా ఉండాలంటే ప్లాస్టిక్ వస్తువులకు దూరంగా ఉండాలని మేయర్ గొల గాని హరివెంకట కుమారి పేర్కొన్నారు. ప్రభు త్వాలు చేసే ప్రయత్నాలను ప్రజలు అర్థం చేసుకోవాలని, భాగస్వామ్యం కావాలని పిలుపుని చ్చారు.ప్లాస్టిక్ వస్తువులకు బదులు ఇతర ప్ర త్యామ్నాయాలను వాడాలని, నామోషి అనుకోకుండా ప్రతి ఒక్కరూ నార లేదా వస్త్రంతో తయారు చేసిన బ్యాగులను వాడాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచించా రు. ప్రతి ఇంటి నుంచీ మార్పు ప్రారంభంకావా ల్సి ఉందని ఆకాంక్షించారు.

## అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం





- వైసీపీలో జగన్ ఏకాకిగా మిగిలిపోతారు
- చంద్రంపాలెం హైస్కూల్ ను చక్కదిద్దుతున్నాం
- ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు,

**భీమిలి, పెన్ పవర్, మార్చి 15 :**జగన్మోహన్ రెడ్డిని నమ్మి అవమానాల పాలైన మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి తిరుగుబాటు చేస్తే చంద్రబాబుపై ప్రేమ ఎక్కువైందని విమర్శ లు చేయడం వైసీపీ నాయకుల దిగజారుడుత నానికి నిదర్శనమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 6 వ వార్డులో రూ.3.29 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేసిన అనంతరం స్థానిక మీడియాతో మాట్లాడారు. జగన్ కు ఆత్మగా ఉంటూ జైలు జీవితాన్ని గడి పిన సాయిరెడ్డి సైతం వైసీపీకి దూరమయ్యారని పేర్కొన్నారు. భారీ వలసలతో ఆ పార్టీలో చివ రకు జగన్మోహన్ రెడ్డి ఒక్కరే మిగులుతారన్నా రు. పనిచేసే ప్రజా ప్రభుత్వానికి అడ్డంకులు సృష్టిస్తున్న వైసీపీ విధానాలు మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల నాటికి ఆ పార్టీ పదకొండు స్థానా ల నుంచి ఒక స్థానానికి పడిపోతుందని తెలిపా రు.రాష్ట్రంలోనే అత్యధిక విద్యార్థులు గల చం ద్రంపాలెం హైస్కూల్ ను 2014-19లో విద్యా శాఖ మంత్రిగా ఉన్నత స్థానానికి తీసుకువెళ్లాన ని, వైసీపీ హయంలో అభివృద్ధి జరగక పోగా విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోయింద ని చెప్పారు. గంజాయి, మాదక ద్రవ్యాలతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింద ని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు గ్రూపు లు కట్టి పరస్పరం దాడులు చేసుకునే స్థాయికి వెళ్లారని తెలిపారు. పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో తాను అసెంబ్లీలో ఉన్నందున తన కుమారుడు రవితేజను వివరాలు తెలుసుకోవా లని హైస్కూల్ కు పంపానని వివరించారు. పోలీస్, జీవీఎంసీ, విద్యా శాఖ ప్రతినిధులతో పాటు రవితేజ కూడా పాల్గొని సమావేశంలో చర్చించిన వివరాలను తనకు తెలియజేశారని వెల్లడించారు. విజువల్స్ ను సైతం చూడకుండా హెడ్ మాస్టర్ కుర్చీలో రవితేజ కూర్చున్నారని తప్పుడు కథనాలు రాయడం సరి కాదన్నారు. టీచర్లంటే తమకు అపారమైన గౌరవముందని, ఎప్పుడూ హెడ్ మాస్టర్ కుర్చీలో కూర్చోలేదని పేర్కొన్నారు. అధికారుల కుర్చీల్లో కూర్చుని వారినే నిలదీసిన చరిత్ర వైసీపీ నాయకులదని గంటా విమర్శించారు. చంద్రంపాలెం హైస్కూల్ ను గాడిలో పెట్టి పూర్వ వైభవం తీసుకు వస్తా నని చెప్పారు.మోడల్ నియోజకవర్గంగా భీమి లి,2014 - 19 లో భీమిలి అభివృద్ధికి రూ.4, 700 కోట్లు ఖర్చు చేసి నెంబర్ వన్ గా నిలబె ట్టానని, ఇప్పుడు కూడా అదే స్థాయిలో అభివృ ద్ధికి పెద్ద పీట వేసి ఆదర్శ నియోజకవర్గం గా తీర్చిదిద్దుతానని గంటా శ్రీనివాసరావు తెలిపా రు. జీవీఎంసీ పరిధిలో రూ.115 కోట్ల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి,శంకుస్థాప నలు చేస్తున్నామని ఆయన చెప్పారు. కొమ్మాది లో అసంపూర్తిగా ఉన్న కళ్యాణమండపాన్ని వైసీపీ హయంలో పట్టించుకున్న పాపాన పోలేద ని, మళ్లీ తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాన్ని పూర్తి చేయడానికి రూ.80 లక్షలు కేటాయించా మన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలి యజేశారు. ఇచ్చిన హామీలు అమలు చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని చెప్పారు. 6 వ వార్డు అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, 5 వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత, గరే గుర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ.




**పెన్ పవర్ మార్చి 15** సోమవారం ఉదయం 11 గంటలకు హుకుంపేట పంచాయితీ సచివాలయ ఆవరణలో సర్పంచ్ సమీడ పూర్ణిమ అధ్యక్షతన %వీ+చీ=జు+టా% గ్రామ సభ నిర్వహించడం జరుగుతుంది . కావున హుకుంపేట పంచాయతీలో ఉన్న నాలుగు గ్రామాలలో ఉన్న ప్రజలు, వార్డ్ మెంబర్స్, ప్రజాప్రతినిధులు, పేసా కమిటీ సభ్యులు అందరూ ఈ గ్రామ సభకు రావలసిందిగా సర్పంచ్ పూర్ణిమ పత్రిక ప్రకటన ద్వారా ఆమె తెలియజేశారు...

## ప్లాస్టిక్ వినియోగం పై అవగాహన




**పూర్ణ మార్కెట్ పెన్ పవర్ మార్చ్ 15:**జీవీఎంసీ జోన్ ఫోర్ పరిధిలో పూర్ణ మార్కెట్ ప్రాంతంలో, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛందర కార్యక్రమంలో ప్రతినెల మూడవ శనివారం ఈ కార్యక్రమం జరగడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ రద్దుచేసి వాటి స్థానంలో బదులుగా గుడ్డ సంచులు నారసంచులు వాడాలని పూర్ణ మార్కెట్లో వ్యాపారస్తులకు తెలియజేశారు.

మరియు కార్యక్రమం హాజరయ్యే ప్రజలందరికీ ఎవరు కూడా ప్లాస్టిక్ కవర్లు వాడకూడదు సంబంధిత గుడ్డ సంచులు వాడాలని తెలియజేశారు.

కార్యక్రమం అనంతరం ప్రతిజ్ఞ చేసి పూర్ణ మార్కెట్ బౌడార రోడ్డు స్ప్రింగ్ రోడ్ ప్రాంతాలలో అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు గారి ఆధ్వర్యంలో %ూమీం% కృష్ణం రాజుగారు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మావతి గారు, సానిటరీ సూపర్వైజర్ కిషోర్ గారు, సానిటరీ ఇన్స్పెక్టర్, సానిటరీ సెక్రటరీలు, యుసిడి సిబ్బంది పాల్గొన్నారు

# పది పరీక్షలకు వేళాయె,,,

**ఈ నెల17 నుండి పది పబ్లిక్ పరీక్షలు.హాజరుకానున్న 29,927 మంది విద్యార్థులు**

**హాల్ టికెట్ ఆధారంగా ఏపీఎస్ఆర్టీసీ విద్యార్థులకు ఉచితబస్సు సౌకర్యం**

**జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ వెల్లడి**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 16:** రాష్ట్రం లో 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఈ నెల 17 నుండి ప్రారంభమై ఏప్రిల్ 1వ తేదీ వరకు జరుగుతాయని జిల్లా విద్యాశాఖధికారి ప్రేమ్ కుమార్ శనివారం విలేకరుల సమావేశం లో తెలిపారు. ఉదయం 09.30 గం. నుండి మధ్యాహ్నం 12.45 వరకు కొనసాగుతాయని మరియు ఆంధ్రప్రదేశ్ సర్వాత్రిక విద్యా పీఠం ఓపెన్ స్కూల్ పరీక్షలు ఈ నెల 17 నుండి 28 వ తేదీ వరకు జరుగుతాయన్నారు. విశాఖ జిల్లా నుండి 29,927 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలకు హాజరవుతున్నారు. వీరిలో 26,523 మంది విద్యార్థులు రెగ్యులర్ విద్యార్థులు మరియు 1404 మంది విద్యార్థులు ప్రైవేట్ అభ్యర్థులుగా పరీక్షలకు హాజరవుతున్నారు.ఇంకా 2124 మంది విద్యార్థులు వొకేషన్ ట్రేడ్ రాస్తారన్నారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 15,094 మంది బాలురు మరియు 13,429 మంది బాలికలు హాజరవుతున్నారు. పరీక్షలకు హాజరవుతున్న 265 వికలాంగు విద్యార్థులు సౌలభ్యం కోసం గ్రౌండ్ ఫ్లోర్లో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పరీక్షల నిర్వహణ కోసం 134 సాధారణ కేంద్రాలు గుర్తించబడ్డాయిని, వీటిలో 48 ఎ కేటగిరీ కేంద్రాలు,71బి కేటగిరీ కేంద్రాలు,09 సి కేటగిరీ కేంద్రాలు గుర్తించబడ్డాయని, జిల్లాలో ముందుస్తు గుర్తుంచిన సమస్యాత్మక 6 పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసారన్నారు.134 పరీక్షా కేంద్రాలకు 134 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 134 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు మరియు1472 మంది ఇన్విజిలేటర్లను నియమించారు.

ఎ పి ఓ ఎస్ ఎస్ టెన్త్ పరీక్షా కేంద్రాలకు 15 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 15 మంది డిపార్ట్మెంటల్ అధికారులు మరియు 40 మంది ఇన్విజిలేటర్లను నియమించారు.

విద్యార్థులు సౌకర్యవంతంగా కూర్చోవడానికి మంచి ఫర్నిచర్, తాగునీరు, మరుగుదొడ్డి సౌకర్యాలు కల్పించామన్నారు.అన్ని పరీక్ష కేంద్రాలలో 144 సెక్షన్ విధించారు.ప్రథమ చికిత్స సిబ్బంది,ఓఆర్ఎస్ సాచెట్లు అందుబాటులో ఉంచుతున్నామని డి ఈ ఓ తెలిపారు.హాల్ టికెట్ ఆధారంగా ఆర్ టి సీ ఉచితం గా రవాణా సౌకర్యాన్ని కల్పిస్తోంది. ఎలక్ట్రానికి వస్తువులు అంటే మొబైల్ ఫోన్, స్మార్ట్ వాచ్ పరీక్షా కేంద్రానికి తీసుకురావద్దని ఆదేశాలు జారీ చేశామని డి ఈ ఓ తెలిపారు.



# నర్సీపట్నం మున్సిపాలిటీ ప్లాస్టిక్ రహితంగా ఉండాలి






● ఎపి స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం, పెన్ పవర్ ( మార్చి 15) :**నర్సీపట్నం మున్సిపాలిటీని ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపాలిటీని ప్లాస్టిక్ రహితంగా మార్చాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో ఉన్న అన్ని వ్యాపార సంస్థలకు ప్లాస్టిక్ కవర్లు వినియోగించవద్దని నోటీసులు జారీ చేయాలని చెప్పారు. ప్లాస్టిక్ కవర్లు వినియోగించే షాపుల లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించాలని మున్సిపల్ కమిషనర్ సురేంద్రను ఆదేశించారు. ఇటీవల కాలంలో నర్సీపట్నం ప్రాంతంలో నాటు వైద్యులు పెరిగారని, ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుతున్నారని, కొందరు డాక్టర్లు మత్తు ఇంజక్షన్లు కూడా ఇవ్వకుండా ఆపరేషన్లు చేస్తున్నారని అన్నారు. తాను స్పీకర్ గా ఉన్నానని, రాజకీయ విమర్శలు చేయకూడదని, స్పీకర్ పదవి ఔనత్యాన్ని కాపాడాల్సి ఉందని చెప్పారు. నర్సీపట్నం మున్సిపాలిటీలో 28 వార్డులలో రూ.14.11 కోట్లతో త్వరలో అభివృద్ధి పనులు ప్రారంబిస్తామని తెలిపారు. నర్సీపట్నంలో నిర్మించిన 1824 టిడ్కో ఇళ్లు త్వరలో పూర్తి చేసి లబ్దిదారులకు అందజేస్తామని అన్నారు. తాను సభాపతిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే మున్సిపాలిటీలో 1700 వీధి లైట్లు వేశామన్నారు. కొత్తగా మరో 700 వీధిలైట్లు వేశామని అన్నారు. మున్సిపాలిటీ డంపింగ్ యార్డులలలో పేరుకుపోయిన 400 టన్నుల చెత్తను విశాఖపట్నం తరలించామని, చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారన్నారు. మున్సిపాలిటీ 7066 మందికి ప్రతీ నెలా రూ.3కోట్ల 4లక్షల పెన్షన్లు ఇస్తున్నామని చెప్పారు. రూ.166 కోట్లతో ఇంటింటికి కుళాయిల ద్వారా నీటిని ఇచ్చేందుకు త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీవో వివి.రమణ, తహశీల్దార్ రామారావు, మున్సిపల్ చైర్ పర్సన్ సుబ్బలక్ష్మి, 25వ వార్డు కౌన్సిలర్ రాజేష్, 26వ వార్డు కౌన్సిలర్ పద్మావతి, వెలమ సంఘం డైరక్టర్ రాజాన సూర్యచంద్ర మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ ఎమ్మెల్యే పల్లా





**గాజువాక: పెన్ పవర్, మార్చి 15:**పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.రంజాన్ మాసం సందర్భంగా గాజువాక కణితి రోడ్డులోని మాదీన మసీదు,మదీన యూత్ ఆధ్వర్యంలో శనివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లా పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొని అనంతరం ఇఫ్తార్ విందు స్వీకరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లింలు ఐక్యతకు మారుపేరని అన్నారు.గాజువాక ప్రాంతంలో షాదీఖానా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టి భక్తి భావాన్ని చాటుతున్నారని కొనియాడారు.కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి,చింతలపూడి వెంకట్రామయ్య,గాజువాక సిఐ పార్ధసారథి,మైనార్టీ నాయకులు ఐ హెచ్ ఫారుకి,ముస్లిం పెద్దలు రజీవుల్లా,షౌకత్ అలీ, ఆరీఫ్,పీర్ బాబా,మునవర్,మిస్కిన్,సలీమ్,ఆసీఫ్,మదీనావలి,మహ్మద్ రఫీ,బాలు నాయుడు అన్ని మసీదుల పెద్దలు,మదీనా యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలు శక్తి యాప్ పోన్ లో డౌన్లోడ్ చేసుకోండి.

● డీఎస్పీ షేక్ సహద్ హమ్మద్.



**అరకులోయ పెన్ పవర్ 15:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఉత్తరాల మేరకు పాడేరు సబ్ డివిజన్ లో శక్తి టీంను (బృందాం) శనివారం అరకులోయ పాడేరు సబ్ డివిజనల్ డిఎస్పి షేక్ సహద్ అహ్మద్ ప్రారంభించారు ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ మహిళలందరూ శక్తి యాప్ ను తమ మొబైల్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవాలని. మహిళలకు ఏమైనా ఇబ్బంది కలిగినప్పుడు శక్తి యాప్ ను ఉపయోగించి పోలీస్ కంట్రోల్ రూమ్ ను కాంట్రాక్టు కాగలరని వెంటనే శక్తి (టీము) బృందం ఆ ప్రదేశం కు వెళ్లి వారి రక్షణ బాధ్యతలు చేపడతారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎల్ హిమగిరి అరకు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి గోపాల్ రావు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పట్టాసి ఫౌండేషన్ పరీక్ష సామాగ్రి పంపిణీ.



**అరకులోయ పెన్ పవర్ 15:**అరకులోయ మండల కేంద్రంలో రవ్వలగూడలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు పట్టాసి ఫౌండేషన్ చైర్మన్ పట్టాసి జగన్నాథ రావు ఆదేశాల మేరకు పట్టాసి ఫౌండేషన్ ప్రతినిధులైన పట్టాసి పొక్కినారాయణ, ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు, జగ్జీవన్ రావు,విద్యార్థులకు పరీక్షకు అవసరమైన పరీక్ష అట్టలు, పెన్నులు పెన్సిల్లు స్కేలు మొదలైన అవసరమైన సోమాగ్రిని అల్లూరి సీతారామరాజు జిల్లా సమగ్ర శిక్ష ఏ ఎం ఓ కే భాస్కర రావు చేతుల మీదుగా శనివారం స్థానిక గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల రవ్వలగూడ ప్రధానోపాధ్యాయులు హెచ్ బి కెందు చేతుల మీదుగా 92 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని వితరణగా అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి ,ప్రభాకర్ ,ఏలియా, సింహాద్రి ,శ్రీరామ్మూర్తి ,వార్డెన్ రామ్మూర్తి కె విజయలక్ష్మి, జి రాజ్ కుమార్ సింహాచలం, పి రాజు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. పట్టాసి ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో ధైర్యంతో చక్కని దస్తూరితో విద్యార్థులు పరీక్షలు రాసి ఉత్తీర్ణతను సాధించి కన్న తల్లిదండ్రులకు గ్రామనికి పాఠశాలకు మంచి పేరును తీసుకురావాలని కోరారు. ఈ విధంగా ప్రతి సంవత్సరం మా పాఠశాలను ఎంపిక చేసుకొని విద్యార్థులకు పరీక్ష అవసరమయ్యే మెటీరియల్ అందించడం చాలా సంతోషమని గిరిజన గ్రామాల్లో ఏజెన్సీ ప్రాంతంలో పట్టాసి ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్ బి కెందు అభినందనలు తెలియజేశారు.

## పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణతా శాతం పెంపునకు లోపాయి కారి ప్రయత్నాలు..

● ఆందోళన చెందుతున్న మెరిట్ విద్యార్థులు ..

● పగడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ప్రజల విజ్ఞప్తి.



**అరకులోయ పెన్ పవర్ 15:**మార్చి నెల 17వ తేదీ నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు ఇప్పటినుండే లోపాయికారి ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. అరకులోయ,అనంతగిరి, డంబ్రిగుడ మండలాల్లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు,వివిధ ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 10వ తరగతి విద్యార్థులకు భారీగా ఉత్తీర్ణతా శాతం పెంచి ఉన్నతాధికారుల వద్ద ప్రశంసలు పొందాలన్నా సంకల్పంతో ఉపాధ్యాయులు పలు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలిసింది. వార్డెన్ లకు, ప్రధానోపాధ్యాయులకు,ఇతర ఉపాధ్యాయులకు రహస్య సమావేశాలు నిర్వహిస్తూ పది పరీక్షల్లో ఏ విధంగా ఉత్తీర్ణతా శాతం పెంచాలో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు కూడా తెలియ వచ్చింది. ముఖ్యంగా 10 పరీక్షలు వ్రాసే విద్యార్థులతో మాస్ కాపీ చేయించాలన్న లక్ష్యంతో ఉపాధ్యాయులు ఉన్నట్లు సమాచారం. పది పరీక్షలు కట్టుదిట్టంగా, మాస్ కాపీయింగ్ తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి, జాయింట్ కలెక్టర్ ఇప్పటికే అన్ని ఆశ్రమ, ప్రభుత్వ పాఠశాలలకు ఆదేశాలు జారీ చేశారు. అధికారుల ఆదేశాలతో పరీక్షలు కట్టుదిట్టంగా జరిగితే ఉత్తీర్ణతా శాతం ఘననీయంగా తగ్గుతుందని ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలోనే లోపాయికారిగా బాహ్య ప్రపంచానికి తెలియకుండా మాస్ కాపీంగుకు తెర లేపాలన్న ప్రయత్నాలు ముమ్మరంగా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఉపాధ్యాయులు సక్రమంగా విధులకు హాజరు అవుతున్నప్పటికీ సకాలంలో పాఠ్యాంశాలు పూర్తి చేయలేదని కథనాలు ఇక్కడ విస్తృతంగా వినిపిస్తున్నాయి. పాఠ్యాంశాలు పూర్తి చేయకపోతే విద్యార్థులు 10 పరీక్షలు ఏ విధంగా సొంతంగా రాయగలుగుతారని తల్లిదండ్రులు కూడా ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా ఉత్తీర్ణత శాతం పెంపునకు ఉపాధ్యాయులు ప్రయత్నాలు చేస్తున్నారనే విషయం ఆ నోట ఈ నోట తెలుసుకుంటున్న బాగా చదివిన విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. తాము కష్టపడి పరీక్షలు రాసి ర్యాంకులు తెచ్చుకుంటామని అయితే చదవకుండా ఉపాధ్యాయుల సహాయంతో ర్యాంకులు విద్యార్థులు తెచ్చుకుంటే తాము తీవ్ర నిరాశా నిస్పృహలకు గురికావలసి వస్తుందని మెరిటు విద్యార్థులు తల్లిదండ్రుల వద్ద వాపోతున్నారు. జిల్లా అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి పదో తరగతి పరీక్షలలో మాస్ కాపీంగుకు తావు లేకుండా పగడ్బందీగా, కట్టుదిట్టంగా నిర్వహించాలని ఈ ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అప్పుడే మెరిట్ విద్యార్థులకు సరియైన న్యాయం జరుగుతుందని వారు అంటున్నారు. పరీక్షా కేంద్రాలలో ప్రత్యేక సిట్టింగ్ స్కడలను ఏర్పాటు చేయడమే కాకుండా, మొబైల్ స్కాడలను కూడా ఏర్పాటుచేసి పరీక్షలు కట్టుదిట్టముగా జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. లోపాయి కారి మాస్ కాపీయింగ్ వల్ల అనేక అనర్ధాలు కూడా ఉన్నాయని ప్రజలు అధికారులకు గుర్తు చేస్తున్నారు.

# అనాధలకు అండగా బిగ్ హెల్ప్...



**సంతబొమ్మాలి, పెన్ పవర్, మార్చి 15.**సంతబొమ్మాలి మండలం నౌపడ గ్రామానికి చెందిన కీ. శే. కొంచాడ యుగంధర్ దంపతుల పిల్లలకు బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ తరుపున చైర్మన్ ఫౌండర్ షేక్ చాంద్ పాషా, యు ఎస్ ఎ దాతలు అనిత, సతీష్ సహకారం తో కొంచాడ పల్లవి, స్వాతి లకు ఏడాదికి సరిపడ్డ బుక్స్, స్టేషనరీ, కాస్మోటిక్స్, చెప్పులు, డ్రెస్, దుప్పట్లు, టవల్స్, వాటర్ బాటిల్స్, స్నాక్స్, స్వీట్స్, డ్రై ఫ్రూట్స్, బూస్ట్, గ్లూకోస్ ఫీజులు, చేతి ఖర్చులు అన్నిటిని ప్రాజెక్ట్ చైర్మన్ సి వి రాజా మాస్టర్, ప్రాజెక్ట్ జోనల్ డైరెక్టర్ జయకృష్ణ రెడ్డి చేతులపై పంపిని చేయడం జరిగింది. అన్ని విధాలా ఆదుకుంటున్న బిగ్ హెల్ప్ వారికీ, అనిత, సతీష్, చాంద్ , ధనలక్ష్మి , ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. వీరికి ప్రతి ఏడాది 25000 రూపాయలు విలువగల వస్తువులు ఇస్తున్నారని, ఇటు వంటి అనాధ విద్యార్థులకు సహకరిస్తున్నందుకు సంస్థ కు రాజా మాస్టర్ మరియు గ్రామ పెద్దలు హార్షం వ్యక్తం చేసారు.

# ప్రతిష్టాత్మక స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర

● సింగిల్ యూజ్ ప్లాస్టిక్ మీద కె.జి.హెచ్

● డాక్టర్స్ నర్సులు

● గుడ్డ సంచులు,పేపర్ కవర్లు, స్టీల్ డబ్బాలు వాడాలని అవగాహన ర్యాలీ





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి. 15 :**
ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన ప్రతిష్టాత్మక స్వర్ణ ఆం ధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం అయిన మార్చి 15 తేది న కింగ్ జార్జ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.పి.శివానంద థీమ్ అయిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ మీద ఆసుపత్రి డాక్టర్స్ నర్సులు మరి యు సిబ్బందితో ర్యాలీ నిర్వహించడం జరిగిం ది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించి, పర్యావరణ పరిరక్షణలో భా గంగా మొక్కలు నాటడం జరిగింది. ప్లాస్టిక్ వా డటం వలన అది భూమిలో కలిసిపోవడానికి వందల సంవత్సరాలు పడుతుందని, సముద్ర జలాలకు కూడా ప్రమాదకరం అని ప్లాస్టిక్ వాడ కం వలన పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుం దని క్యాన్సర్ కి కూడా ఇది ఒక కారణం కాబట్టి, అందరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బదులు గుడ్డ సంచులు, పేపర్ కవర్లు, స్టీల్ డబ్బాలు వాడాల ని అవగాహన కల్పించారు. తర్వాత హాస్పిటల్ లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ మీద ర్యాలీ నిర్వహిం చారు. కాబట్టి అందరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వలన కలిగే నష్టాలను పేషెంట్స్, సహాయకులకు అవగాహన కల్పించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ దులు గుడ్డ సంచులు, పేపర్ కవర్ లు మరియు స్టీల్ బాక్సులు మొదలగునవి వాడాలని చెప్పా రు. సిబ్బంది కూడా ఆసుపత్రి లో పూర్తిగా సింగి ల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించడంలో సహకరించ గలరని కోరారు. కార్మికులకు వ్యక్తిగత పరిశుభ్ర త, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ మీద అవగాహన కల్పించడం జరిగింది
ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్.పి. శివానంద తో పాటు డిప్యూటీ సూపరింటెండెం ట్లు డా.డి. రాధాకృష్ణన్, డా.జి.వాసవిలత, డా.వి.రవి, డిసిఎస్ ఆర్.ఎం.ఓ డా. జి.మెహర్ కుమార్, అడ్మినిస్ట్రేటర్ బి. వి. రమణ, స్వచ్ఛ ఆంధ్ర నోడల్ అధికారి డా.ఏ.రాజేష్, నర్సింగ్ సూపరింటెండెంట్లు సి. హెచ్.పద్మావతి. ఎన్.కల్పనా మౌళి, బి.ఎస్.ఎస్. లత, మినిస్టీరియల్ సిబ్బంది మరియు నర్సింగ్ స్టూడెంట్స్ ఈ యొ క్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 15 లీటర్ల నాటుసారా స్వాదీనం ఇద్దరు పై కేసు నమోదు..

: ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్



**కురుపాం , పెన్ పవర్, మార్చి 15 ,** కురుపాం ఎక్సైజ్ పోలీసు స్టేషన్ పరిదిలోని పలుచోట్ల జరిపిన దాడుల్లో ఇద్దరు వ్యక్తులు నుండి నూట యాబై నాటుసారా ప్యాకెట్లను స్వాదీనం చేసుకుని వారిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసామని ఎక్సైజ్ సిఐ శ్రీనివాసరావు తెలిపారు. కురుపాం మరియు సర్కిల్ పరిధిలో గల టిక్కబాయి గ్రామంలో శనివారం సాయంత్రం ఎక్సైజ్ సిబ్బంది జరిపిన దాడుల్లో 15 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు సమాచారం మేరకు మండల కేంద్రంలో గల రెల్లి వీధి కి చెందిన రాయి పిల్లి అప్పారావు వద్ద నుండి (100ప్యాకెట్లు)10 లీటర్ల నాటు సార, టిక్కబాయి గ్రామానికి చెందిన పి. ప్రసాద్(50 ప్యాకెట్లు) నుండి 5 లీటర్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశామని నాటు సారా తయారుచేసిన, అమ్మిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జె. రాజశేఖర్ , సిబ్బంది పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాల్లో టెన్త్ పరీక్షలకు సర్వం సిద్ధం

మండల విద్యాశాఖ అధికారి పి రమణ

**పద్మనాభం. పెన్ పవర్ మార్చి 15.:**మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్లో చెందిన విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలపై అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి పి రమ. ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడా ది రెగ్యులర్ విద్యార్థులు 711 మంది పరీక్షలు రాయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు వీరితో పటు ఓపెన్ స్కూల్ టెన్త్ విద్యార్థులు 175 మంది పరీక్షల రాస్తారన్నారు. మొత్తం 886 మంది 4వ పరీక్ష కేంద్రాల్లో రాయడానికి ఏర్పా ట్లు సిద్ధం చేశామన్నారు. రెడ్డిపల్లి. ఆర్ వి పు రం. పద్మనాభం మద్ది. జిల్లా పరిషత్ హై స్కూల లో ఈ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు విద్యుత్ సదుపాయం ఫ్యాన్లు వైద్య సదుపాయం అన్ని మౌలిక సదుపాయాలు సిబ్ద ము చేశామన్నారు. వీరికి మార్చి 17 నుండి ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12 45 నిమిషాల వరకు ఈ పరీక్షలో రాయడానికి అనుమతులు ఉన్నాయన్నారు. ఓపెన్ టెన్త్ విద్యార్థులకు 9:30 నుండి 12:30 వరకు కొన సాగుతాయి అన్నారు.

## మాలగుమ్మి గెడ్డలో కల్వర్టు నిర్మించాలి

- పివిటిజిల గృహా నిర్మాణానికి ఒక్కొక లబ్ధి దారునికి 10 లక్షలు నిధులు కేటాయించాలి.
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పలనర్స డిమాండ్.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి15.** మండలంలో గల బంగారుమెట్ట పంచాయితి, మాలగుమ్మి గ్రామంలో కల్వర్టుల నిర్మాణం తక్షణమే చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి అప్పలనర్స ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఆయా గ్రామాలలో పర్యటించి మాలగుమ్మి గ్రామంలో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాలగుమ్మి గ్రామంలో వంతెన లేకపోవడంతో మాలగూమ్మి, సర్భపుట్, బాధిపుట్, మెట్ట బాదిపుట్, కోసంగూడ గ్రామల గిరిజన ప్రజలు వర్షా కాలంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే మాలగూమ్మిలో వంతెనను పీఎం జన్మన్ నిధులు నుండి నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇవే కాకుండా పివిటీజీలకు ప్రభుత్వం అందిస్తున్న పీఎం జన్మన్ గృహాలకు పెరిగిన ధరలు అనుగుణంగా ఒక్కొక్క లబ్ధిదారునికి 10 లక్షల రూపాయలు చొప్పున ప్రభుత్వం బిల్లులు అందించాలని, పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించాలని అన్నారు. గ్రామంలో మంచి నీరు, రహదారి, డ్రైనేజి, అంగన్వాడీ సమస్యలు పరిష్కారించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వి దాస్, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కె శ్రీను, వి చంద్రయ్య కె కొండయ్య, కె అర్జున్, కె విగ్నేష్ కె బాలన్న, ఆర్ దేవన్న, వి చందు, పి వరహాలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తృతిలో తప్పిన పెను ప్రమాదం





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి16:** హనుమంతవాక నుండి వెంకోజిపాలెం వెళ్లే ప్రధాన రహదారిలో శనివారం ఉదయం కారు బోల్తా కొట్టింది. వెనుక నుండి వేగంగా వస్తున్న ట్రిప్పర్ బలంగా కారును ఢీకొట్టడంతో కారు బోల్తా పడింది .ప్రమాదంలో కారులో ఉన్న వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. సంఘటనలో సుమారు గంట వరకు ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది.ఉదయకాలం కావడంతో ఉద్యోగరీత్యా నగరానికి వచ్చే వారికి ట్రాఫిక్కు జామ్ కారణంగా వాహనదారులు పలు ఇబ్బందులకు గురయ్యారు. నగరానికి వెళ్లి వచ్చేవారు నగరం నుండి ఇతర ప్రాంతాలకు హనుమంతవాక మీదుగా వెళ్లే వారితో నిత్యం ట్రాఫిక్కు రద్దీ కారణంగా అనేక ప్రమాదాలు ఈ ప్రాంతం లో జరుగుతున్నాయి. ప్రభుత్వం పోలీసుల ద్వారా ట్రాఫిక్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నప్పటి తరచూ ఇలాంటి సంఘటన జరుగుతూనే ఉన్నాయి. భారీ వాహనాలు నగరంలో ప్రవేశించడం వలన ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, పోలీసులు సమయం కానీ సమయంలో వాహనాలు సిటీలోకి అనుమతించడం కూడా ఇటువంటి కారణాలకు కారణమవుతున్నాయి. ఇదేమైనప్పటికీ జరిగిన ప్రమాదంలో చిన్నచిన్న గాయాలు ఆస్తి నష్టంతొ ప్రజలు ఊపిరిపించుకున్నారు.

## నేర ప్రవృత్తిని విడనాడాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగు





- సన్మార్గంలో జీవించకుంటే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు
- హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులను హెచ్చరించిన అధికారులు
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, మార్చి. 15 :** జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషను పరిధిలో నివసిస్తున్న రౌడీ షీట్లు మరియు ఇతర బ్యాడ్ క్యారక్టరు షీట్లు కలిగిన వ్యక్తులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో సంబంధిత పోలీసు అధికారులు మార్చి 15న జిల్లాలోని ఆయా పోలీసు స్టేషన్లకు పిలిచి, మంచి ప్రవర్తన కొరకు కౌన్సిలింగు నిర్వహించారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - రౌడీ షీట్లు కలిగిన వ్య క్తుల ప్రవర్తన, వారు నిర్వర్తించే పనులు,ప్రస్తుత వారి జీవన విధానం పట్ల నిఘా పెట్టాలని అధి కార్లును జిల్లా ఎస్పీ ఆదేశించారు. రౌడీ షీటర్ల దురుసుగా ఉంటూ, మళ్ళీ నేరంకు పాల్పడే అవకాశం ఉన్నట్లుగా వారి ప్రవర్తన ఉన్నట్ల యితే వారిపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలని, వారి ని మంచి ప్రవర్తన కొరకు బైండోవరు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. నేర ప్రవృత్తిని విడనాడకుంటే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించాలన్నారు. అదే విధంగా వివిధ బ్యాడ్ క్యారక్టరు షీట్లు కలిగిన వ్యక్తులను వారు నివాసం ఉంటున్న పరిధిలో పోలీసు స్టేషనుకు పిలిచి, కౌన్సిలింగు నిర్వహించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ము ఖ్యంగా వారి జీవనోపాధికి చేస్తున్న వృత్తులు, ఎక్కడ పని చేస్తున్నదన్న విషయాలపై ఆరా తీయాలన్నారు. బిసి షీట్లు కలిగిన వ్యక్తులకు లేటెస్ట్ ఫోటోలు తీసి, హిస్టరీ షీట్లులో పొందు పర్చాలని, వారి వివరాలను, ఫోటోలను సిసిటి ఎన్ఎస్ లో నిక్షిప్తం చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.

జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు తమ స్టేషను పరిధిలోని బిసిలను, రౌడీలను స్టేషనుకు పిలిచి, వారి నేర ప్రవర్తన, గురించి జీవనోపాధి, చేస్తున్న వృత్తులు గురించి ఆరా తీసి, రికార్డుల్లో వివరాలను నమోదు చేసారు.

## నేషనల్ హైవే రోడ్ మార్గాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గణబాబు







**ఎన్ఏడి, పెన్ పవర్, మార్చి 15 :** జీవీఎంసీ 90వ వార్డ్, విశాఖ విమానాశ్రయం నుంచి ఎన్ఏడి కొత్తరోడ్ మార్గం గుండా పోవు నేషనల్ హైవే రోడ్ మార్గాన్ని కాకానినగర్, సాకేతపురంకి సంబంధించిన అండర్ పాత్, నిర్మాణ కొరకు సంబంధించిన అధికారులు, వార్డ్ కార్పొరేటర్, టీడీపీ నాయకులతో ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ విశాఖ నగరంలోకి గాజువాక మార్గం గాని, విమాన ప్రయాణం ద్వారా వచ్చిన వారికి ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు లేకుండా నేరుగా నగరం లోకి చేరుకోనుటకు ఎన్ఏడి వంతెన నిర్ణయం జరిపించమని, అండర్ పాత్ నిర్మాణం కొరకు సంబంధిత అధికారులతో పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడీ రమణ, మరియు టీడీపీ నాయకులు వాసుదేవరవు, వైటిఆర్, అజయ్, యలమంచిలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పోలీసుల శ్రమదానం







**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 15 :** స్వచ్ఛతే ఆరోగ్యానికి మూలం అన్న సూత్రాన్ని అనుసరిస్తూ, స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో పరిశుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, నాయకత్వంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పోలీసులు, కార్యాలయ సిబ్బంది కలసి కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. అదనపు ఎస్పీ స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం సమాజానికి వ్యక్తిగత బాధ్యతగా భావించాలని సూచించారు. పోలీసులుగా క్రమశిక్షణతో వ్యవహరించడం మాత్రమే కాకుండా, ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా నిజమైన ఆత్మసంతృప్తిని పొందవచ్చని, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. అంతేగాక, కార్యాలయ ప్రాంగణంలో చెత్త నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, డస్ట్ బిన్ల వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, ఏ.ఓ.రామ్ కుమార్, ఇన్స్పెక్టర్లు బాల సూర్యరావు, రమేష్, ఎస్పైలు రమణయ్య, వెంకన్న, అంజిబాబు, విశ్వనాథం మరియు ఫణిదాసు, తదితర పోలీస్ అధికారులు, కార్యాలయ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## గోపాలపట్నం రైతుబజార్ లో స్వచ్ఛభారత్ కార్యక్రమం







**గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 15 :** స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ విశాఖ కార్యక్రమములో భాగంగా గోపాలపట్నం రైతుబజార్ నందు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి

ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, రెవెన్యూశాఖ అధికారులు, జీవీఎంసీ అధికారులు, మార్కెట్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా రైతుబజార్లో మొక్కలు నాటే కార్యక్రమాం చేసి, రైతుబజార్లో ఎంఎల్ఏ అధికారులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ప్రాంతం అంత శుభ్రపరిచారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ముఖ్యంగా ప్రజలు ప్లెస్టిక్ వినియోగించకోడదని నారసంచుల వినియోగించలని తెలిపుతూ ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ రమేష్, ఏఎంఒ హెచ్ అప్పలనాయుడు, రైతు బజార్ ఈవో ప్రసాద్, మార్కెట్ ఏడి ఎస్.కె యెసం, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, జీవీఎంసీ, వాటర్ సప్లై అధికారులు పాల్గొన్నారు.



# భయం వీడితేనే భవిష్యత్ ఉంటుంది





**-అవంతి విద్యాసంస్థల ఛైర్మన్ శ్రీనివాసరావు**

**నర్సీపట్నం, పెన్ పవర్ (మార్చి 15) :**అవంతి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో పరిశ్రమలలో ఉద్యోగం సంపాదించే మెళకువలపై హ్యూమన్ రిసోర్స్ నిర్వహణ అధికారులతో అవగాహన కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అవంతి విద్యాసంస్థల వ్యవస్థాపకుడు, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు వివిధ అంశాలలో అవగాహన కల్పించేందుకు వచ్చిన ప్రముఖ కంపెనీల దిగ్గజాలు ఇన్ఫోసిస్ డిసి హెడ్ సురేష్ నర్రా, టెక్ మహేంద్ర సిఓఓ వెంకట్ గజ్జల, సెయిల్స్ సీఈవో కిరణ్ సంగీత, సిపిఎస్ హెచ్ఆర్ జితేందర్ సింగ్, లీడ్ క్యాంపస్ హైదరాబాద్ నుండి అభిషేక్, హెచ్ సి ఎల్ విజయవాడ నుండి వచ్చిన బాల చక్రధర్ లకు అవంతి యాజమాన్యం ఘన స్వాగతం పలికింది. స్టార్ హెూమ్స్ లో జరిగిన ఈ కార్యక్రమాన్ని ముత్తంశెట్టి శ్రీనివాసరావు కంపెనీ దిగ్గజాలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వివిధ కంపెనీల దిగ్గజాలు విద్యార్థులకు పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు సంపాదించాలంటే ఏం చేయాలో, ఎలా సిద్ధమవ్వాలో వివరించారు. ఈ సందర్భంగా అవంతి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తనకు ఆప్తమిత్రుడు అయ్యన్నపాత్రుడు సహకారంతో నర్సీపట్నంలో ఇంజనీరింగ్ కాలేజ్ స్థాపించానన్నారు. అప్పటినుండి ఈనాటి ఇండస్ట్రీ కనెక్ట్ ను నిర్వహించే స్థాయికి ఎదిగామన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులంతా ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. భయం వీడి పోటీ ప్రపంచంలో పోరాడితేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతంలో చదువుతున్నామనే భ్రాంతి నుంచి బయటపడాలని, ఇప్పుడు పోటీ పరీక్షలు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్నాయని, సబ్జెక్టులపై పట్టు పెంచుకుంటే అవకాశాలు అవే వస్తాయని విద్యార్థులకు సూచించారు. రానున్న రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రభావంతో చాలావరకు ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని, ఉద్యోగం సంపాదించాలంటే పోటీ విపరీతంగా ఉంటుందని, దీనికి అనుగుణంగా మీరు సిద్ధం కావాల్సి ఉంటుందని అన్నారు. పెద్దపెద్ద శాస్త్రవేత్తలు కూడా చదువుకునే రోజుల్లో యావరేజ్ విద్యార్థులేనని, ఓర్పు, సహనంతో ఫలితాలు కోసం ఎదురు చూడాలని సూచించారు. పూర్తిగా టెక్నాలజీ పై ఆధారపడకుండా మెదడుకు పదును పెట్టాలని, సృజనాత్మకను పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం అనంతరం వివిధ కంపెనీల జగ్గజాలను అవంతి యాజమాన్యం సాలువతో సత్కరించి, జ్ఞాపకలను అందజేశారు.

## 13వ వార్డులో స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమం




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 16:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర దివాస్ లో భాగంగా 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం-పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించండి' అనే థీమ్‌తో ఆరిలోవ కాలనీ లాస్ట్ బస్ స్టాప్ నుండి దుర్గ బజార్ వరకు 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి గుడ్డ సంచులను వాడాలని , అలాగనే ప్లాస్టిక్ వాడకం క్యాన్సర్ కారణమని ప్రతి ఒక్కరు కూడా ప్లాస్టిక్ వస్తువులు వినియోగించవద్దని కోరారు. అనంతరం ప్రధాన రహదారి గుండా ప్రచారా ర్యాలీని నిర్వహించారు

ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు శానిటరీ మేస్త్రి, సూపర్వైజర్లు, సచివాలయం సెక్రటరీలు ఆర్పీలు నాయకులు టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు

## తాగునీటి కోసం ఆర్.ఓ ప్లాంట్ విద్యార్థులకు హామీ

- సౌత్ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్
- కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద,





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 15 :**విశాఖ సేఫ్టీ కౌన్సిల్ ట్రైనింగ్ %ఁ% డెవలప్‌మెంట్ ట్రస్ట్ మరియు రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ ఐ.ఆర్.ఐ.ఎస్. ఆంధ్ర మెడికల్ కాలేజ్ సంయుక్తంగా మార్చి 15, 2025 శనివారం కెజిహెచ్‌లోని గవర్నమెంట్ స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో బెడ్ డొనేషన్ వేడుకను నిర్వహించాయి.విశాఖపట్నం సౌత్ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా, కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద, ఎంఎస్ (ఆర్థో), ఎఫ్ఐఎస్ఎస్ స్విట్జర్లాండ్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు 20 మంచాలను విరాళంగా ఇచ్చారు మరియు వంశీ కృష్ణ శ్రీనివాస్ తాగునీటి కోసం ఆర్.ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చా రు. మంచి పని చేసినందుకు రోటరాక్ట్ క్లబ్ వైద్యులను డాక్టర్ శివానంద అభినందించా రు.ప్రభుత్వ నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.వి. మంగా దేవి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కేజీహెచ్ సిబ్బంది, డాక్టర్లు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## సింహాచలం ఆలయ ఉద్యోగులతో సమావేశం





**పలు సూచనలు, ఆదేశాలు జారీ చేసిన ఈవో**

**సింహాచలం, పెన్ పవర్, మార్చి 15 :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, సింహాచలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ సెక్రెటరీ వినయ్ చంద్ మరియు కమిషనర్ కోడూరి రామచంద్ర మోహన్ ప్రధాన దేవాలయాలలో పాటించవలసిన కి పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ను రివ్యూ చేస్తూ పలు సూచనలు ఆదేశాలు జారి చేసారు. సదరు ఆదేశాలు, సూచనల మేరకు శనివారం ఆలయ కార్య నిర్వహణ అధికారి కె. సుబ్బారావు ఆలయ ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేశారు. భక్తులు సందర్శన సమయాల్లో దేవాలయాల్లో చేయవలసిన వివిధ సౌకర్యాలు, అభివృద్ధి పనులపై సమీక్షించారు. స్వామివారి లడ్డు పులిహోర ప్రసాదం రుచిగా చూచిగా ఉండే విధంగా తయారుచేసి భక్తులకు అందించడం పైన, దేవాలయ పరిసర ప్రాంతాల్లో ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచటం శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వటం, శానిటరీ సిబ్బంది నిర్దేశించిన వేళలో హాజరై దేవాలయం పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా సానిటరీ సూపర్వైజర్స్ పర్యవేక్షించాలన్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రధాన దేవాలయం, ఉప ఆలయాలు, కాటేజీలు, కేశఖండన , వసతి (డార్మిటరీ), టాయిలెట్లు కోసం సూచించే సూచిక బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, క్లీనింగ్ షెడ్యూలు తయారు చేసుకొని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి ప్రతి వారం కార్య నిర్వహణ అధికారితో కలిసి మీటింగ్ ఏర్పాటు చేయాలని తెలియజేశారు. అలాగే సెప్టెన్ ట్యాంకులు షెడ్యూల్ తయారు చేసుకొని ఆ ప్రకారంగా ట్యాంకు ల నిర్వహణ చేయాలని శానిటరీ సిబ్బందికి సూచించారు. స్వామివారి నిత్య అన్న ప్రసాదము మరియు ప్రసాదాలు వితరణ ప్రాంతాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని సంబంధిత అధికారులను తెలిపారు. సెక్యూరిటీ, సీసీ కెమెరాల నిర్వహణ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగు నిర్ణయాలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ఆలయ డిఈఓ రాధా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు రాంబాబు, సహాయ కారునిర్వహణాధికారి ఎన్ ఆనంద్ కుమార్, పిల్ల శ్రీనివాస్ పర్యవేక్షణ అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.





## సింహాచలం దేవస్థానంపై స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం





**సింహాచలం, పెన్ పవర్, మార్చి 15 :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం సింహాచలంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా శనివారం సింహాచలం దేవస్థానంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి కే సుబ్బారావు ప్రధాన రాజగోపురం వద్ద ఉద్యోగులు, అధికారులతో కలిసి స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ఉద్యమంలో పాల్గొనండి పర్యావరణాన్ని పరిరక్షించండి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ సంచుల వాడకం మానేద్దాం, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకుందామని, కాగితపు, గుడ్డ సంచులు వాడండి - పర్యావరణాన్ని కాపాడండన్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించుకుందాం-ప్రకృతి సంపదను రక్షించుకుందాం, ప్లాస్టిక్ పాత్రలలో ఆహారం హానికరం స్టీలు, పెంగాణి, మట్టి పాత్రలు శ్రేయస్కరమని తెలిపారు..ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించడానికి అందరం భాగస్వాములం అవుదామని, ఉద్యోగులు అధికారులు ముక్తకంఠంతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ స్వచ్ఛత అనేది నాగరికతకు, సంస్కృతికి ప్రతిబింబమని, ఎక్కడైతే స్వచ్ఛత బాగుంటుందో అక్కడ పరిపాలన, క్రమశిక్షణ బాగున్నట్లు అనే నానుడి ఉందన్నారు. ఈ సందర్భంగా తడి చెత్త, పొడి చెత్త, రసాయన చెత్తలను వేర్వేరుగా వేయాలని ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారి ఆనంద్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు, శానిటేషన్ పర్యవేక్షణ అధికారి రాజ్యలక్ష్మి, శానిటేషన్ సిబ్బంది, ఉద్యోగుల పాల్గొన్నారు.



## మహిళలకు మరింత భద్రత శక్తి యాప్

చింతపల్లి అదనపు ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా.




**చింతపల్లి పెన్ పవర్ మార్చి 15:-** మహిళల రక్షణ కోసం శక్తి బృందాలను ప్రారంభించడం జరిగిందని, నేటి నుంచి మహిళల భద్రతను మరింత బలోపేతం చేయనున్నట్లు చింతపల్లి సబ్ డివిజన్ అదనపు ఎస్పీ నవజ్యోతి మిశ్రా అన్నారు. శనివారం సీఐ వినోద్ బాబు, ఇతర సిబ్బందితో కలిసి శక్తి బృందం వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి మహిళల భద్రతను మరింత బలోపేతం చేయనున్నట్లు, శక్తి యాప్ మహిళల రక్షణకు వజ్రాయుధం వంటిదని, చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు శక్తి యాప్ ను వారి ఫోనులో నిక్షిప్తం చేసుకోవాలని సూచించారు. అత్యాధునిక సాంకేతికతతో ప్రత్యేక పోలీసింగ్ ద్వారా తక్షణ సహాయం అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. శక్తి యాప్ ద్వారా రక్షణ పొందే వివరాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. అందులో భాగంగా సింగిల్-టచ్ ఎస్ఓఎస్ బటన్ ద్వారా ఒక్క టచ్‌తో పోలీసులకు సిగ్నల్ వెళ్లి తక్షణ సహాయం అందుతుందన్నారు. షేక్ ట్రిగ్గర్/హ్యాండ్ గెస్చర్ ద్వారా యాప్ తెరవకుండానే అత్యవసర సంకేతాలను పంపే వీలుందని, లైవ్ ట్రాకింగ్, ఆధారాల పంపిణీ కాలర్ యొక్క జిపిఎస్ స్థాన సమాచారం, 10-సెకన్ల ఆడియో మరియు వీడియో కంట్రోల్ రూమ్‌కు పంపించబడుతుందన్నారు. తద్వారా వేగంగా స్పందించవచ్చని తెలిపారు. అలాగే శక్తి యాప్ అదనపు ఫీచర్లను వివరించారు. వాటిలో ఫిర్యాదు నమోదు, మిస్సింగ్ చిల్డ్రన్ నివేదిక, అక్రమ కార్యకలాపాల నివేదిక, రాత్రి ఆశ్రయాల సమాచారం, సురక్షిత ప్రయాణ సౌకర్యం, పోలీస్ కాంటాక్ట్‌లను పొందడం వంటి సమాచారం తోపాటు వాట్సాప్ పరిపాలన, అత్యవసర కాంటాక్టుల వివరాల వంటివి పూర్తిగా ఉంటాయని తెలిపారు. చింతపల్లి సబ్ డివిజన్ లో శక్తి బృందం ప్రారంభించడం ద్వారా మహిళల భద్రతపై పోలీస్ విభాగం కట్టుబడి ఉందని మరోసారి రుజువు చేసిందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా పాజిటివ్ పోలీసింగ్ ద్వారా మహిళలకు మరింత భద్రత కల్పించడమే లక్ష్యంగా బృందం పని చేస్తుందన్నారు. మహిళలు తమ భద్రత కోసం శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకుని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వరరావు, మహిళా హెూంగార్డు సునీత, మహిళ పోలీస్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు కు ఊతమివ్వని ప్యాకేజీ పుస్తక ఆవిష్కరణ

విశాఖ ఉక్కు ప్రైవేటీకరించటం లేదని పార్లమెం ట్ లో ప్రకటన చేయాలి





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 15 :**విశాఖ ఉక్కు ప్రైవేటీకరించటం లేదని పార్లమెం టులో ప్రకటన చేయాలని సిపిఎం పొలెట్ బ్యూ రో సభ్యులు బి వి రాఘవులు కేంద్ర ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. నేడు స్టీల్ ప్లాంట్ ఆర్చ్ వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరానికి సిపిఎం పొలెట్ బ్యూరో సభ్యులు బి వి రాఘవు లు విచ్చేసి"విశాఖ ఉక్కు కు ఊతమివ్వని ప్యాకేజీ"అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బి వి రాఘవులు మాట్లాడుతూ రాష్ట్రంలోని ముఖ్య సమస్య అయిన విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయంపై కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోలేదని ఆయన అన్నారు. ప్యాకేజీ ద్వారా సమస్య పరిష్కారం అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని కానీ వాస్తవంగా ప్రైవేటీకరణ నిర్ణయాన్ని మరింత వేగంగా చేసేందుకు దోహదపడుతుందని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రజలు, స్టీల్ కార్మికులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక్క రూపాయి కూడా ఖర్చులేని ప్రతిపాదనలను చేస్తుంటే వాటిని విస్మరించి నిర్వీర్యం చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. వీటికి అడ్డుకట్ట వేయవలసిన రాష్ట్ర ప్రభుత్వం దీనిని సమర్థిస్తూ విశాఖను ఆర్థిక, పారిశ్రామిక రాజధానిగా ఎలా మలుస్తారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రం లోని ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధులు రాష్ట్ర ఎంపీలకు దిశా నిర్దేశం చేసే సమయంలో విశాఖ ఉక్కు సమస్యపై కేంద్రంపై ఒత్తిడి చేసే సమయంలో ఒకే గలాన్ని వినిపించే విధంగా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విధానపరంగా అనేక విభేదాలు కలిగిన రాష్ట్ర ప్రధాన రాజకీయ పక్షా లు ఐక్యంగా దీనిని కాపాడుకోవడానికి అవసర మైన మద్దతును సిపిఎం ఎల్లవేళలా అందిస్తుం దని ఆయన అన్నారు. అదే సమ యంలో కార్మిక హక్కులపై జరుగుతున్న దాడు లను ఐక్య ఉద్యమాల ద్వారా ప్రతిఘటించి కార్మిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో రాష్ట్ర సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు లోకనాథం, జిల్లా సిపిఎం పార్టీ కార్య దర్శి ఎం జగ్గు నాయుడు, జిల్లా సిఐటియు అధ్యక్షులు కె ఎం శ్రీనివాస్, ఎం రామారావు, స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్య రామ్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వైటి దాస్, యు రామస్వామి, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి ఆదినారాయణ, కన్వీనర్ కెఎస్ఎన్ రావు, కో కన్వీనర్ రమణ మూర్తి, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు జె రామకృష్ణ, పి శ్రీనివాసరాజు, సుబ్బయ్య, సిహెచ్ సన్యాసిరావు, వరసాల శ్రీనివాస్, శ్రీనివాస్,స్టీల్ సిఐటియు నాయకులు బి అప్పారావు, కె గంగాధర్, టి వి కె రాజు, మరి డయ్య, పుల్లారావు, నీలకంఠం, కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శు లు జి శ్రీనివాస్, నమ్మి రమణ వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు మరియు అధిక సంఖ్యలో కార్మి కులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పీఎం జన్మన్ గృహాలకు లక్ష రూపాయలు పెంచడం హర్షణీయం

- పనసల చిట్టిబాబు,
- చిక్కుడు అశోక్



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 15:-** పీఎం జన్మన్ మిషన్ కింద నిర్మాణం జరుగుతున్న గృహాలకు రాష్ట్ర ప్రభుత్వం లక్షలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నందుకు మరియు గృహాలకు 75000 పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు మర్రికాయ ఆదిమా జాతుల సేవా సంఘం పివిటిజి సమూహాల తరపు నుండి ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వాన్ని ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము మరియు భారత ప్రభుత్వానీ నాయకత్వం వహిస్తున్న మోడీ కూడా ప్రత్యేకమైనకృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము అలాగే మన భారత్ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపతి ముర్ము కూడా ఆదివాసి పివిటిజి తెగ నుండి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము అలాగేజిల్లా కలెక్టర్ మరియు హౌసింగ్ డిపార్ట్మెంట్ పిడి కూడా ఈ పీఎం జన్మన్ పథకం అమలుకు విస్తృతంగా కృషి చేస్తూ కీలక పాత్ర పోషిస్తున్న జిల్లా యంత్రాంగానికి కూడా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము మరియు గిరిజన సంఘం మర్రి కామయ్య అది మా జాతిలో సేవా సంఘం యూనిట్ కాస్ట్ పెంచమని రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒత్తిడి తీసుకువచ్చి ఈ అదనపు రుసుమును కేటాయించడానికి కృషిచేసిన సంఘాలకు కూడా ఆదివాసి పివిటిజి సమూహాల నుండి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము పేదవాడి మేలుకోరి ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు అన్నిటికంటే పీఎం జన్మన్ పథకం. నిమున జాతులకు విభిన్నమైన పథకం ఈ పథకం అమలు చేస్తున్నందుకు ఆదివాసి టివి టీజీ గిరిజనులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రుణపడి ఉంటామని తెలియజేస్తున్నాము మరియు ఆదివాసి గిరిజన తెగల నుండి అత్యధిక వెనుకబడిన తెగ ఏదైనా ఉన్నదంటే అది ఫివిటీజీ తెగ ఇటువంటి వెనుకబడిన తెగలకు ప్రభుత్వాలు చాలా సంక్షేమ పథకాలు అందిస్తున్నాయి కానీ గిరిజనులు బయట ప్రపంచంతో అనుసంధానం చేయాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద ఉన్నది ఈరోజు ఆదివాసి గిరిజనులు కొండలు మధ్య కోణాలు మధ్య పట్టణ ప్రాంతానికి దూరంగా ఈ నాగరిక సమాజంలో కూడా చిన్నచిన్న గూడేలు ఏర్పాటుకుని సరైనటువంటి మౌలిక సౌకర్యాలు లేకుండా జీవిస్తున్నటువంటి పరిస్థితి ఉంది కనుక ప్రత్యేకమైనటువంటి ఆదివాసి గిరిజన ప్రాంతంలో సంక్షేమం రహదారి సౌకర్యాలు మంచినీటి సౌకర్యాలు అన్ని కుటుంబాలకు పక్కా గృహాలు మంజూరు చేస్తూ అంగన్వాడి సెంటర్లు స్కూల్ లేనటువంటి గ్రామాల్లో స్కూలు మంజూరు చేసి ప్రతి ఆదివాసి గిరిజనులనుకవిద్యావంతులుగా తీర్చిదిద్దావలసిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదే జాతి అభివృద్ధి చెందేలా కృషి చేయాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉన్నది ఇవన్నీ కూడా ప్రభుత్వాలు అందిస్తూనే ఉన్నాయి కానీ కొన్ని మారుమూల గిరిజన గ్రామాల్లో విద్య అందడం లేదు వైద్యం అందడం లేదు రహదారి సౌకర్యం లేదు మంచినీటి సౌకర్యం లేదు ఇవన్నీ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది అలాగే భారత రాజ్యాంగం ద్వారా ఆదివాసులకు కొన్ని హక్కులు కల్పించబడ్డాయి ఆ హక్కులను ఆదివాసుల గిరిజన ప్రాంతంలో పూర్తిస్థాయిలో అమలయ్యే విధముగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలి భారత రాజ్యాంగం ద్వారా ఆదివాసి గిరిజనులకు రక్షక కవచంగా ఉన్నటువంటి చట్టాలు1/70 పేసా చట్టం విద్య హక్కు చట్టం అటవీ హక్కుల చట్టం సమాచార హక్కు చట్టం ఆదివాసి గిరిజన ప్రాంతంలో సక్రమంగా అమలయ్యే విధముగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పూర్తిస్థాయిలో అమలు జరిగే విధముగా ప్రభుత్వాలు కృషి చేయాలి మరియు ఆదివాసి గిరిజన ప్రాంతాల్లో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ రోడ్లు మంజూరైనప్పటికీ వాటికి సంబంధించిన అనుమతులు మంజూరు చేయడానికి నిరాకరిస్తోంది అంతేకాకుండా ఆదివాసీలు తమ నివసించడానికి చిన్న తరహా సహజ వనరులను కూడా వాడుకోవద్దని ఆంక్షలు పెడుతున్నది దీన్ని కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గమనించవలసిన అవసరం ఉన్నది అనుమతులను కాలయాపన చేయడం ద్వారా ఆదివాసి గిరిజన గ్రామాల్లో రోడ్డు సౌకర్యాలు లేకుండా ఎన్నెన్నో డోలిమౌతాలతో రోజురోజుకీ దర్శనమిస్తున్న పరిస్థితి చూస్తున్నాం ఈ విషయాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గమనించవలసిన అవసరత ఎంతైనా ఉన్నది మరియు భారత రాజ్యాంగంలో 5వ షెడ్యూల్ 6వ షెడ్యూల్ ప్రాంతాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కూడా ఉన్నది రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఆదివాసుల హక్కుల పట్ల ఆదివాసీల చట్టాల పట్ల అవగాహన లేకపోవడం వలన కూడా ఆదివాసి గిరిజనులకు నష్టం జరుగుతున్న పరిస్థితి చూస్తున్నాం మరియు గిరిజన గ్రామాల్లో గిరిజనుల ఓటు హక్కుతో ఎన్నిక కాబడిన అసెంబ్లీ సభ్యులు కావచ్చు పార్లమెంటు సభ్యులు కావచ్చు ఆదివాసి హక్కులకు భంగం కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నప్పుడు నోరు మెదపకపోవడం వలన కూడా ఆదివాసి గిరిజనులకు అన్యాయం జరుగుతోంది ఈరోజు గిరిజన ప్రాంత శాసనసభ్యులు తీరు చూస్తే బలహీనుల పక్షాన లేరు అన్నది తెలుస్తూ ఉంది తమ ఆదివాసీలను కంటికి రెప్పలా కాపాడవలసిన శాసనసభ్యులు పార్లమెంటు సభ్యులు తమ జాతి జాతిని చాటి చెప్పి తమ ప్రాంత అభివృద్ధి గురించి కృషి చేయవలసిన శాసనసభ్యులు తమ ఆదివాసి గిరిజనులకు అన్యాయం జరుగుతుంటే చోద్యం చూస్తున్న పరిస్థితి చూస్తున్నాం తమ అస్తిత్వాన్ని అధికార దాహంతో మైమరిచి భారత రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే విధంగా ఈరోజు ఆదివాసి ఎమ్మెల్యేలు ప్రవర్తిస్తున్న తీరును మేము మర్రి కామయ్య ఆదిమాజాతుల సేవా సంఘం నుండి భారతీయ హ్యూమన్ రైట్స్ జిల్లా ప్రెసిడెంట్ పి చిట్టిబాబు మర్రి కామయ్య ఆదిమాజాతుల సేవా సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కుడు అశోక్ తీవ్రంగాఖండిస్తున్నాం

# భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించాలి





- పరిశుభ్రత కార్యక్రమం గ్రామస్తులు కొనసాగించాలి
- గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి
- జోనల్ పత్యేక అధికారి మరియు వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి. రాజశేఖర్

**యలమంచిలి (అచ్చుతాపురం) పెన్ పవర్,మార్చి 15:** భవిష్యత్ తరాలు కలకాలం ఆరోగ్యంగా, సంతోషంగా జీవించేలా పరిశు భ్రమైన వాతావరణాన్ని వారికి అందించాలని జోనల్ పత్యేక అధికారి మరియు వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి. రాజశేఖర్ తెలిపారు.

స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ ఫ్రీ గ్రామంగా ప్రకటించిన అచ్చుతాపురం మండలం ఎం. జగన్నాధపురం గ్రామంలో నిర్వహించిన స్వచ్చత కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అధికారి గిరీషా పి. ఎస్., జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, శాసనసభ్యులు సుందరపు విజయకుమార్, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి లతో కలిసి పాల్గొన్నారు.

కార్యక్రమంలో ముందుగా గ్రామస్తులు, విద్యార్థులతో గ్రామంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం పూర్తిగా మానివేస్తామని, భవిష్యత్ లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదిస్తామని, గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంలో తీర్చిదిద్దుతామని ప్రతిజ్ఞ చేయించారు.

అనంతరం గ్రామంలో కాలువలలో పూడిక తీత, రోడ్లు శుభ్రంచేసే పనులలో పాల్గొన్నారు. కిరాణా షాపులు, కూరగాయలు దుకాణాలలో తనిఖీలు నిర్వహించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు వినియోగదారులకు ఇవ్వకూడదని, సంచులు తెచ్చుకోవలసినదిగా తెలపాలని సూచించారు. జూట్ సంచులకు ఇంటింటికి పంపిణీచేసి ఇకముందు గ్రామంలో సరుకులు తెచ్చుకొనుటకు సంచులను మాత్రమే వాడాలని అవగాహన కల్పించారు. ప్రజలకు తడి – పొడి చెత్త వేరుచేయడం పై అవగాహన కల్పించారు. కాలువలలో చెత్తను వేయవద్దని, తడిచెత్తను ఎప్పటికప్పుడు పంచాయతీ సిబ్బందికి అందించాలని, పొడిచెత్తను వారానికి ఒకసారి పంచాయతీ సిబ్బందికి అందించాలని తెలిపారు. సేంద్రీయ ఎరువులతో పండించిన కూరగాయల స్టాల్ సందర్శించి, సేంద్రీయ సాగుపై ప్రచారం, ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

గ్రామంలో అంగన్వాడి కేంద్రం సందర్శించి తనిఖీచేసారు. చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, సరుకులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారు నేర్చుకున్న పాఠాలు, మాటలు విని ఆనందం వ్యక్తంచేసారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మొక్కలు నాటారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి సంతృప్తివ్యక్తం చేసారు. భోజనాన్ని రుచికరంగా తయారుచేసిన భోజన నిర్వాహలను అభినందించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో అతిథులు పాల్గొని ప్రసంగించారు.

సమావేశంలో జోనల్ పత్యేక అధికారి మరియు వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి. రాజశేఖర్ మాట్లాడుతూ నెలలో మూడవ శనివారం ఒక థీం తో కార్యక్రమం చేపడుతున్నామని, ఈ రోజు థీం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం కావున గ్రామంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేదించాలని తెలిపారు. ముఖ్యమంత్రి వారి సందేశం ప్రకారం ఈ రోజు గ్రామంలో అవగాహన కల్పించుటకు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, పూడిక తీత, రోడ్లు శుభ్రం చేసే పనులలో పాల్గొనటం జరిగిందని, ఇదే స్ఫూర్తిని గ్రామస్తులు కొనసాగించి గ్రామాన్ని పరిశుభ్రంగా, ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. స్వచ్చత కార్యక్రమంలో గ్రామస్తులు భాగస్వాములు కావాలని తెలిపారు. శుభ్రతపై విద్యార్థులకు చిన్నతనం నుండే అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులే రాయబారులుగా గ్రామంలో ప్లాస్టిక్ వాడకుండా వారి కుటుంబాలలో, గ్రామస్తులలో మార్పు తీసుకువచ్చుటకు కృషిచేయాలని తెలిపారు. భవిష్యత్ తరాలకు చక్కని వాతావరణాన్ని అందించాలని కోరాలన్నారు. విద్యార్థినులు చక్కగా చదువుకోవాలని, జిల్లాలో ప్రస్తుతం పనిచేస్తున్న జిల్లా కలెక్టరు, జాయింటు కలెక్టరు వంటి మహిళా అధికారులను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ విద్యార్థులే గ్రామంలో అధికారుల తరపున తల్లిదండ్రులకు తెలియజేసి, ప్లాస్టిక్ వినియోగించకుండా చూడాలన్నారు. కాలువలలో ప్లాస్టిక్ వస్తువులు, చెత్తవేయకూడదని సూచించారు. చెత్తను కాలువలలో వేయడంద్వారా కాలువలు పూడికపోయి దోమలు వృద్ధి చెందుతాయని, వాటి ద్వారా జ్వరాలు, మంచినీయ కలుషితమై వ్యాదులు వస్తాయన్నారు. ఆరోగ్యం బాగుండక పోతే శారీరకంగా, ఆర్థికంగా నష్టపోతామని, కావున ప్రతి ఒక్కరు వారి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్లాస్టిక్ నకు ప్రత్యామ్నాయ వస్తువులు వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు జూట్ లేదా గుడ్డసంచులను వినియోగించుకోవడం ద్వారా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిరోదించవచ్చునని తెలిపారు. ప్లాస్టిక్ మూలంగా గాలి,నీరు,మట్టి కలుషితమవుతున్నాయని, దాని వలన భవిష్యత్ తరాలైన మన వారసులు యిబ్బందులు పడతారన్నారు. ప్రతి ఒక్కరికి తడిచెత్త %-% పొడి చెత్తపై అనగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థులను చెత్తనుండి సంపద తయారీ కేంద్రాలకు తీసుకువెళ్లి, వర్మికంపోస్టు ప్రక్రియపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు స్మార్ట్ ఫోన్ చూడకూడదని సూచించారు. దానివలన సమయం వృదా అవుతుందని, తెలివితేటలు తగ్గిపోతాయని తెలిపారు. ఆడపిల్లలు చక్కగా చదువుకొని ఉద్యోగాలు చేయాలని, వారికి కావలసిన డబ్బుల కొరకు ఎవరిపై ఆధారపడకుండా వారే సంపాదించుకోనేలా ఎదగాలన్నారు.

శాసనసభ్యులు సుందరపు విజయ కుమార్ మాట్లాడుతూ గ్రామస్తులందరు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించుకోవాలని, తడి పొడి చెత్తను పంచాయతీ సిబ్బందికి వేరు చేసి అందించాలన్నారు. చెత్తను వేరుచేయడానికి అవసరమైన డస్ట్ బిన్ లను ఇంటింటికి సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు.

అనంతరం గ్రామ శివారులో గల సంపద తయారీ కేంద్రాన్ని విద్యార్థులతో కలిసి సందర్శించారు. వర్మికంపోస్టు తయారీ ప్రక్రియలో పాల్గొన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అధికారి గిరీషా పి. ఎస్., జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, రెవిన్యూ డివిజనల్ అధికారి షేక్ ఆయిషా, జిల్లా గ్రామీణాభివృది సంస్థ ప్రోజెక్టు డెరెక్టరు కె. శచీదేవి, జిల్లా పంచాయతీ రిసోర్స్ సెంటరు జిల్లా కో ఆర్డినేటరు ఇ. నాగలక్ష్మి, మహిళా,శిశు సంక్షేమశాఖ ప్రోజెక్టు డైరెక్టరు కె. అనంతలక్ష్మి , జిల్లా పంచాయతీ అధికారి ఆర్. శిరీషా రాణి, గ్రామ సర్పంచ్ కె. బుల్లెమ్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# పెండింగ్ ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేయుటకు చర్యలు.

- ప్రత్యేక అధికారి బి. రాజశేఖర్.

**యలమంచిలి (అచ్చుతాపురం) పెన్ పవర్,మార్చి 15:** జిల్లాలో అభివృద్ధికి, పెండింగు ప్రోజెక్టులు పూర్తిచేయుటకు కృషిచేస్తానని జోనల్ పత్యేక అధికారి మరియు వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి. రాజశేఖర్ తెలిపారు. స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఎపిఐఐసి అచ్చుతాపురం లో నిర్వహించిన స్వచ్చత కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అధికారి గిరీషా పి. ఎస్., జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, శాసనసభ్యులు సుందరపు విజయకుమార్, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి లతో కలిసి పాల్గొన్నారు.

కార్యక్రమంలో భాగంగా వివిధ కంపెనీల కార్మికులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు.

అనంతరం ఎపిఐఐసి కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధికి సంబంధించిన ముఖ్యమైన శాఖలపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో జరుగుతున్న ప్రోజెక్టులు వివరాలను జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ వివరించారు. ముందుగా జిల్లా వివరాలు తెలిపిన తరువాత, రెవన్యూ, పి.జి.ఆర్.ఎస్, ఎపిఐఐసి, గ్రామపంచాయతీ, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటిసరఫరా, రోడ్లు భవనాలు శాఖల ద్వారా చేపడుతున్న పనుల వివరాలను అధికారులు తెలియజేసారు.

సమావేశంలో జోనల్ పత్యేక అధికారి మరియు వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి. రాజశేఖర్ మాట్లాడుతూ వేసవిలో మంచినీటి ఎద్దడి రాకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ప్రోజెక్టులకు సంబంధించి సమస్యలను తెలియజేస్తే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. ప్రభుత్వ పథకాలను అధికారులు సక్రమంగా అమలు చేసి జిల్లా అభివృద్ధికి కృషిచేయాలని తెలిపారు. పండ్లతోటల పెంపకానికి జిల్లాలో అధిక ప్రోత్సాహాన్ని అందించి సాగును పెంచాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అధికారి గిరీషా పి.ఎస్., జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, ఆర్ డి ఒ షేక్ ఆయిషా, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ సీతారామ ఆలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న కర్రి సాయికృష్ణ



**యలమంచిలి పెన్ పవర్,మార్చ్ 15:** నియోజకవర్గం, మునగపాక మండలం, మునగపాక గ్రామం అంబేద్కర్ కాలనీలో శ్రీశ్రీశ్రీ సీతారామా ఆలయం పునః నిర్మాణ చర విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు పెంటకోట విజయ్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దాడి శివ, పెంటకోట శ్రీరామ్ మూర్తి, విల్లూరి నర్సింగరావు, కాండ్రేగుల పరదేశి నాయుడు, సూరిశెట్టి దుర్గినాయుడు,విల్లూరి సాయిరాం, బీలా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు..

# స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ - "స్వచ్ఛ విశాఖ"







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, మార్చి 15. :**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు వి ఏం ర్ డి ఎ లో ప్రతి 3వ శనివారం నిర్వహిస్తున్న “”స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ – స్వచ్ఛ విశాఖ” కార్యక్రమంలో భాగంగావి ఏం ర్ డి ఎ పార్క్ లో ఛైర్పర్సన్ ఏం వి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమీషనర్ కె .ఎస్ విశ్వనాధన్. గాయత్రి విద్యా పరిషత్తు స్కూల్ విద్యార్థినులతో కలిసి ప్రారం భించి ఏం జి.ఏం.లాన్-1 దరి బీచ్ నందు చెత్త, చెదరం మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి శుభ్రపరచిన తదుపరి ఛైర్పర్సన్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లో భాగముగా పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా మన ఆరోగ్యం చక్కగా ఉంటుందని, ఈ కార్యక్రమ ము నిరంతరం కొనసాగే ప్రక్రియ అని, ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైనంత వరకు నిషేధించి భావితరాల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చెయ్యాలని కోరారు. తదుపరి మెట్రోపాలిటన్ కమీషనర్ విద్యార్థి నిలు మరియు ఉద్యోగులతో ప్రతిజ్ఞ చెయ్యిం చిన అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా స్వచ్ఛత మరియు శుభ్రతను పాటించాలని, అనవసరమైన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించే విధంగా ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి మెట్రోపాలిటన్ కమీషనర్ కె.ఎస్.విశ్వనాధన్,సూచించారు.

ఈ కార్యక్రమంలో సంయుక్త కమీషనర్ రమేష్, స్థానిక కార్పొరేటర్ తెడ్డు నూకరత్నం, కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, కార్యనిర్వాహక ఇంజినీర్ భవానీశంకర్, ముఖ్య గణాంకాధికారి హరిప్రసాద్, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ శివానీ, అధికారులు, సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

# నవనగరాల నిర్మాణాల పూజకు మోడీ



**అమరావతి, మార్చి 15, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఓవైపు పోలవరం, రెండోవైపు అమరావతిని పరుగులు పెట్టించే పనిలో ఉంది. కేంద్రంలోని ప్రభుత్వ సహకారంతో నిధులకు కొరత లేకుండా చూసుకుంటూ గతంలో చేసిన తప్పిదాలు జరగకుండా జాగ్రత్తపడుతోంది. ఇప్పటికే ఫైనలైజ్ అయిన నిర్మాణాలు పూర్తి చేసేందుకు సిద్ధమైంది.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేసింది కూటమి ప్రభుత్వం. అధికారంలోకి వచ్చిన వెంటనే అక్కడ పేరుకుపోయిన చెత్తను తొలగించింది. ఇప్పుడు వివిధ దశల్లో ఆగిపోయిన నిర్మాణాలూ పూర్తి చేసేందుకు టెండర్లు పిలిచింది. గతంలో వివిధ సంస్థలకు కేటాయించిన టెండర్లను రద్దు చేసి మళ్లీ టెండర్లు పిలించింది. వాటిని ఫైనలైజ్ చేసింది. అమరావతి నిర్మాణంలో భాగంగా సగంలో ఆగిపోయిన బిల్డింగ్స్‌ను పూర్తి చేస్తూనే కొత్త నిర్మాణ పనులు చేపట్టనుంది. అందులో భాగంగా నవ నగరాల శంకుస్థాపనకు ముహూర్తం ఖరారు చేయబోతోంది. దీనికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించబోతోంది. ఆయన ఇచ్చే షెడ్యూల్ ఆధారంగా ముహూర్తం ఖరారు చేయనున్నారు. నవనగరాల శంకుస్థానకు ఏప్రిల్ 15 నుంచి 20 మధ్య ప్రధానమంత్రి రానున్నారు. ఇంకా షెడ్యూల్ ఫైనల్ కాలేదు. ఒకసారి పీఎవో నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ విషయాన్ని ప్రకటించనుంది. ఇప్పటికే ఈ విషయం గురించి చంద్రబాబు చూచాయిగా చెప్పారు. ఏపీలో కూటమి ప్రభుత్వం రాజధాని అమరావతి పునర్నిర్మాణాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. క్యాపిటల్ సిటీలో నవ నగరాల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం త్వరలోనే జరగనుంది. అయితే ఈ కార్యక్రమాన్ని ప్రధాని మోదీ చేతుల మీదుగా నిర్వహించాని ఏపీ సర్కార్ ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. అయితే ఇందులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ.. ఏప్రిల్ 15 నుంచి 20 తేదీల మధ్య అమరావతికి వచ్చే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మొదటిదశలో రాజధానిలో నిర్మాణాల కోసం, మౌలకి సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర సర్కార్ రూ.64,721 కోట్లు ఖర్చు చేయనుంది. ఇప్పటికే రూ.37,702 కోట్ల పనులకు టెండర్లు ఖరారు చేసింది. అయితే ఈ నిర్మాణ పనులను మిషన్ మోడ్‌లో చేపట్టేలా ప్రణాళికలు రెడీ చేస్తోంది. మార్చి 17న రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనుంది.అయితే ఈ సమావేశంలో వీటికి ఆమోదం లభించిన తర్వాత కాంట్రాక్ట్ ఏజెన్సీలకు అగ్రిమెంట్ లెటర్లు జారీ చేయనుంది. వర్క్ ఆర్డర్లు జారీ కాగానే ఏజెన్సీలు పనులు ప్రారంభించనున్నాయి. ఇదిలాఉండగా 2014లో చంద్రబాబు ఏపీకీ సీఎం అయినప్పుడు ఏపీ రాజధానిగా అమరావతిని నిర్ణయించిన సంగతి తెలిసిందే. కానీ వాటి పనులు మధ్యలోనే ఆగిపోయాయి. 2019లో వైసీపీ అధికారంలోకి రావడంతో అమరావతిలో పనులు ఆగిపోయాయి. అప్పటి సీఎం జగన్ మూడు రాజధానుల ప్రస్తావన తీసుకురావడంతో రాజధాని నిర్మాణానికి అడుగులు పడలేదు. చివరికి 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్లీ రాజధానిగా అమరావతినే నిర్ణయించారు. దీంతో అక్కడ పనులు పునఃప్రారంభమయ్యాయి.

అమరావతికి పునాది రాయి వేసింది మోదీ అని తర్వాత దశల్లో కూడా ఆయన సహాకరం, ఆశీస్సులతోనే నిర్మాణాలు పూర్తి అవుతాయని అసెంబ్లీలోనే ప్రకటించారు. నిర్మాణ పనులకు సంబంధించిన కాంట్రాక్ట సంస్థలకు పనులు అప్పగించే ప్రక్రియకు ఆమోదం తెలపనున్నారు. అనంతరం టెండర్లు దక్కించుకున్న సంస్థలకు పనులు ఇస్తూ ఆదేశాలు జారీ చేస్తారు. వారికి లెటర్లు పంపిస్తారు. అనంతరం అమరావతిలో మౌలిక సదుపాయాల కల్పన, ఇతర నిర్మాణ పనులు ఊపందుకోనున్నాయి.

# విజయసాయిరెడ్డి భవిష్యత్ పక్కా ప్లాన్...



**విజయవాడ, మార్చి 15, పెన్ పవర్**

వైసీపీలో పడిన అవమానాలకు ప్రతీకారం తీర్చుకునేందుకు మాజీ ఎంపీ సాయిరెడ్డి తహతహలాడుతున్నట్టు తెలుస్తోంది. నాలుగున్నరేళ్లుగా తనలో దాచుకున్న అసంతృప్తి, ఆ పార్టీ అధ్యక్షుడితో ట పడిన అవమానాలకు బదులు తీర్చుకునే క్రమంలోనే తాజా రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నట్టు తెలుస్తోంది.సాయిరెడ్డి ప్రదర్శిస్తున్న దూకుడు వెనుక జగన్ ప్రత్యర్థుల అండదండలు ఉన్నాయనే అనుమానం వైసీపీలో ఉంది. సాయిరెడ్డి డైరెక్ట్ అటాక్ నేపథ్యంలో ముమ్మందుజరిగే పరిణమాలపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.చార్టర్డ్ అకౌంటెంట్‌గా కెరీర్ ప్రారంభించిన విజయ సాయిరెడ్డి... వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ క్రమంలో జగన్‌తో పాటు కేసులు, జైలు జీవితాన్ని కూడా అనుభవించారు. వైసీపీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీలో జగన్ తర్వాత స్థానం తనదేనని భావించారు.వైసీపీలో సాయిరెడ్డి అంతులేని అధికారాన్ని, హోదాను అనుభవించారు. ఎంత వేగంగా వైసీపీలో ఎదిగారో అంతే వేగంగా వైసీపీలో ఆయన ప్రభావాన్ని కోల్పోయారు. వైసీపీలో జగన్ స్థానాన్ని కుదిస్తూ చివరకు పార్టీని వీడే వరకు పరిణామాలు నడిచాయి. ఈ క్రమంలో ఎవరి వాదన కరెక్ట్ అనే దానిపై కూడా భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. పదవి, అధికారం అనుభవించి తన దారి తాను చూసుకున్నారనే విమర్శలతో పాటు ఆత్మాభిమానం కోసం వెళ్లిపోయారనే వాదన కూడా ఉంది.2024 ఓటమికి ముందు జరిగిన పరిణామాలతో మనస్తాపం చెందిన సాయిరెడ్డి అదను కోసం ఎదురు చూసినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో స్వీయ రాజకీయ భవిష్యత్తు కోసం జాగ్రత్త పడినట్టు తెలుస్తోంది. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో జగన్‌కు ఎదురు తిరిగితే జరిగే పరిణామాలను ఊహించే ఆయన తన టైమ్ కోసం ఎదురు చూసినట్టు సన్నిహితులు చెబుతున్నారు. ఈ క్రమంలో గత జూన్‌లో వైసీపీ ఓటమి తర్వాత సాయిరెడ్డి తన దారి తాను చూసుకోవడం ప్రారంభించారు.వైసీపీలో రెండు సార్లు రాజ్యసభకు అవకాశం కల్పించినా ఆ పార్టీలో కొనసాగడం అనవసరం అనే భావనకు రావడం వెనుక చాలా కారణాలు ఉన్నట్టు సాయిరెడ్డి సన్నిహతులు చెబుతున్నారు. వైసీపీ అధికారంలో ఉండగా కీలక విషయాలపై సాయిరెడ్డి ప్రమేయాన్ని, ప్రాధాన్యతను తగ్గించడం, అధికారుల ఎదుట చులకన చేయడం, సాయిరెడ్డి బాధ్యతలు చెవిరెడ్డి నిర్వహిస్తారని ఐఏఎస్ అధికారులకు నేరుగా స్పష్టం చేయడం వంటి అంశాలతో జగన్‌తో దూరం పెరిగినట్టు తెలుస్తోంది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు వెలుగులోకి వచ్చిన ఢిల్లీ లిక్కర్ స్కామ్, సౌత్ గ్రూప్ పరిణామాలతో జగన్ - సాయిరెడ్డి మధ్య దూరం మరింత పెరిగినట్టు తెలుస్తోంది. సౌత్ గ్రూప్ వ్యవహారంలో సాయిరెడ్డి సమీప బంధువు శరత్ చంద్రారెడ్డి అరెస్ట్ కావడం వైసీపీ అధినేత జగన్‌ను చికాకు పెట్టినట్టు తెలుస్తోంది. మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కామ్ వ్యవహారంలో జరిగిన పరిణామాలతో సాయిరెడ్డి ప్రమేయం ఉందంటూ జరిగిన ప్రచారం ఆయన్ని మనస్తాపానికి గురి చేసిందనే వాదన కూడా ఉంది. ఈ క్రమంలో ఇటీవల రాజ్ కసిరెడ్డి పేరును నేరుగా సాయిరెడ్డి బయటపెట్టారు. ఈ మొత్తం పరిణామాలు ఆర్థిక లావాదేవీలతో ముడిపడినవి కావడంతో సాయిరెడ్డి-జగన్ మధ్య విభేదాలు తీవ్రమైనట్టు తెలుస్తోంది.నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్టీని వీడటం వెనుక సాయిరెడ్డి ప్రోత్సాహం ఉందంటూ ఆయన వ్యతిరేక వర్గం తాడేపల్లిలో విస్తృతంగా ప్రచారం చేసింది. సాయిరెడ్డి లోక్‌సభకు వెళితే ఆ స్థానంలో మరొకర్ని నియమించుకోవచ్చని భావించారు. నిజానికి సాయిరెడ్డికి లోక్‌సభకు వెళ్లడం ఇష్టం లేదు. రెండు విడతల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి దగ్గర కావడానికి ఆయన రాజ్యసభ పదవి ఉపయోగపడింది. రాజ్యసభలో బీజేపీకి తగినంత బలం లేకపోవడం కూడా ఇందుకు కారణమైంది. బలవంతంగా లోక్‌సభకు పంపే ప్రయత్నాలు చేయడంతో వైసీపీని వీడాలనే భావన బలపడినట్టు తెలుస్తోంది.సాయిరెడ్డి ధిక్కార స్వరం వెనుక పూర్తి స్థాయి రాజకీయ అండదండలు ఆశీస్సులు ఉన్నట్టు తెలుస్తోంది. ఆయన రాజకీయ భవిష్యత్తుకు ఢిల్లీ స్థాయిలో భరోసా లభించిన తర్వాతే ఆయన స్వరంలో మార్పు వచ్చినట్టు తెలుస్తోంది. వైసీపీని వీడాలని నిర్ణయించుకున్న తర్వాత కేంద్రంలోని బీజేపీ పెద్దలతో సంప్రదింపులు కూడా జరిపినట్టు ప్రచారం జరుగుతోంది. ఏపీలో ఎన్డీఏ కూటమి ఏర్పడటంతో సాయిరెడ్డి చేరికు చిక్కులు ఏర్పడినట్టు తెలుస్తోందిఈ క్రమంలోనే కాకినాడ సీ పోర్ట్ వ్యవహారంలో సాయిరెడ్డిపై కేసు నమోదైంది. తన పేరును ఇరికించడం వెనుక కుట్ర ఉందని సాయిరెడ్డి అనుమానిస్తున్నారు. దీంతో నేరుగా జగన్ సోదరుడు విక్రాంత్ రెడ్డి పేరును తెరపైకి తెచ్చారు. వైవీ సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్ రెడ్డి పేరుతో పాటు లిక్కర్ స్కామ్‌లో రాజ్ కసిరెడ్డి పేరును కూడా ప్రస్తావించారు. ఇదంతా యాధృచ్ఛికంగా జరిగింది కాకపోవచ్చనే సందేహాలు ఉన్నాయి.సాయిరెడ్డి నేరుగా కొన్ని పేర్లను ప్రస్తావించడం భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు సంకేతాలనే అనుమానాలు కూడా ఉన్నాయి. ఇప్పటికే ఆయనకు గవర్నర్ పదవి గ్యారంటీ అనే ప్రచారం ఢిల్లీలో జరుగుతోంది. ఇటీవల ఉపరాష్ట్ర పతి హైదరాబాద్ పర్యటనకు వచ్చినపుడు సాయిరెడ్డి అక్కడ ప్రత్యక్షం అయ్యారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించినా నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గానే ఉంటున్నారు.అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డిపై విమర్శలు చేయడం ద్వారా సాయిరెడ్డి ఆ పార్టీ ముద్ర నుంచి బయటపడే ప్రయత్నాలు చేస్తున్నారనే వాదన కూడా ఉంది. ఆయన ఏ పార్టీలో చేరాలన్నా మొదట వైసీపీ ముద్ర నుంచి వదిలించుకోవాలనే కండిషన్‌తోనే తాజా పరిణామాలు జరుగుతున్నట్టు సమాచారం. తన తర్వాత తన కుటుంబ సభ్యులకు పొలిటికల్ కెరీర్ అందించే క్రమంలోనే సాయిరెడ్డి వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారనే ప్రచారం ఉంది.

# అర్ధరాత్రి గోవుల అపహరణ

**గూడూరు రెండో పట్టణ పోలీసు స్టేషన్ లో వరుస ఫిర్యాదులు**

**గుడూరు:** పెన్ పవర్ తిరుపతి జిల్లా గూడూరులో గోవులు మాయం మిస్టరీగా మారింది. వరుస ఘటనలతో "పుష్ప" స్మగ్లింగ్ ను తలపించేలా నెంబరు ప్లేట్ లేని రక రకాల వాహనాల్లో గోవులను స్మగ్లింగ్ చేయడం తిరుపతి జిల్లా గూడూరులో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గత 20 రోజులుగా సుమారు 150కి పైగా, కోటి రూపాయల విలువైన గోవులు మాయం అయినట్లు అంచనా. ఇక్కడ మాయమవుతున్న గోవులు సముద్ర మార్గంలో విదేశాలకు అక్రమంగా ఎగుమతి అవుతున్నాయా..? అనే అనుమానాలు లేకపోలేదు. భారతీయ జీవన విధానంలో భాగమైన గోవులను అంతం చేసేందుకు రెండు, మూడు ముఠాలుగా ఏర్పడి గోవులకు మత్తు ఇచ్చి వాటిని ప్యాసింజర్, ట్రక్ లలో ఎక్కించి అర్ధరాత్రి వేళ అక్రమంగా తరలించుకు వెళుతున్నట్లు సిసి కెమెరాల్లో రికార్డయిన వీడియోల్లో కనిపిస్తోంది. గూడూరు నిమ్మ మార్కెట్లో ఎద్దుల బండ్లు వద్ద కట్టి ఉంచిన ఎద్దుల అపహరణతో మొదలు పెట్టిన పర్వం నేటికీ కొనసాగుతోంది. గోవుల అదృశ్యం పై గూడూరు రెండో పట్టణ పోలీసు స్టేషన్ లో సుబ్బారెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సిసి పుటేజీలను పరిశీలించిన పోలీసులు ఆశ్చర్యానికి లోనవుతున్నారు. ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున గోవులను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. జాతీయ రహదారిపై భూదనం టోల్ ప్లాజా వద్ద సిసి పుటేజీల పరిశీలించారు. గూడూరు శివారు ప్రాంతాల్లో గోవధ ఏమైనా జరుగుతుందా అనే కోణంలో పోలీసు దర్యాప్తు సాగుతుంది.

# ఖజానా నిల్? బిల్లులు ఫుల్?

**విజయవాడ, మార్చి 15, పెన్ పవర్**ఆంధ్రప్రదేశ్‌లో కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు వ్యవహారంపై ఆర్థిక శాఖతో తలెత్తిన వివాదం నేపథ్యంలో పలు అంశాలు తెరపైకి వచ్చాయి. బిల్లుల చెల్లింపుపై ఫస్ట్ ఇన్ ఫస్ట్ ఔట్ విధానం అమలు చేయాలని కాంట్రాక్టర్లు మొదట్నుంచి డిమాండ్ చేస్తున్నారు.సీఎఫ్ఎంఎస్ విధానంలో అమలు చేస్తున్న విధానాల్లో లోపాలను కాంట్రాక్టర్లు ఎత్తి చూపుతుంటే తమ చేతుల్లో ఏముందని అధికారులు నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా దాదాపు 7వేల మంది కాంట్రాక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి దాదాపు రూ.3వేల కోట్ల రుపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. మార్చి నెలాఖరులోగా బ్యాంకు రుణాలను రీ షెడ్యూల్ చేయడం కోసం బకాయిల్లో కొంత మేరకు విడుదల చేయాలని కాంట్రాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు.ఏపీలో కాంట్రాక్టర్లు చేపట్టిన హై ఇంపాక్ట్ పనులు, డిజాస్టర్ మేనేజ్మెంట్ పనులు, పోలవరం పునరావాస కాలనీల నిర్మాణం, పీహెచ్‌సీల నిర్మాణం, తాగునీటి పైప్‌లైన్ల నిర్మాణం, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులు, కాల్వల మరమ్మతులు ఉన్నాయి. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్ల నిర్మాణం, మరమ్మతులు, హౌసింగ్, డ్రైనేజీ వంటి పనులు కూడా చేశారు.గత ఐదేళ్లలో చేపట్టిన పనులతో పాటు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 9 నెలలుగా చేపట్టిన పనులకు సంబంధించి బిల్లులు కూడా భారీగా బకాయి పడ్డారు. నియోజక వర్గాల్లో అత్యవసరం చేపట్టాల్సిన పనుల్ని స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రుల సిఫార్సులతో ఆగమేఘాలపై పనులు అప్పగించి పూర్తి చేయించారు.బిల్లుల చెల్లింపు వ్యవహారంలో గత ఐదేళ్లుగా కొత్త పద్ధతులు మొదలయ్యాయి. ముందు పూర్తి చేసిన పనులకు ముందుగా చెల్లించే విధానానికి తిలోదకాలు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అదే పద్ధతి అనుసరిస్తున్నారు. బడా కాంట్రాక్టు సంస్థలకు మాత్రమే చెల్లింపులు చేస్తూ చిన్నాచితక కాంట్రాక్టర్లను వదిలేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎల్వోసిల నుంచి చెల్లింపుల వరకు కొందరికే ప్రాధాన్యత ఇవ్వడంపై కాంట్రాక్టర్లలో అసహనం నెలకొంది.ఈ క్రమంలో రాయలసీమలోని చిత్తూరు, కడప, పులివెందులలో చేసిన పనులకు బిల్లులు చెల్లించడం వెలుగు చూసింది. అయా ప్రాంతాల్లో చేపట్టిన పనుల్ని క్యాపిటల్ హెడ్స్ నుంచి నిధులు కేటాయించడంతో ప్రభుత్వం మారినా వాటికి నిధుల కొరత లేకుండా చెల్లింపులు జరిగిపోయినట్టు కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. మరోవైపు ఆర్థిక శాఖ బాధ్యులు సూచించిన వారికి మాత్రమే చెల్లింపులు జరిగాయని, గత ప్రభుత్వంలో నష్టపోయినట్టే ఇప్పుడు కూడా చిన్న కాంట్రాక్టర్లు రోడ్డున పడుతున్నారని చెబుతున్నారు. కాంట్రాక్టర్లకు ఏప్రిల్ వరకు బిల్లులు చెల్లించలేమని ఆర్థిక శాఖ అధికారులు తేల్చి చెప్పడం కాంట్రాక్టర్లను ఆందోళనకు గురి చేస్తోంది. అధికారుల వాదన మాత్రం మరోలా ఉంది. బిల్లుల చెల్లింపు ప్రాధాన్యతలు ప్రభుత్వమే నిర్ణయిస్తుందని ఇందులో ఆర్థిక శాఖ పాత్ర నామమాత్రంగా ఉందని చెబుతున్నారు. బిల్లుల చెల్లింపు కోరుతూ ఆర్థిక శాఖకు కాంట్రాక్టర్లు వచ్చినపుడు కూడా ప్రభుత్వ పెద్దలను సంప్రదించాలని సెక్రటరీ సూచించినట్టు చెబుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రస్తుత ఆర్థిక స్థితి బిల్లులకు చెల్లింపుకు అనువుగా లేదని,ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపు, తప్పనిసరిగా అమలు చేయాల్సిన పథకాలకు అతి కష్టమ్మీద నిధులు సమీకరిస్తున్నట్టు వివరించినట్టు చెబుతున్నారు. కాంట్రాక్టర్ల సమస్యపై అధికారులకు సానుభూతి ఉన్నా ఖజానా ఉన్న పరిస్థితుల్లో చెల్లింపులపై సొంతంగా నిర్ణయాలు తీసుకునే పరిస్థితి లేదని ఏపీ ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి.కొందరికే చెల్లింపులు జరుగుతున్నాయనే ఆరోపణల్ని కూడా ఆర్థిక శాక వర్గాలు తోసిపుచ్చాయి. ప్రాధాన్యత క్రమంలో అందరికి పెండింగ్ బిల్లుల్ని క్లియర్ చేస్తున్నట్టు చెప్పారు. 2014-19 మధ్య కాలంలో పెండింగ్ ఉన్న బిల్లుల్ని ఇప్పుడు క్లియర్ చేస్తున్నట్టు తెలిపారు. బిల్లులు ఎవరికి చెల్లించాలనే నిర్ణయం అధికారుల వద్ద ఉండదనే సంగతి కాంట్రాక్టర్లకు కూడా తెలుసని, ప్రభుత్వంతోనే ఈ వ్యవహారాన్ని తేల్చుకోవాలని సూచిస్తున్నారు.

# ఏపీలో ఫేక్ పెన్షన్ల గుట్టు

**నెల్లూరు, మార్చి 15, పెన్ పవర్** ఏపీలో ఫేక్ పెన్షన్ల గుట్టు వీడుతోంది. గత కొన్ని నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగుల పెన్షన్ల తనిఖీలు జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వికలాంగులకు వైకల్యాన్ని బట్టి గరిష్టంగా రూ.15వేల వరకు పెన్షన్లు చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో నకిలీ పత్రాలతో పెన్షన్లు పొందుతున్నారనే అభియోగాలపై ఆరోపణలు రావడంతో వికలాంగుల పెన్షన్లను తనిఖీ చేపట్టారు. ఇప్పటి వరకు పూర్తైన తనిఖీల్లో వేల సంఖ్యలో అక్రమార్కులు బయట పడ్డారు.వైకల్యం లేకున్నా అడ్డదారిలో ధృవీకరణ పత్రాలను సంపాదించి పెన్షన్లు పొందుతున్న వారి గుట్టు రట్టవుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన తనిఖీలలో వేలాదిమంది అక్రమార్కులు పొందుతున్నట్టు గుర్తించారు. రూ.6వేలు, రూ.15వేల పెన్షన్లు పొందే వారిలో అనర్హులను గుర్తించి వారి పెన్షన్లను తొలగించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.రాష్ట్రంలో రూ.15వేల పెన్షన్లు పొందుతున్న 25వేల మందిలో 19వేల మందిని ఇప్పటికే సమగ్రంగా తనిఖీ చేశారు. వాటిలో ఉన్న వివరాల ఆధారంగా 3వేల మందికి రూ.15వేల పెన్షన్లకు అనర్హులుగా గుర్తించారు. ప్రకాశం జిల్లాలో స్వల్ప వైకల్యం ఉన్న 300మందికి రూ.15వేల పెన్షన్లు చెల్లిస్తున్నారు. 19వేలమందిలో దాదాపు 10వేల మందికి రూ.6వేల పెన్షన్ పొందడానికి మాత్రమే వైకల్యాన్ని గుర్తించారు. గరిష్ట పెన్షన్ పొందుతున్న వారిలో ఇప్పటికే 24వేల మందికి వైద్య పరీక్షలు పూర్తి చేశారు.మరోవైపు రాష్ట్రంలో 7.96లక్షల మంది ప్రస్తుతం రూ.6వేల పెన్షన్ పొందుతున్నారు. వీరిలో2లక్షల మందికి వైద్య పరీక్షలు పూర్తి చేసి లక్షన్నర మంది సమాచారాన్ని ఆన్‌లైన్ చేశారు. వారిలో స్వల్ప వైకల్యం, వైకల్యం లేకున్నా 40వేల మంది పెన్షన్లు పొందుతున్నట్టు గుర్తించారు.రాష్ట్రంలో గత ఐదేళ్లలో వృద్ధాప్య, వితంతు పెన్షన్లతో వికలాంగుల పెన్షన్లలో భారీ ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నాయి. వృద్ధాప్య పెన్షన్ రూ.4వేల చెల్లిస్తుండగా దివ్యాంగులకు సగటున దివ్యాంగులకు గరిష్టంగా రూ.15వేలు చెల్లిస్తుండటంతో పెద్ద ఎత్తున అనర్హులను పెన్షన్లలో చేర్చారు. పెన్షన్ల కోసం కూటమి ప్రభుత్వం ప్రతి నెల రూ.3వేల కోట్లను ఖర్చు చేస్తోంది.మరోవైపు ఏపీలో ప్రతి నెలల దాదాపు 63లక్షల మందికి రకరకాల పెన్షన్లను చెల్లిస్తున్నారు. రాష్ట్రంలోని మొత్తం కుటుంబాల్లో 90శాతం మందికి తెల్ల రేషన్ కార్డులను మంజూరు చేశారు. రైస్ కార్డుల ప్రతిపాదికన ప్రతి కుటుంబంలో వృద్ధాప్య, వితంతు పెన్షన్లను మంజూరు చేశారు. ఈ క్రమంలో అడ్డదారిలో పెన్షన్లను దక్కించుకున్న వారి సంఖ్య లక్షల్లో ఉంది. రాజకీయ సిఫార్సులు, సిబ్బంది అవినీతితో అర్హత లేకున్నా పెన్షన్లను ఎడాపెడా ఇచ్చేశారు. అనర్హులను గుర్తించే విషయంలో రాజకీయ విమర్శలకు ప్రభుత్వం వెనుకంజ వేస్తోంది.

# అందరిని దూరం చేసుకుంటున్నారే...

**ఒంగోలు, మార్చి 15, పెన్ పవర్** వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు దగ్గర వాళ్లంతా దూరమవుతున్నారు. నా అనే వాళ్లు ఎవరూ ఆయన వద్ద ఉండకుండా పోతున్నారు. అయిన వాళ్లే శత్రువులుగా మారుతున్నారు. జగన్ కు అధికార పక్షం కంటే ఇప్పుడు స్వపక్షమే పెద్ద ఇబ్బందిగా మారింది. అసలు ఎందుకీ పరిస్థితి? జగన్ లో లోపమా? లేక పక్కన ఉన్న వాళ్లు పక్కదోవ పట్టిస్తున్నారా? ఐఏఎస్ లు కావచ్చు.. సొంత మనుషులు కావచ్చు. ఎవరైనా చెప్పిన మాటలను విని తనను కష్టకాలంలో ఆదుకున్న వారిని దూరం చేసుకుంటే ఎవరికి నష్టమన్నది జగన్ ఆలోచిస్తున్నారా? లేదా? అని అనిపిస్తుంది. ఎందుకంటే 2019 ఎన్నికల తర్వాత నుంచే ఈ రకమైన పరిస్థితిని జగన్ ఎదుర్కొంటున్నారు. సాధారణంగా రాజకీయ నేతలు కుటుంబ సభ్యులపై ఆధారపడతారు. అందరినీ కలుపుకుని వెళ్లాలని ప్రయత్నిస్తారు. వారికి పదవులు ఇచ్చో.. మరొక రూపంలోసాయం అందించో.. తనకు వ్యతిరేకంగా మారకుండా చేసుకుంటారు. చంద్రబాబు నాయుడును చూసైనా నేర్చుకోకపోతే ఎట్లా? ఎన్టీఆర్ ను దించేసి పార్టీని చేతుల్లోకి తీసుకున్నప్పటికీ నందమూరి కుటుంబాన్ని ఆయన దూరం చేసుకోలేదు. ఒక్క దగ్గుబాటి కుటుంబంతో మాత్రమే నిన్నటి వరకూ కొంత పొరపచ్చాలుండేవి. అవి కూడా మొన్నటితో మాసిపోయాయి. ఎన్టీఆర్ వారసులెవరు తన రాజకీయాలలకు అడ్డుపడకుండా వారిని చూసుకోగలిగారు. ఇక తన సొంత కుటుంబంలో కూడా చంద్రబాబు ఎప్పుడూ విభేదాలు పెట్టుకోలేదు. చంద్రబాబు నాయుడు సోదరుడు రామ్మూర్తి నాయుడు కొంతకాలం విభేదించినా తర్వాత మళ్లీ అన్న పంచన చేరిపోయారు.కానీ జగన్ అధికారంలోకి రాగానే చెల్లి వైఎస్ షర్మిలను దూరం చేసుకున్నారు. తర్వాత తల్లికి దూరమయ్యారు. చివరకు చెల్లి, తల్లిపైన న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక అధికారం కోల్పోయిన తర్వాత తన దగ్గర బంధువు అయిన బాలినేని శ్రీనివాసరెడ్డి కూడా పార్టీని వీడి వెళ్లారు. జగన్ వైఖరి నచ్చకే ఆయన పార్టీని వదిలి తన ప్రత్యర్థి పంచన చేరారు. ఇక తాజాగా విజయసాయిరెడ్డి కూడా దూరమయ్యారు. విజయసాయిరెడ్డి బంధువు కాకపోయిన దగ్గర బంధువు కింద లెక్కే. ఎందుకంటే వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచి ఆయన కుటుంబానికి ఆడిటర్ గా ఉన్న విజయసాయిరెడ్డి తర్వాత క్రమంగా రాజకీయాల్లోకి వచ్చారు. ఆయనకు తగిన గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత జగన్ పైనే ఉంది. విజయసాయిరెడ్డి ఏదైనా పొరపాటు చేసినా పిలిచి మందలించే స్వేచ్ఛ కూడా జగన్ కు ఉంది. కానీ ఆ రెండూ కాదని సాయిరెడ్డి తనంతట తానే దూరమయ్యేలా జగన్ చేసుకున్నారంటే జగన్ కు బంధువుల పొడగిట్టదన్న విషయం స్పష్టంగా అర్థమవుతుంది. జనంలోకి కూడా ఈ ఘటనలు తప్పుడు ప్రచారానికి వెళతాయి. జనం కూడా అదినమ్మి జగన్ కు వ్యతిరేకమయ్యే అవకాశముంది. అదే సమయంలో దగ్గర బంధువులే దూరమయి ఆరోపణలు చేస్తుంటే చూసే వారికి నిజం అనిపించక మానదు. జగన్ ది స్వయంకృతాపరాధమేననిచెప్పాలి. ఇందులో ఎవరి తప్పిదం లేదు

# జట్టులోకి నితీష్ కుమార్ ఎంట్రీ ఇచ్చేశాడు..!



**హైదరాబాద్ పెన్ పవర్:** మరో వారం రోజుల్లో ఐపీఎల్–2025 ఫీవర్ మొదలు కాబోతోంది. అన్ని టీమ్ లు తమ ప్లేయర్స్ ను సిద్ధం చేసుకుంటున్నాయి. ఇప్పటికే తమ తమ హోమ్ గ్రౌండ్స్ లో ప్రాక్టీస్ మొదలు పెట్టాయి. సన్ రైజర్స్ హైదరాబాద్ (SRH) కూడా ఉప్పల్ స్టేడియంలో చెమటోడ్చుతోంది. ఈ టైమ్ లో SRH కు బీసీసీఐ గుడ్ న్యూస్ చెప్పింది.

ఫిట్ నెస్ టెస్ట్ కోసం ఇప్పటి వరకు ప్రాక్టీస్ కు దూరంగా ఉన్న హైదరాబాద్ ఆల్ రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డికి బీసీసీఐ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక నుంచి స్కాడ్ లో చేరిపోవచ్చునని పచ్చజెండా ఊపింది. తాజాగా బెంగళూరులో నిర్వహించిన యోయో టెస్ట్ లో పాస్ అయ్యాడు నితీశ్. శనివారం నిర్వహించిన ఫిట్ నెస్ టెస్ట్ లో పాస్ అవ్వడంతో ఈ ఐపీఎల్ లో ఫస్ట్ మ్యాచ్ నుంచే నితీశ్ కుమార్ హైదరాబాద్ కు ఆడనున్నాడు.

ఈ సీజన్ లో SRH తొలి మ్యాచ్ రాజస్థాన్ రాయల్స్ SRH ఆడనుంది. హోమ్ గ్రౌండ్ ఉప్పల్ స్టేడియంలో మార్చి 23 న స్టార్ట్ అయ్యే ఈ మ్యాచ్ కి ఈ ఆల్ రౌండర్ వస్తున్నాడు. అయితే ఆదివారం (మార్చి 16) ఉప్పల్ గ్రౌండ్ లో ప్రాక్టీస్ కు అటెండ్ అవుతాడని మేనేజ్ మెంట్ ప్రకటించింది.

శుక్రవారం నితీశ్ కు బెంగళూరులో యోయో టెస్ట్ నిర్వహించింది బీసీసీఐ. ఈ టెస్ట్ లో పాసయ్యాడు ఈ ఆల్ రౌండర్. అయితే ఇటీవల నితీశ్ కు మూడు వారాల రెస్ట్ ఇచ్చింది బీసీసీఐ. మరో 15 రోజులు ఎక్కువ తీసుకున్న నితీశ్.. తాజా టెస్ట్ లో పాసవ్వడంతో SRH బౌలింగ్ కు స్కాడ్ కు మరింత బలాన్ని చేకూర్చినట్లు అయ్యింది. గత సీజన్ లో నితీశ్ చేసిన అద్భుత పర్ఫార్మెన్స్ ను దృష్టిలో ఉంచుకుని SRH మేనేజ్ మెంట్ రిటైన్ చేసుకుంది. మొత్తం 5 మంది ప్లేయర్లను రిటైన్ చేసుకుంటే.. అందులో నితీశ్ కూడా ఒకరు.

పాట్ కమ్మిన్స్, అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్ లతో పాటు మన హైదరాబాదీ ఆల్ రౌండర్ ను కూడా రిటైన్ చేసుకుంది మేనేజ్ మెంట్. ఐపీఎల్ – 2024 లో సూపర్ పర్ఫార్మెన్స్ తో అదరగొట్టిన నితీశ్.. SRH కు చాలా వాల్యుయేబుల్ ఆల్ రౌండర్ గా నిలిచాడు. గత సీజన్ లో 15 మ్యాచ్ లలో 142.92 స్ట్రైక్ రేట్ తో 303 రన్స్ చేసి ఫ్యూచర్ లో తన అవసరం ఎంతుందే చెప్పకనే చెప్పాడు. వీటితో పాటు బంగ్లాదేశ్, ఇంగ్లండ్ తో ఆడిన 20లలో కూడా బౌలింగ్, బ్యాటింగ్ లో డీసెంట్ పర్ఫార్మెన్స్ చేసి.. ఇండియాకు తన అవసరం ఉందని నిరూపించుకున్నాడు. ఇండియా ఫ్యూచర్ ప్లాన్స్ లో నితీశ్ కు చోటు ఉంటుందనేలా మేనేజ్ మెంట్, సెలెక్టర్ల దృష్టిలో పడ్డాడు. తాజాగా ఫిట్ నెస్ టెస్ట్ లో పాసై మళ్లీ టీమ్ లో చేరుతుండటంతో మన ఆల్ రౌండర్ ఈసారి తన విశ్వరూపం చూపిస్తాడని అనుకుంటున్నారు హైదరాబాద్ ఫ్యాన్స్.

# లెక్క మారింది.. ఈ సీజన్‌లో కెప్టెన్లు అంతా మనోళ్లే..!




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ క్రికెట్ లో BCCI ట్యాలెంట్ హంట్ సక్సెస్ అయ్యింది. మంచి ఫలితాలను ఇస్తోంది. గల్లీ నుంచి ఢిల్లీ వరకు ట్యాలెంటెడ్ ప్లేయర్లను వెతికి పట్టుకునేందుకు తీసుకొచ్చిన IPL కారణంగా.. ఎంతో మంది ఆణిముత్యాల్లాంటి ప్లేయర్లు వెలుగులోకి వచ్చారు. వస్తున్నారు. ఐపీఎల్ ప్రారంభమైన 17 ఏళ్ల నుంచి ఇప్పటి వరకు కొత్త కొత్త ప్లేయర్లు ఇంటర్నేషనల్ ప్లేయర్లను కూడా డామినేట్ చేస్తున్నారంటే మనోళ్ల సత్తా ఏంటో అర్థం చేసుకోవచ్చు. కొత్త కొత్త ప్లేయర్లు ట్యాలెంట్ చూపించడమే కాదు.. జట్టును నడిపించే సత్తా కూడా తమలో ఉందని నిరూపించుకుంటున్నారు మనవాళ్లు. ఒకప్పుడు ఐపీఎల్ లో కెప్టెన్లుగా సగం వరకు విదేశీ కెప్టెన్లే ఉండేవారు. ఆటలో అనుభవం.. జట్టును నడిపించే సామర్థ్యం, క్రికెట్ లో వారికున్న రికార్డ్స్ దృష్ట్యా విదేశీ ప్లేయర్లకే కెప్టెన్ బాధ్యతను ఇచ్చేవారు. కానీ ఇప్పుడు లెక్క మారుతోంది. మారింది కూడా. జట్టును నడిపించడంలో, విజయం అందిచడంలో మనవారు ఎక్కడా తీసిపోరు అన్నట్లుగా దాదాపు అన్ని టీమ్స్ కు ఇప్పుడు మన వాళ్లే కెప్టెన్లుగా ఉన్నారు. “పేరుకేమో ఇండియన్ ప్రీమియర్ లీగ్.. డామినేషన్ అంతా విదేశీయులదే.. ఏ మనవాళ్లు చేయలేరా కెప్టెన్సీ..” అనే చర్చ నడిచేది ఫ్యాన్స్ లో ఇన్నాళ్లు. దీనికి తగ్గట్లుగానే.. ఇండియన్ ప్రీమియర్ లీగ్ అంటే.. ఇండియన్సే కెప్టెన్స్ అన్నట్లుగా ఈసారి దాదాపు అంతా మనవాళ్లే కెప్టెన్లుగా వ్యవహరించడం విశేషం. ఈ సీజన్ లో 10 జట్లలో 9 టీమ్ లకు ఇండియన్సే కెప్టెన్స్. గత సీజన్ లో బెంగళూర్ కు ఫాఫ్ డూప్లెసిస్, హైదరాబాద్ కు కమిన్స్ కెప్టెన్స్ గా ఉండేవారు. అయితే ఈసారి ఓన్లీ హైదరాబాద్ మాత్రమే విదేశీ ప్లేయర్ కు జట్టు కెప్టెన్ బాధ్యతలు అప్పగించింది. మిగత జట్లన్నీ బాద్యతలు ఇండియన్స్ కే ఇవ్వడం గమనార్హం.

**ఏ ఏ టీమ్స్‌కు మన కెప్టెన్స్ ఉన్నారు:**

గత సీజన్ లో గుజరాత్ టైటాన్స్ కు కెప్టెన్ గా ఉన్న హార్దిక్ పాండ్యా ముంబై కెప్టెన్ గా వెళ్లాడు. ముంబై భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఇప్పుడే కెప్టెన్ ను తయారు చేసుకునేందుకు పాండ్యాను జట్టులో చేర్చుకుంది. పాండ్యా వెళ్లడంతో గుజరాత్ కు 2024కు ముందు శుభ్‌మన్ గిల్ కెప్టెన్ అయ్యాడు. ఈఎడిషన్‌లో కూడా కెప్టెన్‌గా కొనసాగనున్నాడు. ఇక చైన్నై సూపర్ కింగ్స్ కు రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్ గా వ్యవహరిస్తున్నాడు. ధోనీ సలహాలతో కెప్టెన్సీలో ఓనమాలు నేర్చేసుకున్నాడు. పంజాబ్ కింగ్స్ ను నడిపించిన శిఖర్ ధావన్ రిటైరవ్వడంతో ఈసారి శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకున్నాడు. ఇక డిఫెండింగ్ ఛాంపియన్ కోల్ కత్తా నైట్ రైడర్స్ ను 2024 లో ఛాంపియన్ గా నిలిపిన శ్రేయస్ అయ్యర్ పంజాబ్ కింగ్స్ వెళ్లాడు. దీంతో కేకేఆర్ కూడా కొత్త కెప్టెన్ సారథ్యంలోనే బరిలోకి దిగుతోంది. అజింక్య రహానే కోల్ కత్తా ను నడిపించనున్నాడు. ఇక ఆర్సీబీ కూడా ఈ సారి కొత్త కెప్టెన్ తోనే బరిలోకి దిగుతోంది. మేనేజ్ మెంట్ ఈ సారి ఫాఫ్ డుప్లెసిస్ ను వదిలేసి..రి రజత్ పటీదార్‌ను కెప్టెన్‌గా నియమించింది. ఐపీఎల్ లో అతి తక్కువ వయసున్న లక్నో సూపర్ జెయింట్స్ కూడా చాలా తొందరగా కెప్టెన్ ను మార్చుతోంది. 2022లో ఎంట్రీ ఇచ్చిన లక్నో సూపర్ జెయింట్స్ ను ఇన్నాళ్లూ కేఎల్ రాహుల్ నడిపించాడు. మెగావేలానికి ముందు రాహుల్ ను ఆ ఫ్రాంచైజీ వదిలేసి.. ఈ సీజన్‌కు రిషబ్ పంత్ కు కెప్టెన్ బాధ్యతలు అప్పగించింది మేనేజ్ మెంట్. ఇక్కడ మరో ఇంట్రెస్టింగ్ సిచ్యువేషన్ ఏంటంటే.. పంత్ ను ఢిల్లీని వదిలేయడంతో.. కొత్త కెప్టెన్ గా కూల్ ఆల్ రౌండర్, మంచి ఫామ్ లో ఉన్న అక్షర్ పటేల్ ను కొత్త సారథిగా నియమించింది ఢిల్లీ. మరో బెస్ట్ టీం రాజస్థాన్ రాయల్స్ తమ కెప్టెన్ గా సంజూ శాంసన్ నే కొనసాగిస్తోంది.

ఇక ఫ్యాన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్న ఐపీఎల్ 2025 మార్చి 22న ప్రారంభం అవుతుంది. ఫస్ట్ మ్యాచ్ కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో తలపడనుంది. మార్చి 22న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఈసారి అంతా యంగ్ ప్లేయర్స్.. అది కూడా ఇండియన్స్ టీమ్స్ కు కెప్టెన్లుగా ఉండటంతో ఈ సీజన్ మరింత రసవత్తరంగా ఉండనుందని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు.

# ఐపీఎల్‌లో అత్యధిక సెంచరీలు చేసింది వీరే!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ నెల 22 నుంచి ఐపీఎల్ 18వ సీజన్ ప్రారంభం కానుంది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా అభిమానులకు మరో మెగా క్రికెట్ ఈవెంట్ కనువిందు చేయనుంది. బ్యాటర్లు బౌండరీలతో విరుచుకుపడే ఈ మెగా టోర్నీలో ఇప్పటివరకూ అత్యధిక శతకాలు నమోదు చేసిన ఆటగాళ్లు ఎవరో ఇప్పుడు చూద్దాం.

ఈ జాబితాలో విరాట్ కోహ్లీ 8 సెంచరీలతో అగ్రస్థానంలో ఉన్నాడు. టోర్నీ ఆరంభ ఎడిషన్ 2008 నుంచి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ)కే ఆడుతున్న ఈ రన్‌మెషీన్ ఆ జట్టు తరఫున 252 మ్యాచ్‌లకు ప్రాతినిధ్యం వహించాడు. మొత్తం 8,004 రన్స్ చేశాడు. అత్యధిక వ్యక్తిగత స్కోర్ 113(నాటౌట్). విరాట్ తర్వాతి స్థానంలో ఇంగ్లండ్ ఆటగాడు జోస్ బట్లర్ ఉన్నాడు. ఇప్పటివరకు 7 శతకాలు బాదాడు. మొత్తం 107 మ్యాచ్‌లు ఆడిన బట్లర్ 3,582 పరుగులు చేశాడు. అతని అత్యధిక వ్యక్తిగత స్కోర్ 124. మొన్నటివరకు రాజస్థాన్ రాయల్స్‌కు ఆడిన అతడు.. ఈసారి గుజరాత్ టైటాన్స్ తరఫున బరిలోకి దిగబోతున్నాడు.

బట్లర్ తర్వాత అత్యధిక సెంచరీలు బాదింది క్రిస్ గేల్. 142 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన యూనివర్సల్ బాస్ 6 శతకాలు నమోదు చేశాడు. మొత్తంగా 4,965 రన్స్ చేశాడు. అత్యధిక వ్యక్తిగత స్కోర్ 175(నాటౌట్).

ఇక టీమిండియా యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ తన ఐపీఎల్ కెరీర్‌లో 4 సెంచరీలు చేశాడు. అత్యధిక వ్యక్తిగత స్కోర్ 129. మొత్తం 103 మ్యాచ్‌లలో 3,216 రన్స్ చేయడం విశేషం.

అలాగే కేఎల్ రాహుల్ కూడా 4 శతకాలు బాదాడు. 132 ఐపీఎల్ మ్యాచ్‌లకు ప్రాతినిధ్యం వహించిన రాహుల్ 4,683 రన్స్ చేశాడు. అత్యధిక వ్యక్తిగత స్కోర్ 132(నాటౌట్). గత సీజన్ వరకు లక్నో సూపర్ జెయింట్స్ కు ఆడిన అతడు.. ఈ ఎడిషన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆడనున్నాడు.

ఆసీస్ మాజీ ఆటగాళ్లు షేన్ వాట్సన్, డేవిడ్ వార్నర్‌లు సైతం తమ ఐపీఎల్ కెరీర్ లో 4 సెంచరీలు చొప్పున సాధించారు.

భారత జట్టు టీ20 ప్లేయర్ సంజూ శాంసన్ ఐపీఎల్‌లో 3 శతకాలు బాదాడు. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ అయిన సంజూ ఇప్పటివరకు 168 ఐపీఎల్ మ్యాచ్‌లకు ప్రాతినిధ్యం వహించాడు. మొత్తం 4,419 పరుగులు చేశాడు. అత్యధిక వ్యక్తిగత స్కోర్ 119.

సంజూతో పాటు ఆర్‌సీబీ మాజీ ప్లేయర్ ఏబీ డివిలియర్స్ కూడా 3 సెంచరీలు నమోదు చేశాడు. అతని అత్యధిక వ్యక్తిగత స్కోర్ 133(నాటౌట్). మొత్తం 184 మ్యాచ్‌లు ఆడి 5,162 రన్స్ చేశాడు.

# నియమ నిబంధనలతో సాయి పల్లవికి సమస్యేనా?



ఫరియా అబ్దుల్లా అద్భుతమైన నీలిరంగు చీరలో..



సాయి పల్లవి గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటుందన్నది తెలిసిందే. ఎన్ని కోట్లు ఆఫర్ చేసినా? పాత్ర కోసం పనిచేస్తుంది తప్ప పారితోషికం కాదని ఇప్పటికే చాలా సినిమాలతో ప్రూవ్ చేసింది. గ్లామర్ పాత్రల్లో నటించాలని ఎన్నో అవకాశాలు..కోట్లు గుమ్మరించడానికి నిర్మాతలు ముందుకొచ్చినా? నో వే అనేసింది. దర్శక, రచయితలు ఆమెను ఒప్పించడానికి ఎంతగా కష్టపడాలి? అన్నది ఇటీవలే చందు మొండేటి మాటల్లో అర్ధమైంది.కెరీర్ మొదలైన దగ్గర నుంచి నేటివరకూ కేవలం డీసెంట్ రోల్స్ మాత్రమే చేసింది. తాను ఏ సినిమా చేసినా? అందులో హీరో ఉన్నా? హీరోతో పాటు తన పాత్ర కూడా అంతే బలంగా ఉండేలా చూసుకుంది. ఈ విషయంలో సాయి పల్లవి ఎంతో తెలివిగా సక్సస్ అయింది. ఎక్కడా గ్లామర్ , స్కిన్ షోలకు చోటు ఇవ్వకుండా నటించింది. దీంతో సాయి పల్లవితో సినిమా తీయాలనుకుంటే కొన్ని కండీషన్లు ఉంటాయి? అని దర్శకులకు అర్దం చేసుకుని..ఆమె అభిరుచి మేరకు పాత్రలు రాయడం మొదలు పెట్టారు.ఇంతవరకూ బాగానే ఉంది. మరి ఇలాగే ఉంటే ఇండస్ట్రీలో లాంగ్ కెరీర్ ఉంటుందా? అంటే అది కష్టమనే నిపుణులు భావిస్తున్నారు. ఇండస్ట్రీకి కొత్త నీరు వచ్చే కొద్ది పాత నీరు పోవడం సహజం అన్న మాటను గుర్తు చేస్తున్నారు. ఎంత ఫేం ఉన్నా? సీన్ డిమాండ్ చేసిందంటే? నటి పూర్తిగా డైరెక్టర్ కోణంలో నటించాల్సి ఉంటుందని ఇప్పటి వరకూ ఆ ఛాన్స్ సాయి పల్లవి విషయంలో ఏ డైరెక్టర్ తీసుకోకోపోవడంతో సమస్య మొదలవ్వలేదని అంటున్నారు.ఆరోజు వచ్చిన నాడు సాయి పల్లవి కెరీర్ ప్రతికూల పరిస్థితుల్లో పడే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. కీర్తి సురేష్ కూడా 'మహానటి' సక్సెస్ తర్వాత వచ్చిన ఎన్నో అవకాశాలను ఇలాగే వదులుకుందని..చివరికి ఛాన్సులు తగ్గడంతో? తాను కూడా ఓ మెట్టు దిగాల్సి వచ్చిందన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఇండస్ట్రీలో లాంగ్ కెరీర్ ఉండాలంటే సక్సెస్ , ట్యాలెంట్ తో పాటు దర్శక, రచయితల విజన్ ని కూడా అర్దం చేసుకోవాలన్నారు. మొండి పట్టుదలకు పోతే కెరీరే ప్రశార్థకం అవుతుందని భావిస్తున్నారు.



డయానా పెంటీ తన కోసమే రూపొందించబడినట్లుగా ప్రతిదీ కనిపించేలా చేయడానికి ఒక మార్గం ఉంది

## మెగా - అనిల్.. అసలు మోత ముందుగానే..

మెగాస్టార్ చిరంజీవి – అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రాబోయే చిత్రం ఇప్పటికే భారీ అంచనాలు పెంచేసింది. మెగా ఫ్యాన్స్‌కు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ కలిగించే సినిమా వస్తుందని అనిల్ రావిపూడి ఇప్పటికే క్లారిటీ ఇచ్చేశాడు. ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఎడాపెడా నవ్వించే స్క్రీన్‌ప్లే, మాస్ ఎలిమెంట్స్, ఎమోషనల్ డ్రామాతో ఓ ఫుల్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా సినిమాను డిజైన్ చేస్తున్నాడట. అయితే ఈ సినిమాకు మ్యూజిక్ ఎవరు అందిస్తారనే విషయంపై గత కొన్ని రోజులుగా చర్చ జరుగుతోంది.ఇప్పుడు ఆ సస్పెన్స్‌కు దాదాపు తెరపడినట్లే అని తెలుస్తోంది. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాకు చార్ట్‌బస్టర్ ఆల్బమ్ ఇచ్చిన భీమ్స్ సిసిరోలియోను మెగాస్టార్ మూవీకి సంగీత దర్శకుడిగా తీసుకున్నట్లు టాక్. ఇంకా అఫీషియల్ గా క్లారిటీ రాకపోయినా దాదాపు అతనే బెస్ట్ అని అనిల్ డిసైడ్ అయ్యారట. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. భీమ్స్ ఈ సినిమాలో నాలుగు పాటల్ని ఇప్పటికే కంపోజ్ చేసేశాడట. ఇది మెగాస్టార్ సినిమాలకు ఇప్పటివరకు లేని ట్రెండ్ అని చెప్పుకోవాలి.సాధారణంగా సినిమాకు స్క్రిప్ట్ పూర్తి అయ్యాక, ఒకట్రెండు షెడ్యూల్స్ అయిన తర్వాత మ్యూజిక్ వర్క్ ప్రారంభమవుతుంది. కానీ అనిల్ రావిపూడి తన స్టైల్ లో ముందుగానే మ్యూజిక్ వర్క్‌ను కంప్లీట్ చేయిస్తున్నాడు. అందులోనూ భీమ్స్ ప్రస్తుతం మాస్ ఆల్బమ్‌లకు స్పెషలిస్ట్‌గా మారిపోయాడు. 'మ్యాడ్,' 'సంక్రాంతికి వస్తున్నాం' లాంటి సినిమాలకు ఇచ్చిన పాటలు ఎంతగా వైరల్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.ఇక చిరు సినిమాలో అద్భుతమైన మాస్ బీట్‌తో ఒక పాట, మరో పూర్తి ఫోక్ సాంగ్ ఉండబోతున్నాయని టాక్. ఇప్పటి వరకు వచ్చిన సమాచారం ప్రకారం, వీటిలో ఒక పాట ఏకంగా మెగాస్టార్ ఫ్యాన్స్ కు పునకాలు తెప్పించేలా ఉంటుందట. ఇంకా షూటింగ్ మొదలుకాకముందే ఈ తరహా వర్క్ కొంత వరకు ఫినిష్ అవ్వడం చాలా గ్రేట్. అసలే నెక్ట్స్ సంక్రాంతిని టార్గెట్ చేస్తూ వస్తున్న సినిమా కాబట్టి ముందే మ్యూజిక్ వర్క్ ఫినిష్ అయితే పెద్ద భారం తగ్గుతుంది. . చిరంజీవితో చేసిన ఈ సినిమా తర్వాత టాలీవుడ్‌లో అతని రేంజ్ మరింత పెరిగే అవకాశం ఉంది. మెగాస్టార్ – అనిల్ రావిపూడి సినిమాను 2026 సంక్రాంతికి విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. అంటే 2025 చివరి నాటికి షూటింగ్ పూర్తవ్వాల్సి ఉంటుంది. సినిమా షూటింగ్ పూర్తి కాకముందే ఆల్బమ్ రెడీ అవ్వడం అనేది ఇండస్ట్రీలో చాలా అరుదుగా జరిగే విషయం.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com